




నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

అనంతపురం
శ్రీ సత్యసాయి

మంగళవారం, 16 డిసెంబర్ 2025

పేజీలు 18




## నూతన పోలీసు ఉద్యోగాలకు ఎంపికైన

# 78మంది అభ్యర్థులు

### ముగ్గురు గైర్హాజరు 75మందిని ట్రైనింగ్ కు తీసుకెళ్లిన డిఎస్పి బృందం

### పవిత్రమైన పోలీస్ ఉద్యోగం సాధించిన 75మందికి శుభాకాంక్షలు - డిఎస్పి రవిబాబు

### డీఎస్పీ రవిబాబు, వారి బృందానికి కృతజ్ఞతలు తెలిపిన అభ్యర్థులు, వారి తల్లిదండ్రులు

8 పేజీలో

# దుర్గం సమగ్రాభివృద్ధికి కృషి చేస్తా

## ప్రజలను నొప్పించే ఏ పని చేయను
## ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు భరోసా



**రాయదుర్గం, మేజర్ న్యూస్:** అభివృద్ధి చెందిన ఇతర మున్సిపాల్టీలతో సమానంగా రాయదుర్గం సమగ్రాభివృద్ధికి తనవంతుగా కృషి చేస్తానని, ప్రజలను నొప్పించే విధంగా ఏ పని చేయనని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు రాయదుర్గం ప్రజలకు భరోసా ఇచ్చారు. మున్సిపాల్టీలో చెత్త తొలగింపు కోసం కొత్తగా మంజూరైన రెండు ట్రాక్టర్లను ఆయన మున్సిపల్ వేర్ పర్సన్ పొరాళు శిల్పతో కలిసి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాయదుర్గం ప్రజలు తనకిచ్చిన అవకాశాన్ని స్థానిక అవసరాలు, మౌళిక సదుపాయాల కల్పనకై ఉపయోగిస్తానన్నారు. మున్సిపాల్టీ ఆదాయం తక్కువగా ఉన్నందున ఆశించిన స్థాయిలో అభివృద్ధి వీలు కావడం లేదన్నారు. కావున ప్రభుత్వ సహకారంతో వివిధ పద్దుల ద్వారా అదనపు నిధులు తెచ్చి అభివృద్ధికి పాటుపడతానని తెలిపారు. మౌళిక సదుపాయాల కల్పనకు ముఖ్యమంత్రి చంద్రబాబు రూ.50 కోట్లు ప్రకటించగా అందులో రూ.23 కోట్ల మంజూరుకు మున్సిపల్ మంత్రి హామీ ఇచ్చారన్నారు. అమృత్ పథకం ద్వారా తాగునీటి సౌకర్యాల కల్పనకు రూ.78 కోట్ల నిధులతో త్వరలో టెండ్లను ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. రాబోయే మూడున్నరేళ్లలో కనీసం రూ.వంద కోట్లు ఖర్చుపెట్టి అభివృద్ధి చేయాలన్నదే తన లక్ష్యమన్నారు. ఇటీవల గ్రేడ్ 2 మున్సిపాల్టీని గ్రేడ్ 1 మున్సిపాల్టీగా ఉన్నతీకరించామన్నారు. ఉన్నతీకరించడం వల్ల పన్నులు పెరుగుతాయని కొంతమంది ప్రచారం చేసే అసత్యాలను ప్రజలు నమ్మవద్దని ప్రజలను నొప్పించే పనులు తాను చేయనని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ దివాకర్ రెడ్డి, టీడీపీ పట్టణ అధ్యక్షులు బండి కృష్ణమూర్తి, టంకశాల హనుమంతు, మాజీ అధ్యక్షుడు పసుపులేటి రాజు, పొరాళు పురుషోత్తం, గాజుల వెంకటేశులు, కౌన్సిలర్లు ప్రశాంతి, శారద, శ్రీ లక్ష్మి, శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ మాజీ వైస్ చేర్మెన్ కడ్డిపుడి మాబు, మాజీ కౌన్సిలర్ బండి భారతి, సంపత్ కుమారి, పొరాళు ధనార్జున, ఆనంద్, కిరణ్, ఇనాయత్, పైతోట అంజి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ పొట్టి శ్రీరాములు ఆశయాలు మార్గదర్శకం

### జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్



**పుట్టపర్తి. మేజర్ న్యూస్:-** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ కోసం ప్రాణత్యాగం చేసిన త్యాగమూర్తి పొట్టి శ్రీరాములు ఆశయాలు, ఆదర్శాలు ప్రతి ఒక్కరికీ మార్గదర్శకమని శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ అన్నారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్, జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్‌తో చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలుగు ప్రజల ఆత్మగౌరవం కోసం, ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం పొట్టి శ్రీరాములు చూపిన అచంచల దీక్ష, స్వార్థరహిత త్యాగం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందన్నారు. ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులు అందరూ పొట్టి శ్రీరాములు ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని ప్రజాసేవలో నిబద్ధత, నిజాయితీ, బాధ్యతతో పనిచేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.

## ప్రజల సమస్యలకు చట్టబద్ధ పరిష్కారమే లక్ష్యం!!

### ప్రజా సమస్యల పరిష్కార వేదికలో 96 పిటీషన్లు స్వీకరించిన జిల్లా ఎస్పీ. జగదీష్!!




**అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్:** ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలకు చట్టబద్ధంగా, వేగంగా పరిష్కారం అందించడమే పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని జిల్లా ఎస్పీ. జగదీష్

3 పేజీలో



### అంగన్వాడీల సమస్యలను

# ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తా

-అంగన్వాడీలకు రూ.4.500లు ఉన్న వేతనాన్ని రూ. 11,500 పెంచిన ఘనత చంద్రబాబుదే
-3మండలాల్లోని 187 మందికి సెల్ ఫోన్లు అందజేసిన ఎమ్మెల్యే

**రాప్తాడు మేజర్ న్యూస్:** అంగన్వాడీలు ప్రస్తుతం ఎదుర్కొంటున్న సమస్యలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్తానని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత తెలిపారు. సోమవారం రాప్తాడు ఎంపీడీఓ కార్యాలయంలో అంగన్వాడీ కార్యకర్తలకు, సూపర్వైజర్లకు సెల్ ఫోన్లు అందజేశారు. మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో జరిగిన ఈకార్యక్రమంలో ఐసీడీఎస్ అధికారులు, అంగన్వాడీలు, టీడీపీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. రాప్తాడు, ఆత్మకూరు, అనంతపురం రూరల్ పరిధిలోని 179 మంది అంగన్వాడీలకు, 8మంది సూపర్వైజర్లకు సెల్ ఫోన్లు అందజేశారు. ఈ సందర్భంగా అంగన్వాడీలు కొన్ని సమస్యలపై ఎమ్మెల్యే సునీతకు వినతి పత్రం అందజేసారు. అంగన్వాడి టీచర్లకు ప్రస్తుతం 11వేల 5వందల రూపాయలు జీతం ఇస్తున్నారని.. పెరిగిన ధరలకనుగుణంగా వేతనాలు పెంచాలని కోరారు. వీటిన్నింటినీ ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. అంగన్వాడీ వ్యవస్థ మరింత మెరుగ్గా పని చేసేందుకు ఈ సెల్ ఫోన్లు అందజేసినట్టు చెప్పారు.

3 పేజీలో



### ఉద్యోగ భద్రత అంటూ

# మోసం చేశారు..

న్యాయం చేయండి... గ్రీవెన్స్ లో మెడికల్ కళాశాల ల్యాబ్ టెక్నీషియన్ల వినతి...

**అనంతపురం వైద్యం మేజర్ న్యూస్:** మెడికల్ కళాశాలలో ల్యాబ్ టెక్నీషియన్లుగా విధులు నిర్వహిస్తున్న ముగ్గురు వ్యక్తులు సహచర ల్యాబ్ టెక్నీషియన్ల నుండి దాదాపు అరకోటి వరకు ఉద్యోగ భద్రత కల్పిస్తామని అక్రమంగా వసూలు చేశారు. సంవత్సరాలు గడుస్తున్న ఇచ్చిన డబ్బులు తిరిగి ఇవ్వకుండా.. తమను తీవ్రంగా మోసం చేశారని.. మా డబ్బు మాకు తిరిగి ఇప్పించాలని పలువురు ల్యాబ్ టెక్నీషియన్లు సోమవారం జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన గ్రీవెన్స్ కార్యక్రమంలో వినతి పత్రం సమర్పించారు. తక్షణమే దీనిపై చర్యలు తీసుకోవాలని పోలీసులకు రెఫర్

3 పేజీలో

## పదవ తరగతి నూరు దినముల కార్యక్రమంపై సమావేశం



**బొమ్మనహాల్, మేజర్ న్యూస్ :** పదవ తరగతి నూరు దినములు కార్యక్రమంను ఉద్దేశించి అడాప్టెడ్ మండల లెవల్ ఆఫీసర్లు, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు ఎంపీడీవో ఆఫీస్ లో సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో తహసిల్దార్ మునివేలు, ఎంపీడీవో విజయభాస్కర్, ఎంఈఓ 1 వీరన్న, ఎంఈఓ2 మల్లికార్జున, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, వివిధ శాఖల మండల లెవెల్ ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులకు ఉచితంగా టీ షర్ట్ లు పంపిణీ



**బొమ్మనహాల్, మేజర్ న్యూస్ :** బొమ్మన హాల్ మండలం మండల ఉపాధ్యా యులకు క్రికెట్ టీంకు, త్రో బాల్ మహి ళా ఉపాధ్యాయినిల టీంలకు టీ షర్ట్స్ యుటిఎఫ్, టీచర్ యూనియన్, ఏపీటీ ఎఫ్, టీచర్స్ యూనియన్, ప్రతిభ ఇంగ్లీ ష్ మీడియం పాఠశాల బొమ్మనహాల్ వారు సోమవారం ఉచితంగా అం దజేశారని మండల విద్యాధికారులు వీరన్న, మల్లికార్జున ఒక ప్రకటనలో తెలిపారు.

## ప్రజా సమస్యలు పరిష్కారానికి అర్జీలు వేదిక



**బొమ్మనహాళ్, మేజర్ న్యూస్ :** బొమ్మనహాల్ రెవెన్యూ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక పబ్లిక్ గ్రీవెన్స్ లో ఆయా గ్రామాల నుంచి వచ్చిన అర్జీలను తహసిల్దార్ సి మునివేలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ఇచ్చిన అర్జీలను ఎప్పటికప్పుడు పరిష్కారానికి కృషి చేస్తున్నామన్నారు. ప్రజల సమస్యలు పరిష్కారానికి తామున్నామని ఆయన అన్నారు.

## విద్యార్థులకు రూ.40వేలు విలువ చేసే పుస్తకాలు పంపిణీ



**యాడికి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు సోమవారం 100మంది పదవ తరగతి విద్యార్థులకు ఐకాన్ కంపెనీ వారిచేత తయారు చేయబడిన అన్ని తరగతుల మోడల్ పేపర్స్ ను విద్యార్థులకు పంపిణీ చేశారు. ప్రధానోపాధ్యాయులు సీతారామాం జనేయులు విన్నపం మేరకు విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం తాడిపత్రి టంగుటూరి జువెలర్స్ యజమాని టంగుటూరి కృష్ణమోహన్ రూ.40వేలు విలువ చేసే పుస్తకాలను విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకొని మంచి ఫలితాలు సాధించాలానే ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ సిబ్బంది దాతను ప్రత్యేకంగా అభినందించారు.

## క్రికెట్ క్రీడాకారులకు టీషర్ట్స్ పంపిణీ చేసిన వస్త్ర వ్యాపార సంఘం అధ్యక్షుడు వెంకటేష్



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని ఆర్డిటి క్రికెట్ క్రీడాకారులకు టీ షర్టులను వస్త్ర వ్యాపార సంఘం అధ్యక్షులు వెంకటేష్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భవిష్యత్తులో సచిన్ టెండూల్కర్ ను ఆదర్శంగా తీసుకొని, ఆటలో మంచి ప్రావీణ్యం సంపాదించి, క్రమశిక్షణతో పేరు ప్రతిష్టలు సంపాదించుకొని, తల్లిదండ్రుల పేరు నిలబెట్టాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు శేషాద్రి రెడ్డి, ఉపాధ్యక్షులు గుండ్లపల్లి ధనుంజయ, సలీం భాష, మురళి, పి ఆర్ టి ప్రసాద్, పి ఆర్ టి హరి, కోచ్ రాజశేఖర్ పాల్గొన్నారు.

## సాదా బైనమా పై గ్రామసభ

**లేపాక్షి మేజర్ న్యూస్:** సాదా బైనమా భూములపై రాష్ట్ర ప్రభుత్వం మరోసారి రైతులకు అవకాశం ఇచ్చింది అందులో భాగంగానే లేపాక్షి మండల పరిధిలో గల సిరివరం గ్రామ సచివాలయం నందు రైతులతో సమావేశం నిర్వహించారు ఈ సమావేశం నందు తహసిల్దార్ సౌజన్య లక్ష్మి రైతులతో మాట్లాడుతూ సాదా బైనామో భూముల అనగా ఏమి, వాటి వల్ల రైతులకు ఏ ఏ విధంగా ఉపయోగపడుతుంది అని వివరించారు , గతంలో విక్రయ పత్రం



రాసుకొని రిజిస్టర్ కానీ భూములు ఏవైనా మీ గ్రామంలో ఉంటే తక్షణమే మా దృష్టికి తీసుకురావాలని ఆమె సూచించారు , ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నేత్రావతి, వీఆర్వో సురేష్, రైతులు పాల్గొన్నారు.

## అమరజీవి ఆశయాలు అందరికీ ఆదర్శనీయం

**గుమ్మగట్ట, మేజర్ న్యూస్:** గుమ్మగట్ట మండల రెవెన్యూ కార్యాలయం నందు సోమవారం తహసిల్దార్ ఆధ్వర్యంలో అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు ఆశయాలు అందరికీ ఆదర్శనీయమని 73వ వర్ధంతి సందర్భంగా ఆ మహనీయుడికి ఘన నివాళులర్పించారు. అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూల మాలలో వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ రజాక్ వలి మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం తన ప్రాణాలను అర్పించిన అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములను స్మరించుకుంటూ సోమవారం రెవెన్యూ కార్యాలయంలో ఉన్నటువంటి అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగిందన్నారు.పొట్టి శ్రీరాములు నెల్లూరు వాసి కావడంతో పాటు ఆంధ్ర రాష్ట్ర ఏర్పడడంలో ప్రముఖ పాత్ర పోషించినటువంటి తెలుగు ప్రజల స్వాభిమానానికి ప్రత్యేకంగా నిలిచిన శ్రీపొట్టి శ్రీరాములు త్యాగం వల్లనే ప్రత్యేక ఆంధ్రా రాష్ట్రం సాధ్యమైందిని, ఆయన చేపట్టిన నిరాహార దీక్ష దేశ రాజకీయ



చరిత్రలో ఒక మైలురాయిగా నిలిచిందన్నారు.నేటి యువతకు స్ఫూర్తిదాయ కమని ప్రజల కోసం త్యాగం చేయడమే నిజమైన దేశభక్తి అని ఆయన చాటి చెప్పారని,ఆయన ఆశయాలను కొనసాగిస్తూ రాష్ట్ర అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు, ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో రజక్ వలి, డిప్యూటీ తాసిల్దార్ విజయలక్ష్మి, ఎంపీడీవో వి జయరాములు, ఎంఈఓ సోమశేఖర్ , మండల వ్యవసాయ అధికారి నిర్మల్ కుమార్,ఆర్ ఐ రామాంజనేయులు, డిప్యూటీ తాసిల్దార్ రఘు, ఏపీఎం నారాయణస్వామి,పురుషోత్తం జూనియర్ అసిస్టెంట్ ఖాసిం,విఆర్ఓ, రమేష్ కుమార్,కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## సర్పంచ్ శక్తి కార్యక్రమానికి సర్పంచ్ మోనాలిసా ఎంపిక



**వజ్రకరూర్, మేజర్ న్యూస్ :** ఢిల్లీ కేంద్రంగా డిసెంబర్ 16 నుంచి (నేటి నుంచి) 19వ తేదీ వరకు క్వాలిటీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో జరిగే సర్పంచ్ శక్తి కార్యక్రమానికి తాను ఎంపికైనట్లు వజ్రకరూరు సర్పంచ్ మోనాలిసా సోమవారం తెలిపారు. సర్పంచ్ మోనాలిసా మాట్లాడుతూ ఢిల్లీలో విశ్వ యువ కేంద్రం పండిట్ ఉమాశంకర్ దీక్షిత్ రోడ్డు నందు జరిగే మహిళ సర్పంచ్ శక్తి కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి నలుగురు మహిళా సర్పంచులను ఎంపిక చేసినట్లు గుర్తు చేశారు. అందులో ఒకరిగా తనను ఎంపిక చేయడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అనేక విషయాలతో పాటు భారత పార్లమెంటు, గతి శక్తి మ్యూజియం సందర్శించడం జరుగుతుందని, తనను ఎంపిక చేసిన క్వాలిటీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ప్రతినిధులకు ప్రత్యేక ధన్యవాదములు తెలుపుతున్నట్లు వజ్రకరూర్ సర్పంచ్ మోనాలిసా తెలిపారు.

## మద్యం బెల్ట్ దుకాణాలను నియంత్రించాలి

### ఎక్సైజ్ స్టేషన్ తనిఖీ చేసిన డిసి పి నాగమద్దయ్య



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో మద్యం బెల్టు దుకాణాలను పూర్తిగా నియంత్రించాలని ప్రొహిబిషన్ ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ పి నాగమద్దయ్య తెలిపారు. ఉరవకొండ ప్రొహిబిసన్ ఎక్సైజ్ స్టేషన్ ను ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ పి నాగమద్దయ్య, అసిస్టెంట్ ప్రొహిబిషన్ ఎక్సైజ్ సూపరిండెంట్ ఎం శ్రీరామ్ తో కలిసి సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎక్సైజ్ నేరాలను సమీక్షించి సిబ్బందికి తగిన మార్గ నిర్దేశం చేశారు. మద్యం దుకాణాల యందు మద్యం బాటిల్ల విక్రయాలు పూర్తిగా ఏపీ ఎక్సైజ్ సురక్ష మొబైల్ యాప్ ద్వారానే జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. భవిష్యత్తులో పండుగలను దృష్టిలో ఉంచుకొని ఎలాంటి కర్ణాటక మద్యం, నాటు సారా అమ్మకాలు జరగకుండా ప్రత్యేక ప్రణాళికతో దాడులు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఉరవకొండ ప్రొవిబిషన్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ రవిచంద్ర, ఎస్సై పోతులయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

## ఏడో తరగతి బాలికల అభ్యసన పురోగతి పరిశీలన



**వజ్రకరూర్, మేజర్ న్యూస్ :** వజ్రకరూర్ కస్తూర్బా బాలికల విద్యాలయాన్ని మండల విద్యాధికారి 2 తిమ్మప్ప సోమవారం సందర్శించారు. విద్యాలయంలో అమలవుతున్న పాల్ ల్యాబ్ ద్వారా ఏడో తరగతి బాలికల వ్యక్తిగతంగా అభ్యసన పురోగతిని పరిశీలించారు. పదో తరగతి ఉత్తీర్ణత శాతాన్ని పెంచడం కోసం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వందరోజుల కార్యాచరణ ప్రణాళికను ఒక ఇబ్బందిగా చేపట్టాలని తెలిపారు. రాబోయే పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో మెరుగైన ఉత్తీర్ణత సాధించి మండలానికి మంచి గుర్తింపు తీసుకురావాలని విద్యార్థినిలకు సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యాలయం ప్రిన్సిపల్, ఉపాధ్యాయినీలు పాల్గొన్నారు.

## విప్ ధిక్కరించిన కౌన్సిలర్లకు అనర్హత వేటు వేయండి

### మునిసిపల్ కమిషనర్ కు వినతి పత్రం ఇచ్చిన వైసీపీ నాయకులు



**కళ్యాణదుర్గం, మేజర్ న్యూస్ :** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నిబంధనలను, పార్టీ నిర్ణయానికి వ్యతిరేకంగా ఓటు వేసి ధిక్కరించిన కౌన్సిలర్లను, అనర్హత వేటు వేయాలని వైసిపి నాయకులు ఎర్రంపల్లి కృష్ణమూర్తి, గొల్ల సూరి, నరేందర్ రెడ్డి, లక్ష్మన్న, అర్చన, పరమేశ్వరప్ప, పాల బండ్ల చంద్రశేఖర్ రెడ్డి, దొడగట్ట నారాయణ, జిల్లా లీగల్ సెల్ ఉపాధ్యక్షులు హనుమంత్ రెడ్డి, మారుతమ్మ తదితరులు మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వైసీపీ నాయకులు మాట్లాడుతూ కళ్యాణదుర్గం మున్సిపల్ చైర్మన్ ఎన్నికల సమయంలో పార్టీ నిర్ణయానికి వ్యతిరేకంగా ఓటు వేసి, క్రమశిక్షణ రహిత్యానికి పాల్పడిన కౌన్సిలర్లను స్థానిక నిబంధనల ప్రకారం అనర్హత వేట వెయ్యాలని కమిషనర్ కు వైసీపీ నాయకులు వినతిపత్రం ఇచ్చి డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్యంలో పార్టీ విప్ అనేది అత్యంత కీలకమైన అంశమని, దానిని దిక్కరించడం, పార్టీ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ అగౌరపరుస్తూ, ధిక్కరించిన కౌన్సిలర్లను సభ్యత్వానికి రద్దు చేయాలని, మున్సిపల్ కమిషనర్ భార్గవ్ కు వినత పత్రం ఇచ్చి, వారిపై అనర్హత వేట వేయాలని వైసీపీ నాయకులు డిమాండ్ చేశారు.

## డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ డి ఆదినారాయణ



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** భాషా ప్రయుక్త రాష్ట్రాలకు ఆద్యులు అమరజీవి పొట్టి శ్రీరాములు అని డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ డి. ఆదినారాయణ అన్నారు. సోమవారం స్థానిక డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ప్రిన్సిపల్ డాక్టర్ డి ఆదినారాయణ అధ్యక్షతన అమరజీవి పొట్టి శ్రీరాములు ఆత్మార్పణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపల్ మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు ఆత్మ బలిదానంతో ఆంధ్రుల చిరకాల వాంఛితమైన ఆంధ్ర రాష్ట్రం అవతరించిందని గుర్తు చేశారు. మహాత్మా గాంధీజీ పిలుపుతో జాతీయ ఉద్యమంలో చురుగ్గా పాల్గొంటూ మరోవైపు అస్పృశ్యత నివారణ, హరిజనోద్ధరణ, సమ సమాజం స్థాపించాలని పొట్టి శ్రీరాములు అనేక ఉద్యమాలు, పోరాటాలు చేసినట్లు చెప్పారు. తెలుగువారికి ప్రత్యేక రాష్ట్రం కావాలని 56 రోజులపాటు అమరణ నిరాహార దీక్ష చేపట్టి, మరణానంతరం ఫలం సాధించి ప్రజలకు అందించిన త్యాగధనుడు పొట్టి శ్రీరాములు అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ బి.వెంకటరాముడు, ఎం.పరమేష్, ఫిజిక్స్ ఆధ్యాపకులు డాక్టర్ రాజేష్, ఇతర అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## రేపు ధర్మవరంలో దివ్యాంగుల సమ్మేళనం

**ధర్మవరంటౌన్ మేజర్ న్యూస్:** సమదృష్టి క్షమతా వికాసం మరియు అనుసంధానమండలి సక్షమ ధర్మవరం శాఖ ఆధ్వర్యంలో 17వ తేదీన దివ్యాంగుల సమ్మేళన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆ శాఖ జిల్లా కన్వీనర్ పవన్ పేర్కొన్నారు. 17 తేదీ ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు ధర్మవరంలోని ఎన్జీవోం నందు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. దేశవ్యాప్తంగా ఉన్న కోట్లాదిమంది దివ్యాంగులను దేశ సమగ్రాభివృద్ధిలో భాగస్వాములను చేసేందుకు, దివ్యంగుల ఆత్మ గౌరవంతో జీవించేందుకు సక్షమ కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమానికి వివిధ గ్రామాలకు చెందిన దివ్యాంగులు హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ సమ్మేళనంలో ధర్మవరం సభ్యులు సుధాకర్, లలిత హిందూపురం చెందిన ప్రణయ్, శైలేంద్ర తదితరులు హాజరవుతున్నట్లు ఆయన పేర్కొన్నారు.



## 92.50 కోట్ల నిధులతో 3వ వార్డు నందు నూతన రోడ్డుకు భూమి పూజ

**హిందూపురం టౌన్ మేజర్ న్యూస్:-** ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఆదేశాల మేరకు పట్టణంలో 3 వార్డు హెూండా షో రూమ్ పక్క గల రోడ్డు నిర్మాణానికి ఇటీవల విడుదలైన 92.50 కోట్ల రూపాయలు నిధులతో మునిసిపల్ చైర్ పర్సన్ డి.ఈ.రమేష్ కుమార్ ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శులు శ్రీనివాసులు, వీరయ్య, బాలాజీ లు భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చాలా సంవత్సరాల నుండి రోడ్లు గుంతలు పడి పాదాచారులకు, వాహనదారులకు రాకపోకలకు చాలా ఇబ్బందికరంగా మారిందని, వర్షాలు పడినప్పుడు రోడ్డు మొత్తం బురదమయం అవుతుందని, ఇకనుండి అలాంటి ఇబ్బంది లేకుండా ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ నేతృత్వంలో త్వరలోనే క్రొత్త రోడ్లు, నూతన కాలువలు తదితర పనుల నిర్మాణం చేపట్టి హిందూపురం అభివృద్ధి పురంగా మారుస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, మునిసిపల్ అధికారులు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.



## ఇంధన పొదుపే అభివృద్ధికి మూలాధారం

### జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్

**పుట్టపర్తి. మేజర్ న్యూస్:** భవిష్యత్ తరాలకు సుస్థిరమైన జీవన విధానం అందించాలంటే ప్రతి ఒక్కరూ ఇంధన పొదుపును తమ నిత్య జీవితంలో భాగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ పిలుపునిచ్చారు. సోమవారం సత్యమ్మ దేవాలయం వద్ద జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాల ర్యాలీని జిల్లా కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. జిల్లాలో ఈ నెల 20 వరకు విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. "ఇంధనం పొదుపు చేద్దాం %-% భావితరాలకు వెలుగునిద్దాం" అనే నినాదంతో సత్యమ్మ దేవాలయం వద్ద ప్రారంభమైన ర్యాలీ ఆర్టీసీ బస్టాండ్, కలెక్టరేట్, గోకులం మీదుగా గణేష్ సర్కిల్ నందలి పవర్ హౌస్ వరకు సాగింది. విద్యుత్ పొదుపు, శక్తి సమర్థ వినియోగంపై అవగాహన పెంపొందించడమే లక్ష్యమని వివరించారు. ఇంధన వనరులు పరిమితమైనవని, వాటిని సమర్థవంతంగా వినియోగించినప్పుడే ఆర్థిక భారం తగ్గడంతో పాటు పర్యావరణ పరిరక్షణ సాధ్యమవుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. అవసరం లేని సమయంలో లైట్లు, పంకాలు ఆపడం, విద్యుత్ పొదుపు పరికరాల వినియోగం, పునరుత్పాదక ఇంధన వనరులపై దృష్టి సారించడం ద్వారా ప్రతి కుటుంబం ఇంధన పొదుపులో భాగస్వాములవ్వాలని ఆయన సూచించారు.

## ప్రజల సమస్యలకు చట్టబద్ధ పరిష్కారమే లక్ష్యం!!

▸▸ మొదటి పేజీ తరువాయి

స్పష్టం చేశారు. జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుంచి మొత్తం 96 ఫిర్యాదులను ఎస్పీ గారు స్వీకరించారు. వచ్చిన ప్రతి పిటీషన్‌ను నిర్లక్ష్యం చేయకుండా లోతుగా విచారించి, తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత పోలీసు అధికారులను ఎస్పీ గారు ఆదేశించారు. ఫిర్యాదుదారులతో నేరుగా మాట్లాడిన ఎస్పీ గారు, వారి సమస్యలను సవివరంగా తెలుసుకొని అక్కడికక్కడే సంబంధిత అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి సమన్వయం చేశారు. చట్ట పరిధిలో బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యంగా భార్యాభర్తల మధ్య వివాదాలు, కుటుంబ కలహాలు, రస్తా వివాదాలు, భూసంబంధ సమస్యలు ఎక్కువగా నమోదైనట్లు పోలీసులు తెలిపారు. పలు కేసుల్లో రాజీ మార్గం ద్వారా పరిష్కారం చూపేలా, మరికొన్ని అంశాల్లో చట్టపరమైన చర్యలు చేపట్టేలా ఆదేశాలు జారీ చేశారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక పోలీసులకు ప్రజలతో నేరుగా అనుసంధానమయ్యే మంచి అవకాశం అని పేర్కొన్న ఎస్పీ గారు, ప్రజలు తమ సమస్యలను ధైర్యంగా పోలీసులకు తెలియజేయాలని పిలుపునిచ్చారు. ప్రతి ఫిర్యాదుపై పారదర్శకంగా విచారణ జరిపి న్యాయం చేస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మహిళా డీఎస్పీ శ్రీ ఎస్. మహబూబ్ బాషా తో పాటు వివిధ విభాగాలకు చెందిన పోలీసు అధికారులు పాల్గొన్నారు.

## " మీ రాక కోసం.. రైల్వే ద్వారాలు తెరిచే ఉంటాయి"

### -రైల్వే పెన్షనర్లతో డి ఆర్ ఎం సి ఎస్ గుప్తా...

**గుంతకల్లు రైల్వే, మేజర్ న్యూస్:** రైల్వే పెన్షనర్లు కేవలం తమ సమస్యల కోసమే కాకుండా, ఎప్పుడైనా,ఏక్షణమైనా తమను వచ్చి కలిసేందుకు తమ హృదయ ద్వారాలు ఎళ్ళవేళల తెరిచే ఉంటాయని డి ఆర్ ఎం చంద్రశేఖర్ గుప్తా హర్షధ్వానాల మధ్య ప్రకటించారు. స్థానిక రైల్వే ఇన్స్ టిట్యూట్ ఇండోర్ ఆడిటోరియం లో 38వ పెన్షన్ అదాలత్ ను రైల్వే యాజమాన్యం ఘనంగా నిర్వహించింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన డి ఆర్ ఎం సి ఎస్ గుప్తా,అదనపు డి ఆర్ ఎం సుధాకర్, సి ఎం ఎస్ డాక్టర్.జి.వి.గోపాల్ రెడ్డి, సీనియర్ డి ఎఫ్ ఎం వై.సందీప్, డి పి ఒ హెచ్ ఎల్ ఎన్ ప్రసాద్ లు మాట్లాడుతూ...పెన్షనర్లు గతానికి, వర్తమానానికి, భవిష్యత్తుతరాలకు మూల స్థంబాలు లాంటి వారని చెబుతూ వారి వారి విలువైన అనుభవాలను, ఆలోచనలను, అభిప్రాయాలను నిత్యం తెలుసుకుని ముందుకు సాగవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రస్తుత పెన్షన్ అదాలత్ కు నిర్ణీత కాలవ్యవధి నాటికి 247 దరఖాస్తులురాగా వాటన్నింటిని సానుకూలంగా పరిష్కరించామన్నారు. నేడు కొత్తగా నమోదైన ఐదు పెన్షనర్ల సమస్యలకు





సంబంధించిన దరఖాస్తాతులను సాధ్యమైనంత వరకు సానుకూలంగా పరిష్కరించేందుకు తమ యంత్రాంగం కృషి చేస్తుందన్నారు. పెన్షనర్ల సౌకర్యార్థం స్థానిక రైల్వే ఆసుపత్రి సి ఎం ఎస్ డాక్టర్. ఎన్.వి.గోపాల్ రెడ్డి అధ్వర్యంలో ప్రత్యేకంగా హెల్త్ క్యాంపును ఏర్పాటు చేశారు. పెన్షనర్లకు సంబంధించిన అనేక సందేహాలను ఆయన నివృత్తి చేశారు. ఈసందర్భంగా ఎనభై వసంతాలు పూర్తిచేసుకున్న ఆరుగురు పెన్షనర్లకు రైల్వే యాజమాన్యం తరపున డి ఆర్ ఎం చంద్రశేఖర్ గుప్తా హర్షధ్వానాల మధ్య ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో పర్సనల్, అకౌంట్స్ విభాగాలకు చెందిన అధికారులు కల్పన,రాజశేఖర్ నాయక్, శివప్రసాద్, ఎస్ బి ఐ మేనేజర్ దేవయ్య, రైల్వే మజ్దూర్ యూనియన్ డివిజనల్ కార్యదర్శి విజయకుమార్, రైల్వే ఎస్సీ,ఎస్టీ ఉద్యోగుల సంఘం డివిజనల్ అధ్యక్షుడు సాయిబాబా, అదనపు కార్యదర్శి కిశోర్ కుమార్, పెన్షనర్ల సంఘాల నాయకులు సుంకప్ప,మస్తాన్ వలీ, రంగస్వామి, ఎం.వెంకటేశ్వరరావు, సుబ్బనర్సయ్య జయంత్ కుమార్, వీరన్న, అధిక సంఖ్యలో పెన్షనర్లు, పర్సనల్,అకౌంట్స్ విభాగాలకు చెందిన సిబ్బంది, వెల్ఫేర్ ఇన్స్ స్పెక్టర్ లు తదితరులు పాల్గొన్నారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా ఔత్సాహికులైన పెన్షనర్లు డివిజన్ పరిధిలోని వివిధ ప్రాంతాల నుంచి భారీఎత్తున తరలిరావడంతో ఇండోర్ స్టేడియం నిండిపోయింది, నిర్వహకులలో ఆనందం వెల్లివిరిసింది.

## అంగన్వాడీల సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తా

▸▸ మొదటి పేజీ తరువాయి

గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు మెరుగైన సేవలను అందించడం, పిల్లల పోషణ, బరువు, ఎత్తు కొలతలు వంటి వాటిని నమోదు చేయడంతో పాటు ప్రతి రోజూ బాల సంజీవని, పోషణ్ ట్రాకర్, మాతృవందన యోజన.దితర యాప్ ల ఆధారంగా సౌకర్యవంతంగా విధులు నిర్వర్తించాలానే ఆలోచనతో వీటిని అందజేస్తున్నట్టు చెప్పారు. గత టీడీపీ ప్రభుత్వంలో అంగన్వాడీలతో పాటు ఉద్యోగులు ఎవరూ ఇబ్బందులు పడుకుండా ప్రభుత్వం పని చేసిందన్నారు. అప్పట్లో4వేల 500రూపాయలు ఉన్న వేతనాన్ని 11వేల 5వందలకు పెంచింది.. ముఖ్యమంత్రి చంద్రబాబేనని గుర్తు చేశారు. కన్నబిడ్డల కంటే ఎక్కువగా మీరు పిల్లల్ని చూసుకుంటున్నారని.. అయితే వారికి అందించే ఆహారం విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని ఎమ్మెల్యే పరిటాల సునీత సూచించారు. అంతకముందు రాప్తాడు మండలంలోని 9పాఠశాలల విద్యార్థులకు ఎస్.ఎస్.సి యుటిఎఫ్ మోడల్ టెస్ట్ పేపర్లను పంపిణీ చేశారు. పరిటాల రవీంద్ర మెమోరియల్ ట్రస్టు ద్వారా మొత్తం 377 మంది పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు యుటిఎఫ్ మోడల్ టెస్ట్ పేపర్లను పంపిణీ చేశారు. పదవ తరగతి పరీక్షల చక్కటి ప్రణాళిక ముందుకెళ్లాలని... ఉపాధ్యాయులు కూడా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ పంపు కొండప్ప ప్రధాన కార్యదర్శి దగ్గుపాటి శ్రీనివాసులు సర్పంచ్ సాకే తిరుపాల్ శీనయ్య తెదేపా నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు .

## సచివాలయ ఆధార్ అప్డేట్ కేంద్రాలను విద్యార్థులు వినియోగించుకోండి

### మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాసులు



రామగిరి మేజర్ న్యూస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని పిల్లలందరికీ ఆధార్ అప్డేట్ ను తమ పాఠశాల వద్దనే చేసుకునే వెలుసుబాటను కల్పించింది అని రామగిరి మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాసులు పేర్కొన్నారు. సోమవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రామగిరి మండలంలోని అన్ని గ్రామ సచివాలయాలు పాఠశాలలు కాలేజీలు మరియు అంగన్వాడి సెంటర్ల నందు ఆధార్ క్యాంపులను ఈనెల 16వ తేదీ నుంచి 24వ తేదీ వరకు నిర్వహించబడతాయని ఆయన తెలిపారు. కావున సచివాలయ పరిధిలోని అన్ని పాఠశాల నందు ఐదు నుంచి 15 సంవత్సరాలలోపు ఉన్న విద్యార్థులు అందరూ ఆధార్ అప్డేట్ చేసుకునే విధంగా చూడాలని ఆయన కోరారు. మండలంలోని తొమ్మిది పంచాయతీలలో ఈ ఆధార్ సెంటర్లు నిర్వహించనున్నట్లు మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాసులు పేర్కొన్నారు.

## ఉద్యోగ భద్రత అంటూ మోసం చేశారు..

▸▸ మొదటి పేజీ తరువాయి

చేశారు. ఆ ముగ్గురు వ్యక్తులు పేర్లు ఫోటోలు తో సహా ఫిర్యాదులు పేర్కొనగా.. పోలీసులు తమకు న్యాయం చేయాలని వారు మీడియా ముఖంగా విజ్ఞప్తి చేశారు. గతంలో కూడా డబ్బులు ఇవ్వాలని కోరగా చంపుతామని బెదిరించారని తమకు వారి నుండి ప్రాణహాని ఉందని బాధితులు మీడియా ముందు వాపోయారు.



## మున్సిపాలిటీ పరిపాలన విభాగంలో ప్రారంభమైన ప్రక్షాళన

**కళ్యాణదుర్గం టౌన్ మేజర్ న్యూస్ :-** మున్సిపాలిటీలో ఐదేళ్లు కాలంగా పేరుకుపోయిన సమస్యలను పరిష్కరించేందుకు శాసనసభ్యులు అమిలినేని సురేంద్ర బాబు ఆదేశాల తో మున్సిపల్ చైర్ పర్సన్ తలారి గౌతమి సోముశేఖర్. ప్రక్షాళన దిశగా అడుగువేస్తున్నారు. పరిపాలన విభాగంలో సమస్యలను సరిచేస్తూ...ముందుకెళ్తున్నారుమున్సిపాలిటీని గాడిలో పెట్టేందుకు రంగంలోకి దిగిన చైర్మన్ ముందుగా అధికారులు, మున్సిపాలిటీ సిబ్బంది సమస్యలు అడిగి తెలుసుకున్నారు. విడుతల వారీగా వారి సమస్యలు నెరవేర్చందుకు సిద్దమయ్యారు. ఇందులో భాగంగానే., సోమవారం మున్సిపల్ ఆఫీస్ లో మున్సిపల్ చైర్మన్ గౌతమి సోమశేఖర్ ఆధ్వర్యంలో, కమిషనర్ వంశీకృష్ణ భార్గవ్ సంబంధిత అధికారులతో, మునిసిపాలిటీ కార్మికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు, వారి పనిముట్లు, శానిటేషన్ గురించి, 20 రోజుల్లో సమస్య తీరుస్తారని వారికి హామీ ఇవ్వడం జరిగింది, వారి వర్కర్ల పెంపు విషయం గురించి కూడా త్వరలోనే పరిష్కారం చూపిస్తామని వారికి తెలియజేయడం జరిగింది..ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.



## ఏపీ ఎస్ పి హెచ్ సి ఎల్ చైర్మన్ కళ్యాణం శివ శ్రీనివాసరావు ప్రమాణ స్వీకారానికి హాజరైన టీసీ వరుణ్

**అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి:** జనసేన పార్టీ ప్రోగ్రాం కమిటీ చైర్మన్ కళ్యాణం శివ శ్రీనివాసరావు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ గా సోమవారం మంగళగిరి ప్రైమ్ హిల్ క్రెస్ట్ లోని ఏపీ ఎస్పీహెచ్సీఎల్ కార్యాలయం లో నిర్వహించిన ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి ఉమ్మడి అనంతపురం జిల్లా జనసేన అధ్యక్షులు, అహుడ చైర్మన్ టిసి వరుణ్ హాజరయ్యారు. చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా కళ్యాణం శివ శ్రీనివాసు కు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. పుష్పగుచ్ఛం, జ్ఞాపక అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. కళ్యాణం శివ శ్రీనివాసరావు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సంకల్పం ప్రతిబింబించేలా పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ నడిపిస్తారని వరుణ్ ఉద్ఘాటించారు. కార్యక్రమంలో జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి, నగర అధ్యక్షులు పొదిలి బాబురావు తదితరులు పాల్గొన్నారు.

## అమరజీవి పొట్టి శ్రీరాములకు నివాళులు అర్పించిన ఉపకులపతి ఆచార్య హెచ్ సుదర్శన్ రావు



**అనంతపురం విద్య మేజర్ న్యూస్:** జవహర్ లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం అనంతపురం పరిపాలన భవన్ లో అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతిని నిర్వహిచారు. పొట్టి శ్రీరాములు చిత్ర పటానికి ఉపకులపతి ఆచార్య హెచ్. సుదర్శన రావు, ఓ ఎస్ డి ఆచార్య ఎన్. దేవన్న తో పాటు యూనివర్సిటీ ఉన్నతాధికారులు, సిబ్బంది పూలమాలలు వేసి నివాళ్ళు అర్పించారు. ఈ సందర్భంగా ఉపకులపతి మాట్లాడుతూ.. ఉమ్మడి మద్రాసు రాష్ట్రం నుంచి వేరు చేసి తెలుగు వారికి ప్రత్యేక రాష్ట్రం ఇవ్వాలని ఆయన సాగించిన మహత్తర పోరాటం మరువలేనిదన్నారు. పొట్టి శ్రీరాముల విశిష్ట వ్యక్తిత్వం, పట్టుదల ప్రతి ఒక్కరు అలవరుచుకోలని తెలిపారు. కార్యక్రమంలో యూనివర్శిటి డైరెక్టర్లు ఆచార్య ఎస్.వి. సత్యనారాయణ, వైశాలి ఘోర్పడే, ఆచార్య ప్రశాంతి, ఆచార్య దుర్గా ప్రసాద్, ఆచార్య ఈశ్వర్ రెడ్డి, ఆచార్య కిరణ్మయి, ఆచరు పద్మ సువర్ణ, ఆచార్య వి.బి. చిత్ర, ఆచార్య పి. సుజాత, ఆచార్య శంకర్ శేఖర్ రాజు, ఆచార్య ఎ.పి. శివకుమార్, డాక్టర్ శ్రీనివాసులు, డాక్టర్ అంకారావు, డాక్టర్ శ్రీధర్, డి ఆర్ లు, ఏ ఆర్ లు, భోధన భోధనేతర సిబ్బంది, ఔట్సొర్సింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

## మహిళలకు కుట్టు మిషన్ల పంపిణీ..



**కూడేరు మేజర్ న్యూస్:-** కూడేరు మండలం తిమ్మాపురం గ్రామపంచాయతీ పరిధిలోని కరుట్లపల్లి గ్రామం యందు దళిత మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం కుట్టు మిషన్లు పంపిణీ చేయడం జరిగింది. కుట్టు మిషన్లు పంపిణీ కార్యక్రమంలో. తెలుగుదేశం ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొని కుట్టు మిషన్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఎన్ డి ఏ కూటమి ప్రభుత్వం మహిళలకు ప్రత్యేకమైన గుర్తింపు మహిళలకు అన్ని సంక్షేమ కార్యక్రమాలు పథకాలు మహిళలకు మొదటి ప్రాధాన్యత కల్పిస్తుందని, మహిళలకు ఉచిత వంట గ్యాస్ పంపిణీ, ఉచిత బస్సు ప్రయాణం, డ్వాక్రా మహిళలకు ఐదు లక్షల నుండి 10 లక్షల వరకు బ్యాంకు రుణాలు పంపిణీ, ఇప్పుడు చేతి వృత్తుల మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ చేస్తుందని వారు సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ఎస్ వెంకటప్ప నాయుడు, మాజీ సర్పంచ్ రామాంజనేయులు, ఎం ఆర్ పి ఎస్ నాయకులు మండల అధ్యక్షులు విజయ్, ఉపాధ్యక్షులు కమ్మూరు రాము, సీనియర్ నాయకులు రమణ, వెంకటరాముడు, నాగమణి మహిళలు పెద్ద ఎత్తున కుట్టుమిషన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## టేబుల్ టెన్నిస్‌లో రాష్ట్ర స్థాయి ప్రథమ బహుమతి సాధించిన

# అనంత మెడికోలు

**అనంత మెడికోలకు రాష్ట్ర స్థాయి ప్రథమ బహుమతి**
**అభినందించిన వైద్య కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య డాక్టర్ ఎం విజయశ్రీ**
**ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ ఆచార్య డాక్టర్ మల్లేశ్వరి**



**అనంతపురం, మేజర్ న్యూస్:** ఈ నెల 9 నుంచి 11 వరకు జి. ఎస్. ఎల్ మెడికల్ కాలేజీ రాజమండ్రి లో కళాశాల క్రీడా మైదానంలో నిర్వహించిన డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం 27వ అంతర కళాశాల రాష్ట్రస్థాయి క్రీడోత్సవాలలో అనంతపురం ప్రభుత్వ వైద్య కళాశాల మెడికోలు టేబుల్ టెన్నిస్ పోటీలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్థాయిలో ప్రథమ బహుమతిని సాధించడం జరిగింది అని అది మా మెడికల్ కళాశాలకు గర్వకారణమని, క్రీడలలో అద్భుతమైన విజయాలను సాధిస్తున్న మెడికల్ స్టూడెంట్స్ ఆగ్నేయ , ఆరుషే, సుమిత్, దీపక్, తేజ లను అభినందిస్తున్నానని, యూనివర్సిటీలో ప్రథమ బహుమతి సాధించడం కళాశాలకు గర్వకారణమని ప్రిన్సిపాల్ ఆచార్య డాక్టర్ ఎం విజయశ్రీ తెలిపారు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ ఆచార్య డాక్టర్ మల్లీశ్వరి మాట్లాడుతూ కళాశాల మనకేమిచ్చిందని కాదు కళాశాలను రాష్ట్ర జాతీయ అంతర్జాతీయ స్థాయిల్లో ఏవిధంగా నిలబెట్టాలి అనే ఆకాంక్షతో కష్టపడుతున్న విద్యార్థులు ఉండడం మా కళాశాల అదృష్టం అన్నారు. వైస్ ప్రిన్సిపాల్ లు ఆచార్య డాక్టర్ శంకర్,ఆచార్య డాక్టర్ షారోన్ సోనియా, ఆచార్య డాక్టర్ తెలుగు మధుసూదన్, ఆచార్య డాక్టర్ శంషాద్ బేగం లు మాట్లాడుతూ,విద్యార్థులను ప్రోత్సహిస్తూ, చదువుతోపాటు క్రీడల్లో కూడా మంచి అవకాశాలను ఇచ్చి ప్రోత్సహిస్తున్న అనంత మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం విజయశ్రీ గారి కృషి ఈ విజయాలకు కారణమని తెలిపారు. ఫిజికల్ డైరెక్టర్ ఎం నరసింహ నాయక్ ను విద్యార్థులను అన్ని రకాలుగా తీర్చిదిద్దుతూ విజయాలను సాధించే విధంగా తయారు చేయడం అభినందనీయమనీ ప్రిన్సిపల్ డాక్టర్ ఎం విజయశ్రీ తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ కమిటీ సభ్యులు ఆచార్య డాక్టర్ ఎస్ ఉమామహేశ్వరరావు,డాక్టర్ వరదరాజులు, డాక్టర్ ఆదిరెడ్డి పరదేశినాయుడు, డాక్టర్ పునర్జీవన్ కుమార్, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ లు డాక్టర్ సుమన గోపీచంద్,డాక్టర్ లలిత భవాని, ఫిజికల్ డైరెక్టర్ ఎం నరసింహ నాయక్ అభినందించారు. భవిష్యత్తులో కూడా మరిన్ని పోటీలలో పాల్గొని మరిన్ని బహుమతులను సాధించాలని ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ప్రోత్సహించారు.

## జిల్లా ఐసిడిఎస్ లో అంతులేని అవినీతి జరిగింది

- ఆధారాలు ఇవిగో... విచారణ జరిపించండి
- కలెక్టర్ ఫిర్యాదు చేసిన పుట్టపర్తి వాసులు
- సీరియస్ గా పరగనించిన కలెక్టర్
- విచారణ అధికారిగా జాయింట్ కలెక్టర్ కు ఆదేశాలు





**పుట్టపర్తి మేజర్ న్యూస్:** శ్రీ సత్యసాయి జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖలో అంతులేని అవినీతి చోటుచేసుకుంది. కుక్కలు చింపిన విస్తరలా ఎవరికి అందిన కాటికి వారు నిండా దోచేశారు. ఆధారాలు సైతం సమర్పిస్తున్నాం. ఈ భారీ అవినీతిపై సమగ్ర విచారణ జరిపించాలని పుట్టపర్తి మండలానికి చెందిన చంద్రమోహన్ నాయుడు జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ కు వినతిపత్రం అందజేశారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో పుట్టపర్తి మండలంలోని అమగోండపాల్యం గ్రామానికి చెందిన చంద్రమోహన్ నాయుడు పలు ఆధారాలతో కూడిన వినతిపత్రం అందజేశారు. జిల్లాలోని స్త్రీ శిశు సంక్షేమ శాఖలో కల పలు ప్రాజెక్టు నందు పెద్ద ఎత్తున అవినీతి జరిగిందని, 2019 నుంచి 2024 వరకు శ్రీ సాయి సుబ్రహ్మణ్యేశ్వర స్టోర్స్ పేరుమీద, ప్రస్తుతం ఆర్ఎస్ఆర్ ఎంటర్ప్రైజెస్ వెంగళమ్మ చెరువు పేరుమీద అంతులేని అవినీతి జరిగిందని ఈ విషయంపై విచారణ జలపాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. ప్రధానంగా పుట్టపర్తి నల్లచెరువు, ఓడీసీ, హిందూపురం క్లస్టర్లలో జిల్లా ఉన్నతాధికారినీతో కలసి భారీ ఎత్తున అక్రమాలకు పాల్పడ్డారని వారు నేరుగా కలెక్టర్ కి ఫిర్యాదు చేశారు. అంతేకాకుండా ఈ ఏడాది నవంబర్ నెలలో పోస్టర్లు ముద్రించే క్రమంలో భాగంగా ఆర్ఎస్ఆర్ ఎంటర్ప్రైజెస్ వారికి ముందస్తుగా 2.25 లక్షల రూపాయలను చెల్లించారని, ఇప్పటివరకు ఎలాంటి పోస్టర్లు ముద్రించ లేదన్నారు. జిల్లాలోని వివిధ ప్రాజెక్టులలో దాదాపు రెండు కోట్ల వరకు ఈ ఏడాదిలో అవినీతి జరిగిందని, ఎలాంటి నిబంధనలు పాటించకుండా ముందస్తుగా నిధులు డ్రా చేసి పక్కదారి పట్టించారని పేర్కొన్నారు. జిల్లాలోని అన్ని ప్రాజెక్టులకు స్టేషనరీ సరఫరా నిమిత్తం ఆర్ఎస్ఆర్ ఎంటర్ప్రైజెస్ పేరు మీద దాదాపు 35 లక్షల రూపాయల నిధులు డ్రా చేశారని, ఇప్పటివరకు మెటీరియల్ చేరుకోకపోవడం చూస్తుంటే ఉన్నతాధికారిని ఏ స్థాయిలో అవినీతిని వెనుకేసుకొస్తున్నారు ఈ ఆధారాలను బట్టి తెలుస్తోంది. ఈ విషయాలపై సమగ్ర దర్యాప్తు జరిపించి చర్యలు తీసుకోవాలని కోరారు. అంగన్వాడి సెంటర్లకు చేరాల్సిన వస్తువుల పేరుతో అందరూ ఏకమై దోచుకున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఐసిడిఎస్ లో ఈ స్థాయిలో అవినీతి జరిగిందా అంటూ ఆశ్చర్యపోయే పరిస్థితి కలెక్టర్ కు ఏర్పడింది. ఈ విషయంపై స్పందించిన కలెక్టర్ శ్యాం ప్రసాద్ ఐసిడిఎస్ శాఖలో జరిగిన అవినీతి ఆరోపణలపై పూర్తి స్థాయిలో విచారణ జరిపి నివేదిక అందజేయాలని జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ కు ఆదేశాలు జారీ చేశారు.

## వంద శాతం పల్స్ పోలియో నమోదు కావాలి

**- అవగాహన శిక్షణ కార్యక్రమంలో వైద్యాధికారి తెహరున్నిషా**



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** మండల వ్యాప్తంగా పల్స్ పోలియో కార్యక్రమాన్ని వంద శాతం విజయవంతం చేయాలని మండల వైద్యాధికారి డాక్టర్ తెహరున్నీషా వైద్య సిబ్బందికి తెలియజేశారు. సోమవారం మండల కేంద్రంలోని వైద్య అధికారి డా. తేహరున్నిస ఆధ్వర్యంలో డిసెంబర్ 21న నిర్వహించే పల్స్ పోలియో కార్యక్రమం పై వెలుగు కార్యాలయంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యాప్తంగా ఆరోగ్య కేంద్ర పరిధిలోనీ 38 పోలియో బూత్ లలో సభ్యులు, ట్రాన్సిస్ట్ పాయింట్ సభ్యులు, మొబైల్ టీం సభ్యులకు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ ఐదు సంవత్సరముల లోపు పిల్లలందరికీ తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయాలన్నారు. మండల ఆరోగ్య కేంద్రం పరిధిలో అప్పుడే పుట్టిన పిల్లల నుంచి ఐదు సంవత్సరముల పిల్లలు 4773 మంది ఉన్నారని వారందరికీ డిసెంబర్ 21 తేదీనే 100% పోలియో చుక్కలు వేయాలని తెలియజేశారు. డిసెంబర్ 22 వ తారీఖు, మరియు 23 తేదీలలో ఇంటింటికి వెళ్ళి ఆదివారం రోజు చుక్కలు వేయించుకొని పిల్లలను గుర్తించి పల్స్ పోలియో చుక్కలు వేయాలని తెలియజేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో మూడు రూట్స్ ఏర్పాటు చేయడం జరిగిందని, రూట్ సూపర్వైజర్లు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేశారు. ఒక మొబైల్ టీం ను ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేశారు, డిసెంబర్ 21తారీఖున ఉదయం 7 గంటలకు కార్యక్రమాన్ని ప్రారంభించి సాయంత్రం ఐదు గంటల వరకు పోలియో చుక్కలు వేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ మోహన్ రావు, పిహెచ్ఎన్ సుజాత పి హెచ్ సీ సూపర్వైజర్స్ విజయలక్ష్మి, సత్యనారాయణ శాస్త్రి, జానీ రాజ్ ఐసిడిఎస్ సూపర్వైజర్ ధనలక్ష్మి హెల్త్ అసిస్టెంట్లు ధనుంజయ , శివానంద మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్స్ , మహిళా ఆరోగ్య కార్యకర్తలు ,అంగన్వాడీ టీచర్లు అంగన్వాడీ ఆయాలు వాలంటరీ వర్కర్లు ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కేజీబీవీ బాలికలు జాతీయ స్థాయికి ఎంపిక కావడం గర్వకారణం

## జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్

**పుట్టపర్తి. మేజర్ న్యూస్:** శ్రీ సత్య జిల్లాలోని పరిగి, తాడిమర్రి, చెన్నేకొత్తపల్లి మండలాలలోని కేజీబీవీ పాఠశాలలో చదువుతున్న విద్యార్థినిలు వివిధ క్రీడలలో జాతీయ స్థాయికి ఎంపిక కావడం జిల్లాకు గర్వకారణమని జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ పేర్కొన్నారు.జిల్లా నుంచి హ్యాండ్ బాల్, బేస్బాల్, కబడ్డీ, రగ్బీ క్రీడలలో అండర్ 14 నుండి 19 వరకు జాతీయస్థాయికి ఎంపిక అయిన కేజీబీవీ విద్యార్థినిలు వారి కళాశాల ప్రిన్సిపల్, వ్యాయామ ఉపాధ్యాయులతో కలిసి సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ పి దేవరాజు తో కలిసి కలెక్టర్ ను కలిశారు.ప్రభుత్వ పాఠశాలలలో విద్యతో పాటు క్రీడలను కూడా రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రోత్సహిస్తుందన్నారు.కేజీబీవీ పాఠశాలల బాలికలకు నాణ్యమైన విద్యతో పాటు క్రీడలలోను సమగ్ర అభివృద్ధికి తోడ్పడుతున్నాయన్నారు. ప్రభుత్వ పాఠశాలలలోని బాలికలు జాతీయస్థాయికి ఎంపిక కావడం



మనందరికీ గర్వకారణం అన్నారు. పరిగి మండల కస్తూరిబా గాంధీ పాఠశాల నుండి హ్యాండ్ బాల్ విభాగంలో నలుగురు జాతీయ స్థాయిలో ఎంపిక కావడం పై హర్షం వ్యక్తం చేశారు. ప్రతికూల పరిస్థితులు ఉన్నప్పటికీ విద్యార్థినిలు కఠిన సాధనతో పాటు ఉపాధ్యాయులు, క్రీడా శిక్షకుల ఆధ్వర్యంలో అంకితభావంతో క్రీడలలో రాణించి జాతీయస్థాయికి ఎంపిక కావడం అభినందనీయం అన్నారు. ఎంపిక అయిన విద్యార్థినిలు జాతీయ స్థాయిలో కూడా రాణించి అంతర్జాతీయ స్థాయికి ఎదగాలని కలెక్టర్ ఆకాంక్షించారు. విద్యార్థినులను ఆదర్శంగా తీసుకొని ఇతర విద్యార్థులు కూడా వారికి ఆసక్తిగల క్రీడలలో రాణించాలని కలెక్టర్ పేర్కొన్నారు.

# హెల్మెట్ ధరించి వాహనాలను నడపాలి

## చిలమత్తూరు ఎస్సై మునీర్ అహమ్మద్ హెచ్చరిక



**చిలమత్తూరు మేజర్ న్యూస్ :** హెల్మెట్ ధరించి వాహనాలను నడపాలని చిరుమత్తూరు ఎస్ ఐ మునీర్ అహమద్ వాహనదారులకు హెచ్చరించారు.. ఈ మేరకు సోమవారం ఆయన మండల పరిధిలోని కణం లక్మి నరసింహ స్వామి ఆలయం వద్ద 44వ నెంబర్ జాతీయ రహదారిపై వాహనాలు తనిఖీ చేపట్టారు.. హెల్మెట్ ధరించకుండా వాహనాలు నడుపుతున్న పలువురికి జరిమానా విధించారు. మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న వారికి బ్రీత్ అనలైజర్ టెస్ట్ నిర్వహించి జరిమానాలు విధించారు.. వాహనదారులు తప్పక లైసెన్సును కలిగి ఉండాలని ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు ఉల్లంఘించిన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని సందర్భంగా హెచ్చరించారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భూ సమస్యల పరిష్కారానికే గ్రామ సభలు

## తాహసిల్దార్ లక్ష్మీనరసింహం




**అమరాపురం మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో స్థానిక తహసిల్దార్ కార్యాలయం నందు సాదా బైనామ గ్రామసభను తహసిల్దార్ లక్ష్మీనరసింహం స్థానిక నాయకులతో కలిసి ఏర్పాటు చేశారు. దీనిని అధ్యక్షత ఆర్ ఐ విల్సెంట్ పాల్ వ్యవహరించారు. ఈ కార్యక్రమానికి మండల ప్రాథమిక వ్యవసాయ సహాయ సహకార సంఘ అధ్యక్షుడు గణేష్, ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ గ్రామ సభలో మొత్తం 6 అర్జీలు వచ్చినాయి. అందులో రెండు సాదా బైనమా చెందినవని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా తహశీల్దార్ లక్ష్మీ నరసింహ మాట్లాడుతూ చిన్న, సన్నాకార రైతులు ఈ గ్రామ సభను ద్వారా భూ సమస్యలు పరిశీలించుకోవాలన్నారు. 15 జూన్ 2024 తేదీకి ముందు నుంచి జరిగిన పత్ర సమస్యలు ఏమైనా ఉంటే క్రమబదించుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో భాగంగా సింగల్ విండో అధ్యక్షుడు గణేష్ మాట్లాడుతూ ఈ గ్రామ సభ ద్వారా భూమి సమస్యలను రైతులు పరిష్కరించుకోవాలని తెలియజేశారు. కాయ పాత్రల ద్వారా రాసి రాయించుకున్న, ఆన్లైన్ కు ఎక్కువ లేదన్న ఈ గ్రామ సభ ద్వారా సమస్యను పరిష్కారం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ గ్రామసభను చిన్న, సన్న కారు రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ టి ఎన్ టి యు సి ఉపాధ్యక్షుడు చిట్నడుకు మాలింగప్ప, సింగల్ విండో డైరెక్టర్ దాదు, చెరువు ఆయకట్ట అధ్యక్షుడు గురు సిద్ధప్ప, వీఆర్వో బాబా ఫక్రుద్దీన్, మాజీ సర్పంచులు చంద్రశేఖర్, శకునప్ప, హనుమంతరాయ, అధికారులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# హిందూపురం జిల్లా పోరాటంలో అన్ని సామాజిక వర్గాలు, పార్టీలు సహకరించాలి.

## హిందూపురం జిల్లా సాధన సమితి



**హిందూపురం మేజర్ న్యూస్:** హిందూపురం జిల్లా కేంద్రంగా ప్రకటించాలని చేసే పోరాటంలో అన్ని సామాజిక వర్గాలు, అన్ని పార్టీల నుండి పూర్తి మద్దతి ఇవ్వాలని హిందూపురం జిల్లా సాధన సమితి సోమవారం కోరారు.ఈ సందర్భంగా జిల్లా సాధన సమితి అధ్యక్ష, కార్యదర్శులు ఇందాద్ ,శ్రీరాములు మాట్లాడుతూ హిందూపురాన్ని జిల్లా గా ప్రకటించాలనే లక్ష్యంతో ఏర్పాటు చేసిన హిందూపురం జిల్లా సాధన సమితి, ఈ లక్ష్య సాధనకు అన్ని సామాజిక వర్గాల, రాజకీయ పార్టీల నుండి సంపూర్ణ మద్దతు కోరాలని ఈ సమావేశం నిర్ణయించడం జరిగింది.అదేవిధంగా జిల్లా సాధన అవసరం, ప్రజల ఆకాంక్షలు, భవిష్యత్ కార్యాచరణపై చర్చించడం జరిగింది. రాబోవు రోజుల్లో పెద్ద ఎత్తున ఈ కమిటీ ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహిస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో హిందూపురం జిల్లా సాధన కమిటీ కార్యవర్గం అధ్యక్షులు ఇందాద్ , ఉపాధ్యక్షులు బాబావలి , ప్రధాన కార్యదర్శి శ్రీరాములు, కార్యదర్శి నూర్ మహమ్మద్, సలహాదారు ఉమర్ ఫారూఖ్ ఖాన్, ప్రచార కార్యదర్శి జమీర్, కదరీష్, నరసింహమూర్తి, రాష్ట్ర రైతు సంఘం అధ్యక్షుడు సోమశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక దోపిడీని అరికట్టండి



**రొద్దం, మేజర్ న్యూస్ :** ఇసుక దోపిడీని అరికట్టాలని చినమంతూరు గ్రామస్తులు సోమవారం తహసిల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసిల్దార్ చంద్ర శేఖర్ కు వినతి పత్రం అందించి స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. రొద్దం మండల పరిధిలోని చినమంతూరు గ్రామ సమీపంలోని పెన్నానది నుంచి రాత్రి పగలు తేడా లేకుండా ఇసుక అక్రమంగా తరలిస్తూ ఇసుక డంపు చేసి వేరే రాష్ట్రాలకు తరలిస్తున్నారని ఆ గ్రామ రైతులు అధికారుల వద్ద మొరపెట్టుకున్నారు. ప్రతిరోజు 40, 50 ట్రాక్టర్ల ద్వారా ఇసుక తరలి వెళ్ళితే భూగర్భ జలాలు తగ్గి పంటలు ఎండిపోయి నష్టపోతామని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ఇసుక తోలుకొనే క్రమంలో ఒక బాలునికి కాలు విరిగి మరొక బాలిక ఇసుక ట్రాక్టర్ కింద పడి చనిపోయిందని అధికారులకు గుర్తు చేశారు. ఇసుక మాఫియాను అడ్డుకోకపోతే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామన్నారు. ఈ విషయంపై అధికారులు స్పందించి ఇసుక దోపిడిని అరికట్టి రైతులకు న్యాయం చేయాలని అధికారులను కోరారు. ఈ సందర్భంగా రైతులు రామచంద్ర రెడ్డి, సురేష్ రెడ్డి, లింగప్ప, వెంకటేశులు, నాగరాజు, ప్రతాప్ రెడ్డి, శంకరప్ప తదితరులు పాల్గొన్నారు.

# 20సంవత్సరాలుగా పొలాలకు దారి లేదు... దారి ఇప్పించండి



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** బెలు గుప్ప మండలం ఎన్ గుండ్లపల్లి గ్రామానికి చెందిన పూజారి మారెప్ప, ఎర్రగుడి మారెప్ప అదే గ్రామానికి చెందిన ఆరు మంది రైతులు మా పొలాలకు దారి చూపిం చాలని గ్రీవెన్స్ డే లో డిప్యూటీ తహసిల్దార్ మధుసూదన్ రావుకు వినతి పత్రాన్ని అందజేశారు. గుండ్లపల్లి గ్రామానికి చెందిన సర్వేనెంబర్ 26లో గల 20ఎకరాల భూమి ఉందని, గత 20 సంవత్సరాలుగా దారి లేక పొలాలు బీడుగా మారాయని, పొలాలకు వెళ్లకుండా అదే గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు అడ్డుపడుతున్నారని, ఇటువైపు వస్తే మీ అంతు చూస్తామని బెదిరిస్తున్నారని, కావున అధికారులుమా మీద దయవుంచి మా పొలాలకు దారి చూపిస్తే వ్యవసాయం చేసుకుంటామని రైతులు అర్జీలో తెలియపరుస్తూ తగిన న్యాయం చేయాలని కోరుకుంటూ వినతి పత్రాన్ని డిప్యూటీ తహసిల్దార్ కు అందజేశామన్నారు.

# బెలుగుప్ప కేజీబీవీలో డివిజనల్ మహిళ ఉపాధ్యాయుల త్రో బాల్ పోటీలు



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** కళ్యాణ దుర్గం డివిజనల్ మహిళ ఉపాధ్యాయినిల త్రోబాల్ పోటీలు బెలుగుప్ప కేజీబీవీ, పాఠశాల నందు జరిగాయి. ఈ త్రోబాల్ టోర్నమెంట్ కు రాయ దుర్గం నియోజకవర్గం, కళ్యాణదుర్గం నియోజకవర్గం మరియు బెలుగుప్ప మండలాల నుండి ఏడు మండలాలు పాల్గొన్నాయి. ఈ త్రోబాల్ టోర్నమెంట్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా ఎంపీపీ పెద్దన్న, టిడిపి జిల్లా కార్యదర్శి మల్లికార్జున, ఎస్ఓ నాగరత్న బాయి, పిడిగోపాల్ రెడ్డి కళ్యాణదుర్గం డివిజనల్ కోఆర్డినేటర్, రిటైర్డ్ హెచ్ఎం, సత్యనారాయణ, పీడీ సుగుణమ్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మల్లికార్జున మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులకు వారిలో ఉండే క్రీడా నైపుణ్యాన్ని బయటకు తీయాలని ఉద్దేశంతో ఉపాధ్యాయులను క్రీడ, పోటీలు నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు. పోటా పోటీగా జరిగిన ఈ త్రోబాల్ పోటీలలో ఫైనల్స్ కు చేరిన డి హిరేహాల్ మండలం మరియు బ్రహ్మసముద్రం మండలాల మధ్య జరిగిన ఫైనల్స్ నందు 21-14,16-21, 21-13 తేడాతో డి హిరేహాల్ మండలం జట్టు జిల్లా స్థాయిలో జరిగే పోటీలకు అర్హత సాధించింది. ఈ కార్యక్రమంలో పిడిలు మురళి, భోగేశ్, పీఈటి అనిత తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రత్యేక గ్రీవెన్స్

## ఆర్డీవో మహేష్

**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** గురువారం స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో మండల ప్రజల సమస్యల పరిష్కారానికి ఆర్ డి ఓ స్థాయి గ్రీవెన్స్ నిర్వహిస్తున్నట్లు ఆర్డీవో మహేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల మండల స్థాయి అధికారులు హాజరుకానున్నారని ఈ సందర్భంగా రెవెన్యూ, భూమి, రాస్తా, చుక్కల భూములు, సెక్షన్ 22 ఏ, రీ సర్వే, ఆన్లైన్ నమోదు, భూమి, ఇంటి పట్టాలు వంటి సమస్యలు, ప్రజలు ఎదుర్కొంటున్న ఇతర సమస్యలను అధికారుల దృష్టికి తీసుకొని రావాలన్నారు. మండల కేంద్రంలో నిర్వహిస్తున్న ఆర్డీవో స్థాయి గ్రీవెన్స్ ను మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# నేడు గంజివారిపల్లి లో గ్రామసభ.. ఎంపీడీవో

**తలుపుల, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని వేపమానిపేట గ్రామ పంచాయతీ విభజన పై గ్రామసభ గంజివారిపల్లి గ్రామ ఆర్డీటీ కమ్యూనిటీ హాల్ దగ్గర మంగళవారం 10 గంటలకు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో నసీమా విలేకరులకు తెలి పారు. గంజివారిపల్లి, ఎస్సీ కాలనీ, బోయపల్లి, గుర్రంగుండ్లపల్లి, కొత్త పూలవాండ్లపల్లి, కొత్తపూలవాండ్లపల్లి ఎస్సీ కాలనీ తో పాటు గ్రామ పంచాయతీ ప్రజలందరూ పాల్గొని తమ అభిప్రాయాలు తెలియజేయచ్చు న్నారు. గ్రామ పంచాయతీ విభజన పై గంజివారిపల్లి వైపు ఉన్న గ్రామాల ప్రజలు జిల్లా కలెక్టర్, స్థానిక ఎమ్మెల్యే తో పాటు పెద్దన్నవారిపల్లె పర్యటనకు వచ్చిన ముఖ్యమంత్రి కి కూడా వినతి పత్రాలు అందజేశారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గ్రామసభ నిర్వహించి గ్రామసభ తీర్మానాలను జిల్లా పంచాయతీ అధికారికి పంపనున్నట్లు ఎంపీడీవో వివరించారు.

# ఇంజనీరింగ్ అసిస్టెంట్ ఓవరాక్షన్ సమస్యల పరిష్కార వేదికలో ఫిర్యాదు ....



**పరిగి మేజర్ న్యూస్:** శ్రీ సత్య సాయి జిల్లా పరిగి మండలం టిడి పల్లి గ్రామంలో పురుషోత్తం చౌడప్ప ఇంటి దరఖాస్తు సంబంధించి ఇంజనీరింగ్ అసిస్టెంట్ వినీత్ కుమార్ ఇంటి శాంక్షన్ అయినా అర్హత ఉన్న జియో ట్యాగ్ చేయలేదు అదేవిధంగా చౌడప్ప ఉన్న ఇల్లు మూడున్నర అడుగులు కిందకు దిగి ఇంటికి వెళ్ళాలి ఇలాంటి నిరుపేదలకు ఇల్లు మంజూరు అయినా నిర్లక్ష్యంగా వ్యవహరించడం మాట్లాడే తీరు సక్రమంగా లేకపోవడంతో వినీత్ కుమార్ పై సమస్యల పరిష్కార వేదికలో ఎమ్మార్వో హసీనా సుల్తానాకు సోమవారం వినతి పత్రం అందజేశారు.

# బాబయ్య స్వామి దర్గాను సందర్శించిన ఆదోని మాజీ ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి



**పెనుకొండ, మేజర్ న్యూస్:** పట్టణంలోని బాబయ్య స్వామి 753 వ ఉరుసు సందర్భంగా బాబయ్య స్వామి దర్గాను సందర్శించి, చాదర్ను ఎమ్మెల్సీ శివరామిరెడ్డి సోదరుడు ఆదోని మాజీ ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి సమర్పించారు. స్థానిక ప్రజాప్రతినిధులు ఆయనకు స్వాగతం పలికిన కౌన్సెలర్ సద్దాం, శ్రీరామ, సంజీరెడ్డి, బాబయ్య, దర్గా వారసులు (ముజావర్లు) పాల్గొన్నారు.

## అయ్యప్ప భక్తుల నిత్య అన్నదాన

### ఎన్నారై శేషాద్రి రెడ్డి విరాళం అందజేత



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** మండల పరిధిలో గల బూడిదగడ్డ పల్లి గ్రామానికి చెందిన కీర్తిశేషులు జయ చంద్రారెడ్డి తనయుడు ఎన్నారై శేషాద్రి రెడ్డి పట్టణ కేంద్రంలో గల దామర ఒడ్డులో వున్న అయ్యప్ప స్వామి ఆలయ అయ్యప్ప స్వాముల అన్నదానికి విరాళం అందచేశారు. కమిటీ సభ్యులకు రూ. 1,05,001లను తల్లి ఓబులమ్మ ద్వారా విరాళాన్ని అందజేశారు. ఈ మొత్తాన్ని అయ్యప్ప మాలదారుల అన్నదాన కార్యక్రమానికి ఉపయోగించాలన్నారు. అలాగే ఆలయ నిర్మాణానికి తమ వంతు ఆర్థిక సహాయ సహకారాలు అందిస్తామని వారు తెలిపారు. తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ గురుస్వామి గుంతపల్లి నరసింహులు స్వామి, ఆలయ కమిటీ సభ్యులు రాజశేఖర్ రెడ్డి, సుబ్బిరెడ్డి, మేదర శంకర స్వామి, ఆలయ అకౌంటెంట్ వెంకటరెడ్డి, నర్సింపల్లి సర్పంచ్ లక్ష్మీ గంగాధర మరియు అయ్యప్ప భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సిసి రోడ్డు నిర్మాణానికి భూమి పూజ



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** గోరంట్ల మండల పరిధిలోని గోపిదేవర పల్లి గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ పథకం క్రింద రూ. 4లక్షలు వ్యయంతో సీసీ రోడ్ నిర్మాణం కొరకు భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. మంత్రి సవితమ్మ సహకారంతో మండలం లోని అన్ని గ్రామాలలో సిసి రోడ్లు జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమం లో టీడీపీ మండల కన్వీనర్ గుత్తా బాలకృష్ణ చౌదరి, కాంట్రాక్టర్ నిమ్మల శ్రీధర్ మరియు మాజీ సర్పంచ్ నరేష్, బీజేపీ మండల కన్వీనర్ బోయ లక్ష్మి నారాయణ, కూటమి నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## కేంద్రీయ విద్యాలయంలో ఘనంగా వ్యవస్థాపక దినోత్సవం



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** గోరంట్ల మండలంలోని పాలసముద్రం వద్ద గల కేంద్రీయ విద్యాలయంలో సోమవారం 65వ కెవి వ్యవస్థాపక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో పదవీ విరమణ చేసిన ఉపాధ్యాయులను సత్కరించారు. గతంలో ప్రభుత్వ, ప్రైవేట్ రంగాలలో సేవలందించిన ప్రస్తుత ఉపాధ్యాయులను గుర్తించారు. నాసిన్ అకాడమీ అధికారి శ్రీకాంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజర య్యారు. కెవి పాలసముద్రం ప్రిన్సిపల్ బి కృష్ణారావు ఈ కార్యక్రమాలను జ్యోతి ప్రజ్వలనతో నిర్వహించారు. ప్రిన్సిపల్ మాట్లాడుతూ భారతదేశం అంతటా కేంద్రీయ విద్యాలయాల యొక్క అద్భుతమైన ప్రయాణం గురించి ఒక సంక్షిప్త గమనికను పంచుకున్నారన్నారు. 1963లో ప్రారంభమైనప్పటి నుండి దేశ వ్యాప్తంగా 1,200కంటే ఎక్కువ పాఠశాలల్లో 12లక్షలకు పైగా విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంలో వారి పాత్రను హైలైట్ చేశారు. ఈ వేడుకలు విద్యా, కళలు మరియు సైన్స్ ద్వారా సమగ్ర విద్యార్థుల అభివృద్ధికి నిబద్ధతను తెలియజేశారు. విద్యార్థులు, సిబ్బంది మరియు తల్లిదండ్రులలో సమాజ స్ఫూర్తిని పెంపొందింపజేస్తూ ఈ కార్యక్రమం నిర్వహి ంచారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## తహసిల్దార్ కార్యాలయంలో పొట్టి శ్రీరాములు వర్ధంతి కార్యక్రమం...



**లేపాక్షి మేజర్ న్యూస్ :** మండల మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో పొట్టి శ్రీరాములు వర్ధంతి వేడుకలు నిర్వహించారు ఈ సందర్భంగా కార్యాలయంలో పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు ఆ తర్వాత ఆయన స్వతంత్ర ఉద్యమంలో పాల్గొని ప్రజలను చైతన్యపరిచారు అని డిప్యూటీ తహసిల్దార్ కుమార్ రెడ్డి, ఇతర అధికారులు తెలిపారు , ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొని జైలు శిక్ష కూడా అనుభవించారని తెలిపారు, అలాంటి వ్యక్తిని మనం మరవకూడదని అన్నారు, ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ అధికారి శ్రీలత, పంచాయతీ కార్యదర్శి నాగరాజు, సీనియర్ అసిస్టెంట్ వన్నూరప్ప, జూనియర్ అసిస్టెంట్ గౌస్, ఐసిడిఎస్, ఏఎస్ఓ, ఆర్డబ్ల్యూఎస్, హౌసింగ్ అధికారి నరేష్ తదితర అధికారులు పాల్గొన్నారు.

## క్రికెట్ కోసం నిబద్ధతతో పనిచేశా

- మైదానం శుభ్రం, క్రికెట్ బంతుల కోసం...
- అందరము కలిసి డబ్బులు చేసుకున్నాం
- క్రికెట్ అంటే గిట్టని వాళ్లు లేనిపోని ఆరోపణలు చేశారు



**ధర్మవరం టౌన్ మేజర్ న్యూస్:** ధర్మవరం హై స్కూల్ మైదానం నందు జిల్లా క్రికెట్ ఆటగాడిగా ఇక్కడ క్రికెట్ ను మెరుగుపరచడం కోసం నిబద్ధతతో శాయశక్తులా పనిచేస్తుంటే కొందరు ఓర్వలేక లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని జిల్లా క్రికెట్ ఆటగాడు భరత్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం హై స్కూల్ మైదానం నందు విలేకరితో మాట్లాడుతూ తాను ఒక క్రికెట్ క్రీడాకారులతో రూ. 200 చొప్పున వసూలు చేసామని ఆ మొత్తాన్ని ఇక్కడ మైదానాన్ని దృష్టిలో ఉంచుకొని 90 ఓవర్స్ కావలసిన బంతులను ఒక్కొక్కటి రూ. 600 చొప్పున చేయడంతో పాటు మైదానంలో పిచ్ శుభ్రతకు అందరము కలిసి ప్రోగు చేసుకున్న డబ్బుతో పూర్తిగా వాటికే కేటాయించామని కొందరు దురుద్దేశాలు ఆపాదిస్తూ క్రికెట్ ను నిర్వీర్యం చేయడానికి అబండాలు వేస్తున్నారన్నారు. క్రికెట్ ఆడే క్రీడాకారులకు అన్ని సదుపాయాలు కల్పిస్తున్నామన్నారు. తోటి క్రీడాకారుడిగా క్రీడాకారులతో వసూలు చేసుకుని దిగమింగే రకం తనది కాదన్నారు. కాదు అవినీతి పాల్పడుతూ ఉంటే క్రీడాకారులు తమకు మద్దతు పలికే వారు కాదన్నారు. ఇప్పటికైనా వాస్తవాలు తెలుసుకొని ఆరోపణలు చేయాలని ఆయన కోరారు.

### ప్రతి ఒక్కరైతు ఫారం పాండ్‌లను ఏర్పాటు చేసుకుని

## భూగర్భ జలాలను పెంపొందించుకోండి

- -అడిషనల్ పిడి -ఆర్ సుధాకర్ రెడ్డి
- హంపాపురం లో ఘనంగా వాటర్ షెడ్ మహోత్సవం
- 1,80,000 తో నూతన ఫారం పాండ్ కు భూమి పూజ



**రాప్తాడు మేజర్ న్యూస్ :** ప్రతి ఒక్క రైతు ఫారం పాండ్ లను ఏర్పాటు చేసు కుని భూగర్భ జలాలను పెంపొందించుకోండి. అని వాటర్ షెడ్ అడిషనల్ పిడి -ఆర్ సుధాకర్ రెడ్డిరైతులకు సూచించారు. సోమవారం మండల పరిధిలోని హంపాపురం గ్రామంలో వాటర్ షెడ్ మహోత్సవ కార్యక్రమాన్ని అధికారులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 1,80,000 తో నూతన ఫారం పాండ్ కు భూమి పూజ చేశారు. అనంతరం పూర్తిగా నీటితో నిండిన ఫారం పాండ్ కు జలహారతి కార్యక్రమం చేపట్టారు అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మొక్కలు నాటారు ఈ సందర్భంగా ఈ సందర్భంగా పిడి-ఆర్ సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ ఫారం పాండ్ ల ద్వారా భూగర్భ జలాలు పెరిగి రైతులకు పుష్కలంగా నీరు వస్తున్నదని అదేవిధంగా ప్రభుత్వం వాటర్షెడ్ పథకం ద్వారా చెక్ డాములు నిర్మించి వర్షపు నీటిని ఒడిసిపడుతోందని ఈ అవకాశాలను రైతుల సద్వినియోగం చేసుకొని అధిక దిగుబడులతో అభివృద్ధి చెందాలన్నారు. ఈ కార్యక్రమంలో వాటర్ షెడ్ చైర్మన్ యోగేంద్ర, ప్రాజెక్ట్ ఆఫీసర్ ఈశ్వరయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ మధు తదితర వాటర్ సేడ్ సిబ్బంది రైతులు ప్రజలు పాల్గొన్నారు.

## గొడవలకు దూరంగా ఉండండి

### నిమ్మలకుంట గ్రామంలో ఎస్సై శ్రీనివాసులు



**ధర్మవరం రూరల్, మేజర్ న్యూస్ :** ప్రతి ఒక్కరు గొడవలకు దూరంగా ఉండాలి ధర్మవరం రూరల్ ఎస్సై శ్రీనివాసులు పేర్కొన్నారు. సోమవారం సా యంత్రం నిమ్మలకుంట గ్రామంలోని ఎస్ టీ కాలనీ లో ప్రజలతో మీటింగ్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్సై శ్రీనివాసులు మాట్లాడుతూ , అందరూ కలిసిమెలిసి ప్రశాంతంగా జీవించాలని, ఏదైనా సమస్య ఉంటే పోలీసులకు సమాచారం ఇవ్వాలని, మహిళల పట్ల గౌరవంగా ప్రవర్తించాలని, పేకాటకు దూరంగా ఉండాలని, మద్యానికి బానిస కాకూడదని తెలియజేసారు. పిల్లలను సెల్ ఫోన్ కు దూరంగా ఉంచాలని అన్నారు. గ్రామంలో దొంగ తనాలు జరగకుండా సిసి కెమెరాలు బిగించాలని తెలియజేశారు.

### తులసీదామా వృద్ధాశ్రమంలో

## వృద్ధులకు దుస్తుల పంపిణీ.



**మడకశిర మేజర్ న్యూస్ :** స్థానిక పట్టణ పరిధిలో ఉన్న శ్రీ తులసీదామ వృద్ధాశ్రమంలో సోమవారం కళ్యాణదుర్గం పట్టణానికి చెందిన రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు నాగరాజు దంపతులు ఆశ్రమంలో ఉన్న 60 మంది వృద్ధులకు చీరలు, పంచెలు అదేవిధంగా బట్టలను పంపిణీ చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు నాగరాజు మాట్లాడుతూ, గత 15 సంవత్సరాల నుండి ప్రతి సంవత్సరం వృద్ధులకు చీరలు, బట్టలను పంపిణీ చేస్తున్నామన్నారు. అందులో భాగంగా సోమవారం వృద్ధులకు బట్టలను పంపిణీ చేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించామన్నారు. ప్రతి సంవత్సరం ఆశ్రమానికి వచ్చి వృద్ధులతో గడపడం చాలా సంతోషంగా ఉందన్నారు. ప్రధానంగా ఆశ్రమంలో వృద్ధులకు అన్ని వసతులు కల్పించి వారిని జాగ్రత్తగా చూసుకుంటు న్న ఆశ్రమ వ్యవస్థాపక అధ్యక్షులు తిమ్మప్పకు వారి కుటుంబ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. శ్రీ తులసిదామా వృద్ధాశ్రమ వ్యవస్థపాక అధ్యక్షులు తిమ్మప్ప, నాగరాజు, వెంకటలక్ష్మి, ప్రభాకర్, సౌజన్య, మధుసూదన్, సుమలత, దొరబాబు, కీర్తన, కృష్ణ, శిరీష కుటుంబ సభ్యులు, వృద్ధులు తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు జాతి గౌరవించదగ్గ మహామనిషి అమరజీవి పొట్టి శ్రీరాములు



**బుక్కపట్నం మేజర్ న్యూస్ :** అమరజీవి పొట్టి శ్రీరాములు 73వ వర్ధంతి పురస్కరించుకుని స్థానిక బాలికల ఉన్నత పాఠశాల ప్రాం గణంలో అమరజీవి పొట్టి శ్రీరా ములు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ కార్యదర్శి పోలేపల్లి ప్రశాంత్ కుమార్. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలుగు మాట్లాడే వాళ్ళందరికీ ప్రత్యేక రాష్ట్రం ఉండాలని తన ప్రాణాన్ని తృణప్రాయంగా తెలుగు జాతి కోసం అంకితం చేసిన త్యాగమూర్తి అమరజీవి పొట్టి శ్రీరాములు అని కొనియాడారు. ఈయన త్యాగాలకు గుర్తించి కూటమి ప్రభుత్వం అమరావతిలో నిలువెత్తు కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేస్తూ స్మృతి వనాన్ని నిర్మిస్తున్నాను విషయానికి కుటుంబ ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బాలికలు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాకంటి వెంకటేశ్వర్లు, ఆర్యవైశ్య సంఘం నాయకులు నర్సీపల్లి నాగభూషణం మరియు పాఠశాల విద్యార్థులను పాల్గొనడం జరిగింది.

## అమరజీవి పొట్టి శ్రీరాములు ఆశయాలను కొనసాగిద్దాం

### ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు జూటూరు రమణయ్య



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** అమరజీవి పొట్టి శ్రీరాములు ఆశయా లను కొనసాగిస్తామని ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు జూటూరు రమణయ్య తెలిపారు. సోమవారం అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా ఆర్యవైశ్య సంఘం వాటి అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక వాసవి అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి ఆర్యవైశ్య సంఘం సభ్యులు సోమవారం సాయంత్రం పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు జూటూరు రమణయ్య మాట్లాడుతూ.. తెలుగు భాషా సంయుక్త రాష్ట్రం కోసం అమరజీవి పొట్టి శ్రీరాములు ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడా రన్నారు. అలాంటి మహనీయుని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు. పొట్టి శ్రీరాములు అడుగుజాడల్లో అందరూ నడవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం కోశాధికారి తబ్జులు శ్రీనివా సులు, మహిళా మండలి అధ్యక్షురాలు పొడ మల రూప రాగిణి, కోశాధికారి కాకుమాని కళ్యాణి, ఆర్యవైశ్య సంఘం, కన్యకా పరమేశ్వరి దేవాలయం, వాసవి మహిళా మండలి, ఆర్యవైశ్య యువజన సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి కార్యక్రమం

సోమందేపల్లి, మేజర్ న్యూస్: సోమందేపల్లి మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో వెంకట లక్ష్మమ్మ అధ్యక్షతన "తెలుగు వారికి ప్రత్యేక రాష్ట్రం ఉండాలనే సంకల్పంతో దీక్ష చేపట్టి ఆత్మార్పణ చేసిన శ్రీ పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా అమరజీవికి అధికారులు, ఎన్డిఏ కూటమి నాయకులు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆ మహనీయుడు ప్రాణ త్యాగ ఫలమే – ఈ రోజు మనకు ఉన్న భాషాప్రయుక్త రాష్ట్రాలు అని, మహాత్మా గాంధీ అడుగుజాడల్లో నడిచి సమసమాజ స్థాపన కోసం తపించారని, గాంధీజీతో పొట్టి శ్రీరాములు కి ఉన్న అనుబంధాన్ని ఆంధ్ర ఉద్యమం గురించి ప్రచురితమైన అధ్యయన పత్రాల్లో పేర్కొన్నారు అని. లక్ష్య సాధన కోసం అమరజీవి చేసిన దీక్షను భావి తరాలు తెలుసుకోవాలి అని ఈ సందర్భంగా అధికారులు, నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సగర ఉప్పర కార్పొరేషన్ చైర్మన్ రంగేపల్లి వెంకటరమణ,రాష్ట్ర వాల్మీకి డైరెక్టర్ డి.వి.ఆంజనేయులు,టీడీపీ మండల కన్వీనర్ నడిమిపల్లి వెంకటేష్,



మాజీ కన్వీనర్ సిద్ది లింగప్ప, ఫైవ్ మ్యాన్ కమిటీ సభ్యులు చంద్రశేఖర్, సంజీవ్ రెడ్డి, రామకృష్ణ, భాను కీర్తి, శరత్ చంద్ర రెడ్డి, పట్టణ అధ్యక్షులు వడ్డీ సురేష్,త్రీ మ్యాన్ కమిటీ సభ్యులు కిష్టప్ప, ఉప్పర బాబయ్య, మహేంద్ర, ఈటీ ఆర్ డి ప్రేమ్ కుమార్, ఎన్ డి ఏ కూటమి నాయకులు రంగేపల్లి జనసేన నాగరాజు,మద్దిలేటి,చిన్నాపురం అంజి, చాలాకుర రామాంజి, శ్రీరాములు, సుధాకర్ రెడ్డి, చేతగాని చెరువు సంజయ్, వెంకటేశులు,నడిమిపల్లి రామాంజి, జూలు కుంట నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనాల బహిరంగ వేలం

చెన్నై కొత్తపల్లి : (మేజర్ న్యూస్) మండల కేంద్రంలోని ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ స్టేషన్ ప్రాంగణంలో మూడు ద్విచక్ర వాహనాలను బహిరంగ వేలం వేయనున్నట్లు ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ ఎం. ఫరూక్ అజాం తెలియజేశారు. ఎక్సైజ్ నేరాలలో పట్టుబడిన ఈ వాహనాలకు సంబంధించిన వేలంపాట 2025 డిసెంబర్ 17వ తేదీన ఉదయం 10:00 గంటలకు ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ స్టేషన్ ప్రాంగణంలో జరుగుతుందన్నారు. వేలంపాటలో పాల్గొనడానికి ఆసక్తిగలవారు ద్విచక్ర వాహనం యొక్క డిపాజిట్ కింద రూ. 1000/- (వెయ్యి రూపాయలు) చెల్లించి, ఈ వేలంపాటలో పాల్గొనేందుకు అర్హత పొందవచ్చు తెలిపారు.

## రాష్ట్రానికి ఆదర్శప్రాయుడు పొట్టి శ్రీరాములు



నంబులపూలకుంట, మేజర్ న్యూస్ : రాష్ట్రానికి ఎనలేని సేవ చేశారని ఈఓఆర్డి మాధవరెడ్డి పేర్కొన్నారు. సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1952 సంవత్సరంలో అక్టోబర్ 19వ తేదీ నుంచి డిసెంబర్ 15 వరకు నిరాహార దీక్ష చేసిన ఘనత పొట్టి శ్రీరాములు దక్కిందని తెలిపారు. మద్రాస్ రాష్ట్రం నుండి మన రాష్ట్రాన్ని విడిపోయి ఆంధ్ర రాష్ట్రానికి చేసిన మహనీయుడు పొట్టి శ్రీరాములు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో దేవదర్శన్ రెడ్డి, ఉపాధి సిబ్బంది ఏపీవో శ్రీధర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి యోగా పోటీలకు ఎంపికైన శాంతి ఆనంద విద్యార్థులు



ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : ఈనెల 29వ తేదీన మహారాష్ట్రలో నిర్వహించే జాతీయ స్థాయి యోగా పోటీలకు స్థానిక శాంతి ఆనంద పాఠశాల చెందిన విద్యార్థులు మహీధర్, లక్ష్మీనారాయణ ఆచారి ఎంపికయ్యారు. యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ వారి ఆధ్వర్యంలో డిసెంబర్ 12 నుండి 14వ తేదీ వరకు అనంతపురం కేంద్రంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి యోగా పోటీలలో శాంతి ఆనంద పాఠశాల ఏడవ తరగతి చెందిన విద్యార్థులు మహీధర్,లక్ష్మీనారాయణ ఆచారి రిథమిక్ యోగాసనాలు పేరు సబ్ జూనియర్ పోటీలలో ప్రతిభ చాటి రాష్ట్రస్థాయిలో మొదటి స్థానం సాధించారు. డిసెంబర్ 29న మహారాష్ట్రలోని సంఘ మేరిలో నిర్వహించే జాతీయ స్థాయి యోగా పోటీలకు ఎంపిక య్యారు. జాతీయ స్థాయి యోగా పోటీలకు ఎంపికైన విద్యార్థులు, మహీధర్, లక్ష్మీ నారాయణ ఆచారి, యోగా శిక్షకులు ప్రభావతిని స్థానిక శాంతి ఆనందా పాఠశాలలో ఎంఈఓ లు రమణ ప్ప, వెంకటా చలపతి సత్కరించారు, ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజశేఖర్, శాంతి ఆనంద ఎడ్యుకేషనల్ సొసైటీ అధ్యక్షులు చంద్ర మోహన్, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ ఎరుకలమ్మ మృతి

నల్లమాడ, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని కురుమల గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ ఎరుకలమ్మ 85 సోమవారం మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు బంధువులు తెలిపారు. అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎరికలమ్మ సర్పంచ్ గా ఎన్నికై ప్రజలకు సేవలు అందించడం జరిగింది. ఎరుకలమ్మ కుమారుడు రెడ్డప్ప, ప్రస్తుతం వైఎస్ఆర్పి వైయస్సార్పీపి నాయ కుడుగా ఉన్నాడు. మృతి చెందిన విషయం తెలుసుకు న్న వై ఎస్ఆర్పి నాయకులు తదితరులు గ్రామానికి వెళ్లి మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులు తెలియజేసి సినట్లు నాయకులు తెలిపారు.

## యూనిఫైడ్ కుటుం బాల సర్వే పై అవగాహన కార్యక్రమం



నల్లమాడ, మేజర్ న్యూస్ : యూని ఫైడ్ కుటుం బ సర్వేపై పంచాయతీ కార్యదర్శులు సచివాలయ సిబ్బందికి సోమవారం ఎంపీడీవో కార్యాలయ సమావేశ భవనంలో ఎంపీడీవో శ్రీనివాసులు డిప్యూటీ ఎంపీడీవో అబ్దుల్ మునాఫ్, హాజీ అలీ, ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహిం చారు. ప్రభుత్వం నిర్దేశించిన ఈ కార్యక్రమాన్ని పంచాయతీ కార్య దర్శులు, సచివాలయ సిబ్బంది సమన్వయంతో తిరిగి విజయవంతం చేయాలని వారు కోరారు. అదేవిధంగా వీరికి అవగాహన కల్పించడానికి వెల్ఫే ర్ అసిస్టెంట్ లోకేష్. చరణ్ ఇంటింటా సర్వే అంశంపై అవగాహన కల్పించ డం జరిగింది కార్యక్రమంలో అన్ని గ్రామాల పంచాయితీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది ఉన్నారు.

## హిందూపురం నుండి శబరిమలైకు ప్రత్యేక బస్సులు ఏర్పాటు

### డిపో మేనేజర్ శ్రీకాంత్

హిందూపురం మేజర్ న్యూస్: స్థానిక పట్టణంలోని ఏపీఎస్ఆర్టీసీ డిపో నుండి శబరిమలై వెళ్ళుటకు ప్రత్యేక సూపర్ లగ్జరీ బస్సు సదుపాయం ఏర్పాటు చేసినట్లు డిపో మేనేజర్ శ్రీకాంత్ సోమవారం ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హిందూపురం నుండి బయలుదేరి శబరిమలై వెళ్లి అయ్యప్పను దర్శించుకుని తిరిగి హిందూపురం చేరుటకు 35 మంది భక్తులు ఒక బృందంగా వచ్చిన యెడల ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసినట్లు డిపో మేనేజర్ తెలియజేశారు. బస్సు కావలసినవారు 9440834715 నెంబర్ ను సంప్రదించాలని తెలిపారు.

## తనకల్లు జట్టు పై ఎన్పి కుంట జట్టు విజయం



కదిరి, మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న క్రీడా పోటీల్లో భాగంగా సోమవారం కదిరి డిగ్రీ కళాశాల ఎందు ఫైనల్ క్రికెట్ పోటీలు యన్పికుంట, తనకల్లు జట్ల మధ్య జరిగింది. మొదట బ్యాటింగ్ ఎంచుకొన్న ఎన్ పి కుంట జట్టు 15 ఓవర్లకు 3 వికెట్ల నష్టానికి 173 పరుగులు చేసింది. మహమ్మద్ రఫీ 86 పరుగులు చేయడం జరిగింది. ఈ ఫైనల్ మ్యాచ్లో తనకల్లు జట్టుపై 82 పరుగుల తేడాతో యన్పి కుంట విజయం సాధించింది. మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ రఫీ, మ్యాన్ ఆఫ్ ది సీరియస్ సందీప్ లభించింది.మహిళల త్రోబాల్ ఫైనల్ కదిరి గర్ల్స్ హైస్కూల్ నందు జరిగింది. కదిరి జట్టుపై ఎన్.పి.కుంట మహిళల జట్టు విజయం సాధించి. డిస్టిక్ లెవెల్ కు యన్ పి కుంట చేరింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు ఎంఈఓ లు చెన్నకృష్ణ, గోపాల్ నాయక్, లలితమ్మ, చలం డిగ్రీ కళాశాల పిడి నరసింహచారి, కదిరి డివిజనల్ కోఆర్డినేటర్ రమావత్ లస్కర్ నాయక్, యన్ పి కుంట చెందిన బ్యాటింగ్ కోచ్ బబ్జాన్, బౌలింగ్ కోచ్ శ్రీనివాసులు టీచర్స్ యూనియన్ నాయకులు గంగాధర్ రెడ్డి, హరి ప్రసాద్ రెడ్డి, పీడీలు రెడ్డప్ప, హరి, ముదిరెడ్డి, హరున్ రాంబాబు, శంకర్ నాయక్, రవీంద్ర నాయక్, హరున్, బాబ్జాన్, బాబా కేటీ ప్రసాద్ విజయ నాయక్, యశోద, సుజాత, మహేశ్వరి సంధ్య ,పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

## 28వరోజు అయ్యప్ప భక్తులకు అన్నదాన బిక్ష



ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : మండల కేంద్రానికి సమీపంలో ఎం.కొత్తపల్లి బండపై వెలసిన శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామివారి సన్నిధానంలో 28వ రోజు జనసేన మండల ప్రధాన కార్యదర్శి కొండబోయిన సతీష్ కుటుంబ సభ్యులతో కలిసి సోమవారం అన్నదాన సత్రంలో 456 మం ది అయ్యప్ప స్వామి మాలధారణ భక్తులకు అన్నదాన బిక్ష ఏర్పాటు చేశారని ఆలయ నిర్మాణ సంకల్పకులు పచ్చార్ల ఆంజనేయులు నాయుడు గురు స్వామి తెలిపారు. అన్నదాన కార్యక్రమంలో అవకాశం కల్పించిన ఆలయ నిర్మాణ సంకల్పకులు పచ్చార్ల ఆంజనే యులు నాయుడు గురుస్వామికి ఈసందర్భంగా కొండబోయిన సతీష్ కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

## చలో విశాఖ విజయవంతం చేయండి.. సీఐటీయూ



ముదిగుబ్బ, మేజర్న్యూస్ : ఈ నెల 31 నుంచి జనవరి 4వ తేదీ వరకు విశాఖపట్నంలో జరగనున్న ఆలిండియా సీఐటీయూ రాష్ట్ర మహాసభలకు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని సీఐటీయూ నాయకులు కోరారు. రాష్ట్ర సీఐటీయూ కమిటి పిలుపు మేరకు అన్ని, గ్రామ పట్టణాల్లో జెండా ఆవిష్కరణ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. అందులో భాగంగా సోమవారం స్థానిక ఏపీ ట్రాన్సియూని యన్ స్టాండ్ నందు జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించామన్నారు. ఈ సందర్భంగా సీఐటీయూ మండల కార్యదర్శి బాబ్జాన్, సీపీఎం మండల కార్యదర్శి ఆటో పెద్దన్న మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపడతున్న కార్మిక వ్యతిరేక విధానాలకు, కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ఈ మహా సభల్లో చర్చించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీరామిరెడ్డి, ముస్తఫా, బండల వెంకటేష్, పోతులయ్య, నౌషాద్, అల్లాబకాష్ తదితరులు పాల్గొన్నారు.

## సమస్య పరిష్కరించిన సర్పంచ్



నల్లచెరువు, మేజర్ న్యూస్ : నల్లచెరువు మేజర్ పంచాయతీ పరిధిలోని పత్రావాండ్లపల్లి, చింతమా నుగుట్ట ప్రాంతాలు నీటి సమస్యను సర్పంచ్ పంచరత్నమ్మ పరిష్కరించారు. గత కొద్ది కాలంగా మోటర్లు మొరమత్తుకు గురై ప్రజలు నీటి సమస్యతో ఇబ్బందులు ఎదుర్కొనేవారు. నీటి సమస్యలు తెలుసుకున్న సర్పంచ్ పంచరత్నమ్మ వెంటనే స్పంది స్తూ ఇరు ప్రాంతాల్లో నూతన మోటర్లను ఏర్పాటు చేసి వారి సమస్యను పరిష్కరించారు. తమ సమస్యను తెలుసుకొని సమస్య పరిష్కరించిన సర్పంచ్ పంచరత్నమ్మకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

## డీఎస్పీని కలిసిన జివిహెచ్ పిఎస్ అధ్యక్షుడు



గాండ్లపెంట, మేజర్ న్యూస్: గిరిజన విద్యార్థి హక్కుల పోరాట సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు బి.రాంప్రసాద్ నాయక్ పులివెందుల డీఎస్పి మురళి నాయక్ నీ సోమవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళిత, గిరిజనుల పై దాడులను అరికట్టాలని మహిళలపై లైంగిక దాడులు, వేధింపులకు ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసును పకడ్బందీగా వర్తింప చేసే విధంగా చర్యలు తీసుకోవాలని, ప్రతినెల సివిల్ రైట్స్ పైన దళిత, గిరిజనులకు అవగాహన కల్పించేందుకు సదస్సులు ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా ఆయన కోరినట్లు తెలిపారు.

## ప్రభుత్వ వైద్యశాలలో పల్స్ పోలియోపై శిక్షణ కార్యక్రమం



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో డాక్టర్ ప్రియాంక, డాక్టర్ రిషికేశ్ ఆధ్వర్యంలో ముఖ్య అతిథులుగా ఎంపీపీ పెద్దన్న, జిల్లా టిడిపి కార్యదర్శి మల్లికార్జున, ఎంపీడీవో లక్ష్మీనారాయణ, డిప్యూటీ ఎంపీడీవో ఏకాంబరేశ్వరయ్య పాల్గొని కార్యక్రమం నిర్వహించారు. పల్స్ పోలియో శిక్షణ కార్యక్రమంలో భాగంగా ఐదు సంవత్సరాలలోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయడానికి ఆరోగ్య సిబ్బంది, ఆశ వర్కర్లు, అంగన్వాడి కార్యకర్తలకు, శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో లక్ష్యాలు, టీకాలు వేయాల్సిన విధానము, బూతుల నిర్వహణ, ఇంటింటికి వెళ్లి చుక్కలు వేయడం వంటి విషయాలపై అవగాహన కల్పించారు. డిసెంబర్ 21వ తేదీ నిర్వహించనున్న పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతం చేయడమే దీన్ని ప్రధాన ఉద్దేశం, బూత్ వద్ద టీకాలు వేయడం, మొదటిరోజు బూత్ వద్ద, తర్వాత రెండు మూడు రోజులు ఇంటింటికి వెళ్లి మిగిలిన పిల్లలకు చుక్కలు వేయడం, వ్యాక్సిన్ సరిగా నిల్వ చేయడం (కొన్ని సార్లు కిట్లు సరిగా ఇవ్వకపోవడం వల్ల సమస్యలు వస్తాయని హెచ్చరికలు) శిక్షణ కార్యక్రమంలో తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐసిడిసి సూపర్వైజర్ రమాదేవి, సూపర్వైజర్లు పద్మావతి, వెంకటరమణ, జాఫర్ నాగరత్న, సరోజమ్మ, ఏఎన్ఎంలు, అంగన్వాడి కార్యకర్తలు, ఆశ వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

## నూతన పోలీసు ఉద్యోగాలకు ఎంపికైన

# 78మంది అభ్యర్థులు

**ముగ్గురు గైర్హాజరు 75మందిని ట్రైనింగ్ కు తీసుకెళ్లిన డీఎస్పీ బృందం**

**పవిత్రమైన పోలీస్ ఉద్యోగం సాధించిన 75మందికి శుభాకాంక్షలు - డిఎస్పి రవిబాబు**

**డీఎస్పీ రవిబాబు, వారి బృందానికి కృతజ్ఞతలు తెలిపిన అభ్యర్థులు, వారి తల్లిదండ్రులు**



**కళ్యాణదుర్గం, మేజర్ న్యూస్ :** కళ్యాణదుర్గం డివిజనల్ పరిధిలోని దాదాపుగా 70మంది యువకులు నూతన పోలీసు ఉద్యోగాలకు అర్హులుగా సాధించారని కళ్యాణదుర్గం డిఎస్పి రవిబాబు తెలిపారు. 70మంది పోలీస్ ఉద్యోగానికి ఎన్నిక కాగా, అందులో ముగ్గురు ఉపాధ్యాయులుగా ఉద్యోగం చేస్తూ, పోలీసులకు సెలెక్ట్ అయ్యారు. 78మందిలో ముగ్గురు మాత్రమే గైర్హాజరు, మిగిలిన 75 మంది నూతన పోలీస్ అభ్యర్థులను, ఆరు బస్సుల్లో డిఎస్పి రవిబాబు బృందం ట్రైనింగ్ కు గుంటూరుకు, అభ్యర్థులతో పాటు వారి తల్లిదండ్రులను కూడా పంపించారు. ఈ సందర్భంగా డిఎస్పి రవిబాబు మాట్లాడుతూ డివిజన్ పరిధిలోని 78మంది పోలీస్ ఉద్యోగానికి అర్హత సాధించడం గర్వకారణమన్నారు. ఇందులో 75మందిని ఆరు బస్సులలో సిఐ, ఎస్సైల తో ఎస్పీ దగ్గరకు తీసుకెళ్ళమన్నారు. అనంతరం నూతన పోలీస్ అభ్యర్థులను గుంటూరుకు ట్రైనింగు పంపించామని పేర్కొన్నారు. డివిజనల్ పరిధిలోని మాలమూల గ్రామాల నుండి తల్లిదండ్రుల కల నెరవేర్చడానికి యువకులు 75 మంది పోలీస్ వృత్తిని ఎంచుకోవడం గర్వకారణం అన్నారు. పవిత్రమైన పోలీస్ ఉద్యోగం సాధించిన నూతన పోలీస్ అభ్యర్థులకు డీఎస్పీ రవి బాబు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం డీఎస్పీ బృందం అభ్యర్థులను దగ్గరుండి తరలించడంతో నూతన పోలీస్ అభ్యర్థులు, వారి తల్లిదండ్రులు డిఎస్పి రవిబాబుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ విషయాన్ని గమనించిన డివిజనల్ పరిధిలోని ప్రజలు శభాష్ పోలీస్, అంటూ ప్రశంసల జల్లులు కురిపించారు. ఈ కార్యక్రమంలో సీఐలు హరినాథ్, నీలకంఠేశ్వర, గణేష్, ఎస్సైలు లోకేష్, నాగేంద్ర కుమార్, నరేష్, ట్రైనింగ్ ఎస్సైలు పాల్గొన్నారు.

## ఎన్ ఎస్ ఎస్ విద్యార్థులను అభినందించిన విసి ఆచార్య హెచ్ సుదర్శన్ రావు



అనంతపురం విద్య మేజర్ న్యూస్: జవహర్ లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం అనంతపురం ఎస్కే కళాశాలలకు చెందిన విద్యార్థులు కలిసి హిమాచల్ ప్రదేశ్‌లో నిర్వహించిన పిరిడీ అడ్వెంచర్ క్యాంప్ విజయవంతంగా పూర్తయ్యింది. ఈ అడ్వెంచర్ క్యాంప్‌లో జేఎన్టీయూఏ ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు హరిత, శేషాద్రి, కార్తికేయ, పృధ్వి , భువన ప్రీతీ, ప్రగతి, ఎస్కేయూ ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు చంద్ర శేఖర్, లిఖిత్ కుమార్, అమృత సిరి మొత్తం 10 మంది విద్యార్థులు పాల్గొని, వివిధ సాహస కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని, తమ నైపుణ్యాలు, ధైర్యసాహసాలను ప్రదర్శించారు. విద్యార్థులతో పాటు కాంటింజెంట్ ఆఫీసర్ డా. జి. మమత క్యాంప్‌ను సమర్థవంతంగా పర్యవేక్షిస్తూ విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జేఎన్టీయూ అనంతపురం ఉపకులపతి ఆచార్య హెచ్. సుదర్శన్ రావు క్యాంప్‌లో పాల్గొన్న 10 మంది ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లను అభినందిస్తూ, ఇలాంటి అడ్వెంచర్ క్యాంపులు విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, ఆత్మవిశ్వాసం, శారీరక దృఢత్వాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. రాష్ట్ర, జాతీయ స్థాయిలో ఇలాంటి కార్యక్రమాల్లో విద్యార్థులు పాల్గొనడం సంస్థకు గర్వకారణమని పేర్కొన్నారు. విద్యార్థులు ఈ క్యాంప్ ద్వారా పొందిన అనుభవాలు వారి విద్యా జీవితం మాత్రమే కాకుండా వ్యక్తిగత అభివృద్ధికి కూడా ఎంతో ఉపయోగపడతాయని ఉపకులపతి తెలిపారు. 10 మంది ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు ను ఉపకులపతి ఆచార్య హెచ్. సుదర్శన రావు తో పాటు రిజిస్ట్రార్ ఆచార్య ఎస్. కృష్ణయ్య, ఉపకులపతి ఓఎస్డి ఆచార్య ఎన్. దేవన్న, ఎన్ ఎస్ ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్. శారద, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ జి.చిన్న పుల్లయ్య అబినంధించారు.

## తేజా కాలేజి విద్యార్థి నవనీత్ కు స్కూల్ గేమ్స్ లో రెండు బంగారు పతకాలు..




**అనంతపురం విద్య, మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 13 నుంచి 15 వరకు గుంటూరు జిల్లాలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి కత్తి సాము పోటీలు అండర్ 19 విభాగంలో తేజా జూనియర్ కాలేజి ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థి పతకమూరు నవనీత్ కు రెండు బంగారు పతకాలు సాధించినట్లు తేజా జూనియర్ కాలేజి డైరెక్టర్ తేజేశ్వర్ రెడ్డి తెలిపారు. నవనీత్ వ్యక్తిగత విభాగంలో ఉత్తమ ప్రతిభ కనబరిచి బంగారు పతకాన్ని సాధించి, ఆ తరువాత టీమ్ విభాగంలో కూడా బంగారు పతకం సాదించినట్లు ఆయన వెల్లడించారు. రెండు బంగారు పతకాలు సాధించిన విద్యార్థి నవనీత్ ను తేజేశ్వర్ రెడ్డి అభినందించారు. తేజ జూనియర్ కాలేజీ లో చదువుతో పాటు విద్యార్థుల మానసికొల్లాసం మీద కూడా ప్రత్యేక దృష్టి పెట్టి క్రీడల్లో కూడా రానిస్తున్న నవనీత్ లాంటి విద్యార్థులకు ఉచితంగా ఇంటర్ విద్య ను అందించినందుకు వారు సాధిస్తున్న విజయాలే యువత కు స్ఫూర్తి నింపుతున్నాయి. ఈ సందర్భంగా ఛైర్పర్సన్ ఉమా దేవి మాట్లాడుతూ.. ఒక వైపు చదువులో, మరో వైపు ఫెన్సింగ్ క్రీడలోనూ నవనీత్ ఉత్తమ ఫలితాలు సాధించడం విద్యార్థిలోకానికి స్ఫూర్తి దాయకమని పేర్కొన్నారు.రాష్ట్ర స్థాయిలో గెలుపొందిన నవనీత్ మణిపూర్ రాష్ట్రంలో జరిగే జాతీయ పోటీలకు ఎంపికయ్యారు. కార్యక్రమం లో అకాడమిక్ డైరెక్టర్స్ డాక్టర్ అనిల్ కుమార్, నేత్ర వాణి, సాయి చైతన్య మేడం, ప్రిన్సిపాల్ లు పెద్ది రెడ్డి, వాహిద్ ఖాన్, చీఫ్ అడ్వైజర్ లు శంకర్, ఆదర్శ లు పాల్గొని అభినందనలు తెలిపారు.

# భారీ బైక్ ర్యాలీకు తరలి వెళ్లిన వైసిపి నాయకులు

**మెడికల్ కళాశాలల వ్యతిరేకతకు కదం తొక్కిన**
**వైసిపిమాజీ ఎంపీ రంగయ్య ఆధ్వర్యంలో**
**భారీగా బైక్ ర్యాలీలో పాల్గొన్న వైసిపి నాయకులు**



**కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ :** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి, మాజీ ఎంపీ తలారి రంగయ్య ఆదేశాల మేరకు కళ్యాణదుర్గం పట్టణము నుండి అనంతపురంలో జరిగే భారీ బైక్ ర్యాలీకు వైసిపి నాయకులు పెద్ద సంఖ్యలో తరలివెళ్లారు. కూటమి ప్రభుత్వం మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను వ్యతిరేకించడానికి కళ్యాణదుర్గం నియోజకవర్గము నుండి వైసీపీ నాయకులు పెద్ద సంఖ్యలో తరలి వెళ్లారు. అనంతరం బైక్ ర్యాలీలో మాజీ ఎంపీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ చేయడం దుర్మార్గపు చర్య అని, మాజీ ఎంపీ తలారి రంగయ్య మండిపడ్డారు. ప్రభుత్వ నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. గత వైసిపి ప్రభుత్వంలో 17మెడికల్ కళాశాలలు ఏర్పాటు చేస్తే, ఉన్న మెడికల్ కళాశాలను ప్రైవేటీకరణ చేయడం దారుణం అన్నారు. కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రజలు స్వచ్ఛందంగా కోటి సంతకాలు సేకరణ కార్యక్రమానికి హాజరై సంతకాలు చేశారన్నారు. సేకరించిన సంతకాలను జిల్లా నుండి ప్రత్యేక వాహనాల ద్వారా తాడేపల్లి కేంద్రాల ఆయనకు తరలించామన్నారు. ఈ కార్యక్రమంలో గొల్ల సూర్యనారాయణ, పాల బండ్ల చంద్రశేఖర్ రెడ్డి, ఎమ్మెస్ హనుమంత రాయుడు, హనుమంతరాయుడు ఎర్రంపల్లి కృష్ణమూర్తి, సుధీర్, దొడగట్ట నారాయణ, బిక్కీ హరి, నీరుగంటి సురేష్, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్: 63011 07116

## ప్రేమ ఓటమి కాదు..

# కౌన్సిలింగ్ లోపమే!!

**18 ఏళ్లకే ఉరిలో ఊగిన మంజునాథ్!!**
**అనంతపురం రూరల్ పిల్లిగుండ కాలనీలో హృదయ విదారక ఘటన**

**అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్.** అనంతపురం రూరల్ పరిధిలో విషాదం చోటుచేసుకుంది. పిల్లిగుండ కాలనీలో నివాసం ఉంటున్న 18 సంవత్సరాల యువకుడు మంజునాథ్ ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ప్రేమ వ్యవహారంలో ఏర్పడిన మనస్థాపనతో క్షణికావేశంలో తీసుకున్న ఈ నిర్ణయం కుటుంబాన్ని, కాలనీని శోకసంద్రంలో ముంచింది. వివరాల్లోకి వెళ్తే , పిల్లిగుండ కాలనీకి చెందిన మంజునాథ్ ఒక యువతిని గాఢంగా ప్రేమించాడు. ఆమెతోనే జీవితాన్ని గడపాలన్న ఆలోచనతో ఉన్న మంజునాథ్ తన ప్రేమ విషయాన్ని తల్లిదండ్రులకు తెలియజేశాడు. తల్లిదండ్రులు ప్రేమను పూర్తిగా వ్యతిరేకించలేదు. అయితే ఇప్పుడే పెళ్లి వద్దు, చదువు పూర్తయ్యాక, జీవితంలో స్థిరపడిన తర్వాతే పెళ్లి చేస్తాం. మేమే దగ్గరుండి పెళ్లి చేస్తాం అంటూ నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. కానీ మంజునాథ్ మనసు ఆ మాటలను భరించలేకపోయింది. "ఆ అమ్మాయి లేకపోతే నేను ఉండలేను" అంటూ తీవ్ర మానసిక ఆవేదనకు గురై, క్షణికావేశంలో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు.

**కేసు నమోదు..** మృతుడి తల్లి ఫిర్యాదు మేరకు అనంతపురం రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఆత్మహత్యకు గల కారణాలపై విచారణ కొనసాగుతోంది.

**కాలనీలో విషాద వాతావరణం!..** ఇంటి ముందు రోదనలు, కాలనీలో నిశ్శబ్దం నెలకొంది. చిన్న వయసులోనే మంజునాథ్ మృతి చెందడం స్థానికులను కలిచివేసింది. "ఒక్క మాట, ఓదార్పు ఉంటే ఈ ప్రాణం నిలిచేది" అంటూ పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

18 ఏళ్ల వయసులో జీవితం ఆరంభ దశలో ఉండగానే, సరైన కౌన్సిలింగ్ లేక యువకుడు నిండు జీవితాన్ని బలిచేసుకోవడం

**సమాజానికి గట్టి హెచ్చరిక..** ప్రేమ విఫలమైతే జీవితం ముగియదు. మానసిక సమస్యలను పంచుకునే వేదికలు లేకపోవడమే ఇటువంటి విషాదాలకు కారణమవుతోంది. యువతకు మానసిక మద్దతు, కుటుంబ సంభాషణ, కౌన్సిలింగ్ అవసరం అన్న విషయాన్ని ఈ ఘటన మరోసారి గుర్తు చేస్తోంది.

**యువతా..** ఏ సమస్య వచ్చినా ఆత్మహత్య పరిష్కారం కాదు. మీ జీవితం మీకే కాదు.. మీ కుటుంబానికి, సమాజానికి అవసరం.మాట్లాడండి.. సహాయం తీసుకోండి.. జీవితం కొనసాగించండి.

# నీరుగంటి వీధిలో చైన్ స్నాచింగ్!!

**మూడు తులాల బంగారం లాక్కెళ్లిన గుర్తు తెలియని దుండగులు!!**

**అనంతపురం,క్రైమ్ మేజర్ న్యూస్ :** అనంతపురం నగరంలోని నీరుగంటి వీధిలో నిన్నటి దినం, సాయంత్రం చోటు చేసుకున్న చైన్ స్నాచింగ్ ఘటన ,, నీరుగంటి వీధిలో నివాసముంటున్న శ్రావణి నిన్న మధ్యాహ్నం మూడు గంటల ప్రాంతంలో విద్యానికేతన్ స్కూల్ సమీపంలోని జిరాక్స్ సెంటర్‌కు వెళ్లి తిరిగి వస్తుండగా, గుర్తు తెలియని వ్యక్తులు ఆమె మెడలో ఉన్న సుమారు మూడు తులాల బంగారు గొలుసును లాక్కొని పరారయ్యారు. ఈ ఘటనతో శ్రావణి తీవ్ర భయాందోళనకు గురయ్యారు. వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, పోలీసులు కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించారు. ఘటన జరిగిన ప్రాంతంలో ఉన్న సీసీ కెమెరాల ఫుటేజీని పరిశీలిస్తున్నట్లు సమాచారం. ఈ ఘటనపై శ్రావణి భర్త ఫణి స్పందిస్తూ, తాము ఎంతో కష్టపడి సమకూర్చుకున్న మూడు తులాల బంగారం పోవడం తమ కుటుంబాన్ని తీవ్ర వేదనకు గురిచేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఫణి ప్రస్తుతం కోచింగ్ సెంటర్‌లో విధులు నిర్వహిస్తున్నారు. నగరంలో వరుసగా జరుగుతున్న చైన్ స్నాచింగ్ ఘటనలతో మహిళలు భయభ్రాంతులకు గురవుతున్నారు. ముఖ్యంగా పగటి పూటే రద్దీ ప్రాంతాల్లో ఈ తరహా నేరాలు జరగడం ఆందోళన కలిగిస్తోంది. స్థానిక పోలీసులు పూర్తిస్థాయిలో విచారణ చేపట్టినట్లు వెల్లడించగా, నిందితులను త్వరలోనే పట్టుకుంటామని భరోసా ఇస్తున్నారు.

# నిరుపేదల ఆకలి తీర్చడం కోసమే అన్నదాన కార్యక్రమం



**పుట్లూరు,మేజర్ న్యూస్ :** పుట్లూరు మండలంలోని శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి గుడి వద్ద దాతల సహాయంతో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. తహ శీల్దార్ కార్యాలయం సమీపంలోని శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి గుడి వద్ద 113 వ సోమవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు దాతలు తెలియజేశారు.అన్ని దానాలకన్న అన్నదానం చాలా గొప్పదని వారు తెలియజేశారు.పురాతనమైన గుడి అభివృద్ధి పనులు కూడా చేపడుతున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజేపి పార్టీ అసెంబ్లీ కో కన్వీనర్ కుందు శ్రీనివాసుల రెడ్డి,దాతలు ఆర్ . ఓబులేసు,మూల వెంకటసుబ్బయ్య,పామిరెడ్డి శేషా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జూదరులని అరెస్ట్ చేసిన పోలీసులు



**నార్పల మేజర్ న్యూస్ :** మండలంలోని బొందలవాడ గ్రామ సమీపంలో సోమవారం ఎస్ఐ సాగర్ ఆధ్వర్యంలో పేకాట స్థావరం పై దాడులు నిర్వహించారు.. ఈ దాడులలో పేకాట ఆడుతున్న ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని.. లక్ష 31వేల 670 రూపాయలు నగదును స్వాధీనం చేసుకున్నట్లు.. ఎస్ఐ సాగర్ తెలిపారు.. మరి కొందరు పేకాట రాయుళ్లు పరారయ్యారని తెలిసింది.. మట్కా పేకాట లాంటి జూదాలు ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని ఎస్ఐ సాగర్ తెలిపారు.

# సిబిఎన్ రక్ష ఫుడ్ వేర్ పెట్టెలను అందజేసిన లీడ్ క్యాప్ చైర్మన్



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** రాష్ట్రం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలు మేరకు విజయవాడలోని లిప్ క్యాప్ కార్యాలయంలో చెప్పులు కుట్టుకునే చర్మం కారులకు సిబిఎన్ రక్ష ఫుడ్ వేర్ షాపు పెట్టెలను లిట్ క్యాప్ చైర్మన్ పిల్లి మాణిక్యరావు, లిప్ క్యాప్ రాయలసీమ డైరెక్టర్ పిసి కదిరయ్య సమక్షంలో బాధితులకు సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎస్సీల సంక్షేమానికి కృషి చేస్తుందని, ప్రభుత్వం అందజేసిన పెట్టెలను చర్మకారులు సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చెందాలని తెలియజేశారు.

# సమస్యల పరిష్కారానికే ప్రజాదర్బార్

## ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు

**రాయదుర్గం, మేజర్ న్యూస్ :** ప్రజల సమస్యలను పరిష్కరించడం కోసమే ప్రభుత్వం “ ప్రజాదర్బార్ “ కార్యక్రమాన్ని రూపొందించిందని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం ఆయన ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలు ఇచ్చిన అర్జీలను స్వీకరించారు. ప్రజలు ఇచ్చిన ప్రతి అర్జీని ఆన్లైన్ చేసి, ఆ సమస్యలను ఆయా శాఖల అధికారుల ద్వారా పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామన్నారు. సమస్యల పరిష్కారం కోసం అధికారులు తీసుకుంటున్న చర్యలపై తాను కూడా పర్యవేక్షిస్తానని ఆయన తెలిపారు నియోజకవర్గంలో ఇప్పటివరకు నిర్వహించిన ప్రజాదర్బార్ లలో మొత్తం 332 అర్జీలు స్వీకరించగా, అందులో 141 పిర్యాదులను పరిష్కరించినట్లు వెల్లడించారు. మరో 189 పిర్యాదులు వివిధ స్థాయిలో పరిశీలిస్తున్నట్లు తెలిపారు. ఇందులో ఎక్కువగా 194 అర్జీలు రెవెన్యూ శాఖకు సంబంధించినవే ఉన్నాయన్నారు. ఎక్కువగా కుటుంబసభ్యుల మధ్య ఆస్తి భాగ పరిష్కారాలు, కొత్త పట్టాదారు పాసుపుస్తకాల మంజూరు, సాగుహక్కు పట్టా, సర్వే హద్దులు గుర్తించడం తదితర అంశాలకు సంబందించినవే అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం వీటి పరిష్కారానికి కృషి చేస్తుందన్నారు. కాగా మండలంలోని వేపరాల గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మంజూరైందని, పాఠశాల భవన నిర్మాణం కోసం స్థలం కేటాయించేందుకు చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు ఎమ్మెల్యేకు అర్జీ ఇచ్చారు. అలాగే గత 60



సంవత్సరాలుగా తమ సమస్యలను ఎవరూ పట్టించుకోవడం లేదని, సంచార జీవనం సాగిస్తున్న మాకు స్థిర నివాసాలు లేక ఇబ్బందులు పడుతున్నామని, ఇంటి స్థలాలతో పాటు కుల ధృవీకరణ పత్రాలు ఇచ్చి ఆదుకోవాలని బేడ (బుడగ) జంగమ ప్రజలు బుర్రకథ రూపంలో ఆవేదన వ్యక్తం చేసిన, అనంతరం బుడగజంగమ తాలూకా అధ్యక్షులు నాగయ్య ఆధ్వర్యంలో అర్జీ ఇచ్చారు. ఇందుకు స్పందించిన ఎమ్మెల్యే కాలవ సంబంధిత అధికారులను పిలిచి సమస్యపై చర్చించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కుల ధృవీకరణ పత్రాలు, నివాస హక్కులు, సంక్షేమ పథకాల అర్హత వంటి అంశాలపై న్యాయం చేసే దిశగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రజాదర్బార్ కార్యక్రమంలో డీఎల్డీఓ శ్రీనివాస్ రావు, ఎంపీడీఓ కొండన్న, తహసీల్దార్ నాగరాజు తో పాటు వివిధ శాఖల అధికారులు టీడీపీ మండల కన్వీర్ హనుమంతు, నాయకులు రామస్వామి, విజయ్ కుమార్(అప్పాజి), లచ్చన్న , డా. రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఎర్ర వంకను ఆక్రమించింది ఎవరో నిరూపించాలి...

**- పెద్దారెడ్డి సమాధానం చెప్పాల్సిందే అంటూ నిరాహార దీక్ష కు సిద్ధమయ్యారు**

**- మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి**



**తాడిపత్రి, మేజర్ న్యూస్:** ఎర్ర వంకను ఆక్రమించింది ఎవరో నిరూపించాలని మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి అన్నారు. వైఎస్ఆర్సిపి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ఎర్ర వంక ఆక్రమించారని జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. పెద్దారెడ్డి చేసిన ఫిర్యాదును మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి సోమవారం ఖండించారు. ఈ సందర్భంగా ఆయన టీటీడీ కళ్యాణ మండపం వద్ద నుండి ఎల్లనూరు రోడ్డు మీదుగా వెళ్లిన ఎర్ర వంకను మీడియా మిత్రులతో కలసి వివరిస్తూ క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగాజేసీ మాట్లాడుతూ.... గత పది సంవత్సరాల క్రితం ఏడు మీటర్ల రహదారి ఏర్పాటు కోసం స్థలం రైతులతో ఒప్పించి పంచాయితీ కి ఉచితంగా ఇవ్వడం జరిగిందన్నారు. అయితే పంచాయతీరాజ్ శాఖ వద్ద డబ్బులు లేకపోవడంతో ఆర్ అండ్ బి కి అప్పజెప్పడం జరిగిందన్నారు. రైతుల భూమిలో ప్లాట్లు వేయు సమయంలో 20 మీటర్ల రోడ్డుకు వదలడం జరిగిందన్నారు. రెవెన్యూ అధికారులతో సర్వే చేయిస్తే ఎవరు ఆక్రమించారో తెలుస్తుందని అన్నారు. ఎర్ర వంకను వైఎస్ఆర్సిపి నాయకులు ఆక్రమించి నిర్మాణాలు చేపడితే పెద్దారెడ్డి ఫిర్యాదు చేస్తాడా.. చేసిన ఆరోపణలను నిరూపించాలని కౌన్సిలర్లు మీడియా ముఖంగా కోరడం జరిగిందన్నారు. అయితే పెద్దారెడ్డి నుంచి ఎటువంటి సమాధానం లేదన్నారు. ఎటువంటి స్పందన లేకపోవడంతో మా కౌన్సిలర్లు అంతా కలిసి మంగళవారం ఉదయం ఎమ్మార్వో కార్యాలయం వద్దకు చేరుకొని ఎమ్మార్వో కు వినతి పత్రం అందజేస్తామని తెలిపారు. అలాగే పెద్దారెడ్డి తండ్రి రామిరెడ్డి విగ్రహానికి వినతి పత్రం సమాధానం చెప్పేంతవరకు విగ్రహం ఎదుటి నిరాహార దీక్ష చేపడతామని ఆయన తెలిపారు. ఆక్రమణలో నిరూపిస్తే కూల్చడానికి సిద్ధంగా ఉన్నానని జేసీ అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




# కురుక్షేత్ర అల్ ఇండియా ఓపెన్ చెస్ టోర్నమెంట్..

**ప్రథమ స్థానం పొందిన రాఘవేంద్ర కళాశాల విద్యార్థి భరత్ భూషణ్**

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** నెల్లూరు నగరం లోని కొండయ్య పాలెం లో జరిగిన కురుక్షేత్రం చెస్ టోర్నమెంట్ పోటీలు ఘనంగా జరిగాయి. ఇందులో దాదాపు 240 క్రీడాకారులు పాల్గొన్నారు. అనంతపురం పట్టణానికి చెందిన భరత్ భూషణ్ ప్రథమ స్థానం కైవసం చేసుకున్నాడు. నగదుతో పాటు ట్రోఫీని అందుకున్నాడు. చీఫ్ కోచ్ ఖాన్ మాట్లాడుతూ.. భరత్ భూషణ్ కు మంచి భవిష్యత్తు ఉందని కొనియాడారు. భరత్ భూషణ్ మంచి ప్రావీణ్యం చూపి అందరి ప్రశంసలు పొందడానికి చీఫ్ ఒరేబిట్ గోపినాథ్ చెప్పారు రాఘవేంద్ర డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్. సలీంబాషా భరత్ భూషణ్ ను అభినం దించారు. ం



# రుద్రం పేట ఉన్నత పాఠశాలకు తాగునీటి పంపు సెట్ విరాళం

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** రుద్రం పేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కు 30 వేలు విలువ చేసే తాగునీటి పంపు సెట్ ను రుద్రం పేట వాసి భక్తవస్తల నాయుడు ప్రధానోపాధ్యాయుల ద్వారా వితరణ చేసి పిల్లల సంక్షేమ కోసం కృషి చేశారు. పాఠశాలప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు, పిల్లల తల్లి తండ్రులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో దాత భక్త వస్తల నాయుడు ,ప్రధానోపాధ్యాయురా లు సుమంగళి, బోయపాటి బాలప్ప, చెరుకూరి సుధాకర్ , ఉపాధ్యాయులు శశికళ, నీలూరు రమణా రెడ్డి, గురివిరెడ్డి, రవీంద్ర రెడ్డి,వేణు ,తిప్పయ్య, నాయుడు , గోపాల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోకపోతే ఉద్యమాలు చేస్తాం

**-సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి రమేష్**

రాప్తాడు మేజర్ న్యూస్ : పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోకపోతే, రైతుల పండించిన పట్టిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించకపోతే ఉద్యమాలు తీవ్రతరం చేస్తామని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి రమేష్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని స్థానికతాసిల్దార్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో సిపిఐ నాయకులు రమేష్ రవీంద్ర ఆధ్వర్యంలో రైతుల సమస్యలు పరిష్కరించాలని తాసిల్దార్ విజయ్ కుమార్ కి వినతి పత్రాన్ని అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొక్కజొన్న పత్తి పంటలకు మద్దతు ధరలను అదనంగా రాష్ట్ర ప్రభుత్వం బోనస్ కల్పి కొనుగోలు చేయాలి, భూమిలేని కౌలు రైతులందరికీ అన్నదాత సుఖీభవ పథకంతో పాటు బ్యాంకు రుణాలు వ్యవసాయ ఉద్యాన తదితరుల అన్ని రకాల పథకాల అమలు చేయాలని మార్కెట్లో ధరలు పడిపోయి



నష్టపోయిన అరటి నిమ్మ బత్తాయి రైతులను ఆదుకోవాలి కేంద్ర ప్రభుత్వం ఒక పర్యాయము వ్యవసాయ రుణాలన్నిటిని మాఫీ చేసి రైతులను కౌలు రైతులను ఆదుకోవాలి , వ్యవసాయ అప్పులు బాధలతో ఆత్మహత్య చేసుకున్న ప్రతి రైతు కౌలు రైతు కుటుంబాలకు 10 లక్షలు ఎక్స్గ్రేషియా చెల్లించాలి రైతు వ్యతిరేక విద్యుత్ బిల్లు సీడ్ బిల్లును వెంటనే ఉపసంహరించుకోవాలి రబీ పంట కాలంలో సాగుచేసిన పంటలు అన్నిటికీ ఉచిత పంటలు బీమా పథకం అమలు చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## అఖండ-2 సినిమా చూసిన పరిటాల కుటుంబం

**- సినిమాను వీక్షించిన పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్**

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : అఖండ-2 సినిమాలో బాలకృష్ణ నటన చాలా అద్భుతంగా ఉందని, ఇది సినీ చరిత్రలోనే ఒక మైలురాయిగా నిలిచిపోతుందని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. సోమవారం సాయంత్రం కుటుంబ సభ్యులతో కలిసి వారు అఖండ-2 సినిమా వీక్షించారు. అనంతపురం నగరంలోని శాంతి థియేటర్లో ఈ సినిమాని చూశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత, శ్రీరామ్ మాట్లాడుతూ అభిమానుల అంచనాలకు మించి ఈ సినిమాను దర్శకుడు బోయపాటి తీశారన్నారు. అఖండ-1 కంటే ఇది భారీ విజయం సాధిస్తుందన్నారు. ఇందులో బాలకృష్ణ నట ఉగ్రరూపం ఎలా ఉంటుందో చూపించారన్నారు. సనాతన ధర్మాన్ని పరిరక్షించుకోవాల్సిన ఆవశ్యకతను కూడా ఈ సినిమాలో చాలా అద్భుతంగా చూపించారన్నారు. కుటుంబ సభ్యులతో కలిసి సినిమా చూడటం చాలా ఆనందంగా ఉందని తెలిపారు. ఇలాంటి నటన ఒక బాలకృష్ణకు మాత్రమే సొంతమని సునీత, శ్రీరామ్ అన్నారు.



## విభిన్న ప్రతిభావంతులకు తోడ్పాటుగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ

**వైసిపి సీనియర్ నాయకులు కరణం భీమిరెడ్డి**

విడపనకల్, మేజర్ న్యూస్ : విభిన్న ప్రతిభావంతుల అభివృద్ధికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అన్ని విధాల తోడ్పాటు అందిస్తుందని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కరణం భీమిరెడ్డి తెలిపారు. సోమవారం మండల కేంద్రం మయూరి దివ్యాంగుల సంఘం ఆధ్వర్యంలో విభిన్న ప్రతిభావంతుల దినోత్సవాన్ని నిర్వహించగా వైసీపీ నాయకులు కరణం భీమిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కరణం భీమిరెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గ సమన్వయకర్త మాజీ ఎమ్మెల్యే వై విశ్వేశ్వర్ రెడ్డి, విడపనకల్ ఎంపీపీ కరణం పుష్పావతి భీమిరెడ్డి సహకారంతో వికలాంగుల భవనం ఏర్పాటుకు ఐదు సెంట్ల స్థలం కేటాయించినట్లు గుర్తు చేశారు. భవనం నిర్మాణ పనులకు తమ వంతు ఆర్థిక చేయూత అందించినట్లు తెలిపారు. విభిన్న ప్రతిభావంతుల అభివృద్ధికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు చెన్నారాయుడు, గడేకల్ సర్పంచ్ ఉమాశంకర్, యువజన విభాగం అధ్యక్షుడు అశోక్ కుమార్ రెడ్డి, దివ్యాంగుల సంఘం అధ్యక్షుడు శ్రీనివాసులు, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.



## ఎర్రగుడి గ్రామంలో కళ్యాణదుర్గం డివిజన్ సెమీఫైనల్ క్రికెట్ పోటీలు

బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని ఎర్రగుడి క్రీడా మైదానం నందు కళ్యాణదుర్గం డివిజన్ పురుషుల క్రికెట్ సెమీఫైనల్స్ మ్యాచులు జరిగాయి. ఈ సెమీఫైనల్ మ్యాచ్ ను ఎంపీపీ పెద్దన్న, టిడిపి జిల్లా కార్యదర్శి మల్లికార్జున, సన్రైజ్ స్కూల్ కరెస్పాండెంట్ మారన్న, హెచ్ఎం శంకరన్న ఇరు జట్ల క్రీడాకారులను పరిచయం చేసుకొని మాట్లాడుతూ క్రీడా స్ఫూర్తితో ఇరు జట్లు గెలుపోటములను సమానంగా తీసుకొని స్నేహపూర్వకంగా మెలగాలని తెలియజేశారు. మొదటి సెమీఫైనల్ మ్యాచ్ రాయదుర్గం మండలం మరియు కనేకల్ మండలం మధ్య జరిగిన పోటీలో కనేకల్ మండలం 63 పరుగుల తేడాతో విజయం సాధించింది. రెండవ సెమీఫైనల్స్ మ్యాచ్ బ్రహ్మసముద్రం మండలం మరియు కుందుర్పి మండలాల మధ్య జరిగిన పోటీలో బ్రహ్మసముద్రం మండలం 44 పరుగులతో విజయం సాధించింది. రేపు కనేకల్ మండలం బ్రహ్మసముద్రం మండలం మధ్య ఫైనల్స్ పోటి ఎర్రగుడి గ్రామంలో జరుగును. సెమీఫైనల్ పోటీలకు క్రీడాకారులకు సన్ రైజర్ కరెస్పాండెంట్ మారెన్న స్నాక్స్ ను అందజేశారు. ఈ కార్యక్రమంలో పిడీలు గోపాల్ రెడ్డి, కళ్యాణదుర్గం డివిజనల్ కోఆర్డినేటర్ కోటప్ప, గంగాధర్, సిద్దన్న తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పొట్టి శ్రీరాములు వర్ధంతి



కనేకల్, మేజర్ న్యూస్ : ఆంధ్ర రాష్ట్ర అవతరణకు తన ప్రాణాలను అర్పించిన అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతిని కనేకల్ మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పొట్టి శ్రీరాములు చిత్రపటానికి అధికారులు, సిబ్బంది పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఎంపీడీవో విజయసింహ మాట్లాడుతూ అమరజీవి పొట్టి శ్రీరాములు ఆంధ్ర ప్రజల కోసం చేసిన ఆమరణ నిరాహార దీక్ష దేశ చరిత్రలో చిరస్మరణీయమని, ఆయన త్యాగ ఫలితంగానే ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం ఆవిర్భవించిందని అన్నారు. పొట్టి శ్రీరాములు ఆశయాలను యువత స్ఫూర్తిగా తీసుకుని సమాజాభివృద్ధికి పాటుపడాలనారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విజయసింహారెడ్డి కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ధర్మవరం మారుతి నగర్ ప్రభుత్వ స్థల కబ్జాపై ఆర్డీవోకి వినతిపత్రం

**తక్షణ చర్యలు తీసుకోవాలని ఏపీ ఎమ్మార్పీఎస్, బీఎస్పీ డిమాండ్**

ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : పట్టణంలోని మారుతి నగర్లో ప్రజల సామూహిక అవసరాల కోసం రిజర్వ్ చేయబడిన ప్రభుత్వ స్థలాన్ని లక్ష్మీపతి అనే వ్యక్తి అక్రమంగా ఆక్రమించిన విషయంపై ఏపీ ఎమ్మార్పీఎస్ కేశగాళ్ల వెంకటేష్ ఆధ్వర్యంలో బహుజన సమాజ్ పార్టీ ధర్మవరం ఇంచార్జి సాకే వినయ్ కుమార్ మద్దతుతో ధర్మవరం ఆర్డీవో కార్యాలయములో ఆర్డిఓ మహేష్ కు వినతిపత్రం సమర్పించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ మారుతి నగర్ కాలనీవాసులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ప్రజల కోసం కేటాయించిన స్థలాన్ని ఒక వ్యక్తి స్వంత ఆస్తిగా వాడుకోవడం అన్యాయమని నాయకులు ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఎలాంటి హక్కులు లేకుండా సంవత్సరాలుగా ఆక్రమణ కొనసాగుతున్నా ఎందుకు చర్యలు తీసుకోలేదని ఆర్డీవో ను నిలదీశారు. వెంటనే లక్ష్మీపతిపై చర్యలు తీసుకొని



ఆక్రమించిన స్థలాన్ని స్వాధీనం చేసుకొని కబ్జా తొలగించాలని డిమాండ్ చేశారు. దీనిపై ఆర్డీవో సానుకూలంగా స్పందించి, సంబంధిత రికార్డులను పరిశీలించి, అక్రమంగా ఆక్రమించబడినట్లయితే చట్టప్రకారం తక్షణ చర్యలు తీసుకొని తొలగిస్తామని, ప్రజలకు న్యాయం జరిగేలా పూర్తి స్థాయిలో విచారణ చేపడతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఎమ్మార్పీఎస్ నాయకులు కేసుగాల వెంకటేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తుంపర్తి పరమేష్, బహుజన సమాజ్ పార్టీ నాయకులు సాకే వినయ్ కుమార్, మారుతి నగర్, ఎస్సీ కాలనీ వాసులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎస్టీయూ రాష్ట్ర కార్యవర్గంలో తనకల్లు మండలానికి ప్రాతినిధ్యం




తనకల్లు, మేజర్ న్యూస్ : ఎస్టీయూ 79వ వార్షిక కౌన్సిల్ సమావేశం కడపలో జరిగిన సమావేశంలో సంఘ రాష్ట్ర కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఇందులో తనకల్లు మండలం లోని బొంతలపల్లి ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్న వెంకటేశ్వర్లు రాష్ట్ర ఆర్థిక కమిటీ సభ్యులుగా ఎంపిక కావడం విశేషం. దీంతో తనకల్లు మండలానికి రాష్ట్రస్థాయిలో ప్రాతినిధ్యం లభించినట్లు ఉపాధ్యాయ వర్గాలు హర్షం వ్యక్తం చేశాయి. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన వెంకటేశ్వర్లు మాట్లాడుతూ 78 ఏళ్లుగా ఉపాధ్యా యుల ఉద్యోగ సమస్యల పరిష్కా రానికి అలుపెరగని పోరాటం చేస్తున్న ఎస్టీయూ రాష్ట్ర కార్యవర్గంలో తమకు అవకాశం కల్పించిన రాష్ట్ర, జిల్లా నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం, సంఘ అభివృద్ధి కోసం అకుంఠిత దీక్షతో అహర్నిశలు శ్రమిస్తామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గజ్జల హరిప్రసాద్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక్, రాష్ట్ర కౌన్సిలర్లు జవహర్, దొడ్డం రవీంద్రనాథ్, సుధాకర్, ఎస్టీయూ నాయకులు లక్ష్మీ ప్రసాద్, ఆంజనే యులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం రైతులకు సబ్సిడీతో బిందు సేద్యం పరికరాలు పంపిణీ

కంబదూరు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని 2025-2026 సంవత్సరంలో బిందు సేద్య పరికరాలు ప్రభుత్వం ద్వారా అందించిన రైతుల పొలాలను ఏపీఎంఐపి ఆంధ్రప్రదేశ్ మైక్రో ఇరిగేషన్, ఎంఐఏఓ మల్లేష్, కంబదూరు మండలంలోని ఐపార్స్ పల్లి గ్రామంలో రైతుల పొలాల్ని పరిశీలించారు. అందులో భాగంగా రసాయనిక ఎరువులు వాడుక విధానం మరియు బిందు సేద్యపు పరికరాల సద్వినియోగం ఏ విధంగా చేసుకోవాలని రైతులకు వివరించారు. అదేవిధంగా ఏపిఎంఐపి సబ్సిడీ పథకాల వివరములు ఎస్సీ, ఎస్టీ, రైతులకు నూరు శాతం రాయితీతో డ్రిప్ మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా మిగిలిన అందరి రైతులకు 10ఎకరాల



పొలం ఉన్న రైతులకు 90% సబ్సిడీతో ప్రభుత్వం డ్రిప్ మంజూరు చేస్తుందని తెలిపారు. మరియు 10 ఎకరాల పైన ఉన్న రైతులకు 50% సబ్సిడీతో ప్రభుత్వం డ్రిప్ మంజూరు చేస్తుందని తెలిపారు. అదేవిధంగా స్పింక్లర్స్ పైపులు అన్ని తరగతుల వారికి కూడా 50% సబ్సిడీతో ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. 1యూనిట్ కి స్పింక్లర్స్ 41 పైపులు 9 గన్నులకు గాను 19,200 రూపాయలు చెల్లించవలసి ఉంటుందని తెలిపారు. 31పైపులు 5 గన్నులకు 13,000రూపాయలు చెల్లించవలసి ఉంటుందని తెలిపారు.

## చౌకధాన్యపు డిపో డీలర్ మృతి

### టిడిపి నాయకులు నివాళులు



**నల్లమాడ, మేజర్ న్యూస్ :** నల్లమాడ మండలం మసకవంకపల్లి గ్రామానికి చౌక ధాన్య డిపో డీలర్ తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకుడు కాల సముద్రం సిద్ధప్ప(70 ) అనారోగ్యంతో చికిత్స ల పొందుతూ సోమ వారం మృతిచెందారు. కాలసముద్రం సిద్ధప్ప తెలుగుదేశం పార్టీ అభివృద్ధి కోసం పార్టీ ఆవిర్భావం నుంచి కార్యకర్తగా పార్టీలో అనేక సేవలు అందించి తెలుగుదేశం పార్టీలో వివిధ రకాల పదవులు పొంది మస్కవంకపల్లి గ్రామంలో మండలం లో పాత డీలర్లలో నేటి వరకు కొనసాగడం జరుగుతుంది. ప్రస్తుతం డిపో డీలర్ గా కొనసాగుతూ పార్టీకి ఎనలేని కృషి చేశారని, నాయకులు పేర్కొంటున్నారు. గతంలో తెలుగుదేశం పార్టీ తరపున నల్లమాడ డీలర్లు సంఘం అధ్యక్షుడిగా, కొనసాగారు. ఆయన మృతి పట్ల పలువురు దేశం నాయకులు పుట్టపర్తి నియోజకవర్గజిల్లా ప్రధాన కార్యదర్శి సామకోటి ఆదినారాయణ డాక్టర్ బుట్టి నాగభూషణ్ నాయుడు, తదితరులు మస్కవంకపల్లి గ్రామానికి వెళ్లి భౌతిక యాన్ని సందర్శించి పూలమాల వేసి ఇవాళ నేర్పించారు. డీలర్ సిద్ధప్ప మూర్తి తో తెలుగుదేశం పార్టీకి లోటు తీరనదని ఆయన ఆత్మకు శాంతి కలగాలని ఆ భగవంతుని కోరుకుంటున్నాను వారు తెలిపారు.కార్యక్రమంలో, రిటైర్డ్ ఏఎస్ఐ మాదారపు నారాయణస్వామి, బివిరమణ, డి. శ్రీరాములు, రామచంద్ర, అరవింద్ బాబు, పల్లపు ప్రసాద్ బాబు, కొండ్రెడ్డి బయా రెడ్డి, కే రామచంద్ర, లక్ష్మీపతి, వి.ఈశ్వరయ్య, ఎం.రవి కుమార్, డీలర్లు రామప్ప, కిష్టప్ప, తెలుగుదేశం నాయకులు సహచర డీలర్లు అభిమానులు పాల్గొన్నారు.

## ఎస్ టి యు రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా రామాంజులు యాదవ్




**గాండ్లపెంట, మేజర్ న్యూస్:** ఎస్టియు 79 వ వార్షిక కౌన్సిల్ సమావేశం సోమవారం కడపలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కౌన్సిల్ సమావేశంలో రాష్ట్ర కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. శ్రీ సత్యసాయి జిల్లా పాలసముద్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామాంజులు యాదవ్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా , తనకల్లు మండలం బొంతలపల్లి ప్రాథమిక పాఠశాలలో సెకండరీ గ్రేడ్ టీచర్ గా పని చేయుచున్న వెంకటేశ్వర్లు రాష్ట్ర ఆర్థిక కమిటీ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని వారు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 78 సంవత్సరాలుగా ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యలపై అలుపెరుగని పోరాటం చేస్తున్న ఉపాధ్యాయ ఉద్యమ సంఘం, రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర కార్యవర్గంలో చోటు కల్పించిన రాష్ట్ర, జిల్లా నాయకత్వానికి ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం, సంఘం అభివృద్ధి కోసం అకుంఠిత దీక్షతో అహర్నిశలు శ్రమిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గజ్జల హరిప్రసాద్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక్, రాష్ట్ర కౌన్సిలర్లు జవహర్, దొడ్డం రవీంద్రనాథ్, సుధాకర్ ఎస్ టి యు నాయకులు లక్ష్మీ ప్రసాద్,ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా మైనార్టీ మోర్చా అధ్యక్షుడు దస్తగిరి ని సన్మానించిన బిజెపి నాయకులు



**నల్లమాడ, మేజర్ న్యూస్:** మండలంలోని తిప్పయ్య గారిపల్లి గ్రామానికి చెందిన దస్తగిరి సాబ్ ను సోమవారం ఆయన స్వగృహమునందు బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు తలుపుల గంగాధర అధ్వర్యంలో దుశ్శాలవులతో సన్మా నించి అభినందించినట్లు ఆయన తెలిపారు. మైనార్టీ మోర్చాను బలోపేతం చేయడానికి కృషి చేయాలని పార్టీ అభివృద్ధికి నిరంతరం కృషి చేయాలని ఆయన ఆకాంక్షించారు. అదేవిధంగా మైనార్టీ వర్గాల సమస్యల పైన పోరాడాలని సూచించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ కార్యదర్శి అశోక్ కుమార్, కదిరి రూరల్ ప్రధాన కార్యదర్శి రమణ, భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

### శ్రీకృష్ణదేవరాయ వ్యవసాయ కళాశాల విద్యార్థుల

## ఆధ్వర్యంలో రైతు సదస్సు



**చెన్నై కొత్తపల్లి:( మేజర్ న్యూస్) :** రాయలసీమ వ్యవసాయ విద్యార్థులను గ్రామాలకు అనుసంధానించే కృషిలో భాగంగా, శ్రీకృష్ణదేవరాయ వ్యవసాయ కళాశాల, ఆలమూరు విద్యార్థులు వెంకటంపల్లి గ్రామంలో రైతు సదస్సును విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు, ప్రస్తుత పంటల సాగులో తీసుకోవాల్సిన మెళకువలపై విద్యార్థులు, నిపుణులు దిశానిర్దేశం చేశారు. ఈ రైతు సదస్సులో వ్యవసాయ, ఉద్యాన పంటల నిపుణులు పాల్గొని రైతులను ఉద్దేశించి ప్రసంగించారు. ప్రస్తుత సీజన్‌లో పండించే పంటలకు సంబంధించి తీసుకోవాల్సిన ముఖ్యమైన జాగ్రత్తలు వివరించారు. ముఖ్యంగా మామిడి, చీనీ, టమాటా, గోరుచిక్కుడు వంటి ప్రధాన ఉద్యాన పంటలలో పురుగుల యాజమాన్యం మరియు పోషక యాజమాన్యంపై ప్రత్యేకంగా అవగాహన కల్పించారు. మిట్ట వ్యవసాయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, భూసార పరీక్ష యొక్క ప్రాముఖ్యత, ఎరువుల సమర్థవంతమైన యాజమాన్యం, మరియు అనుకూలమైన పంటల ఎంపిక గురించి తెలియజేశారు. వేరుశనగ రకాలను పరిచయం చేస్తూ, ముఖ్యంగా కదిరి-6, విశిష్ట, లేపాక్షి వంటి రకాలను సాగు చేసుకోవాలని రైతులకు సూచించారు. వ్యవసాయ శాఖ ద్వారా రైతులకు అందుతున్న ముఖ్యమైన ప్రభుత్వ పథకాల గురించి, వాటి ప్రయోజనాలను ఎలా పొందవచ్చో వివరించడం జరిగింది. హాజరైన నిపుణులు ఈ సదస్సులో అసోసియేట్ డాక్టర్ బి. రవీంద్రనాథ్ రెడ్డి, డాక్టర్ రామకృష్ణ (ప్రొఫెసర్, ఉద్యాన పంటలు), సుకన్య (అసిస్టెంట్ ప్రొఫెసర్, కోఆర్డినేటర్ ఏరువాక కేంద్రం, పుట్టపర్తి), మరియు డాక్టర్ కె. రామసుబ్బయ్య, మండల వ్యవసాయ అధికారి మురళీకృష్ణ పాల్గొన్నారు.

## చేనేత కార్మికులకు నేతన్న నేస్తంతో పాటు ముద్ర రుణాలు ఇవ్వాలి



**సోమందేపల్లి, మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం మండల కమిటీ అధ్యక్షులు మాబు అధ్యక్షతన సోమందేపల్లి మండల డిప్యూటీ తహసిల్దార్ కి చేనేత కార్మికులతో కలసి కార్మికులు వ్యక్తిగత వివరాలతో అవసరమైన పత్రాలను ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా మండల అధ్యక్ష,కార్యదర్శులు మాబు, జింక నాగరాజు మాట్లాడుతూ చేనేత కార్మికులు గత రెండు సంవత్సరాల నుండి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నేతన్న నేస్తం పొందలేదని, తద్వారా సుమారు సంవత్సరానికి 25 వేల రూపాయల చొప్పున 50 వేల రూపాయలు నష్టపోయారని, అదే విధంగా కూటమి ప్రభుత్వం చెప్పిన విధంగా చేనేత కార్మికులకు ఇస్తామన్న 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అమలుకు నోచుకోలేదని తెలియ జేశారు. చేనేత కార్మికులకు కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న ముద్ర రుణాలు అందలేదని, బ్యాంకు అధికారులు ముద్రారుణాల పంపిణీలో పారదర్శకత పాటించకుండా రాజకీయ ఆర్థిక సామాజిక పలుకుబడి కలిగిన వాళ్లకు మాత్రమే బ్యాంకు ద్వారా ముద్ర రుణాలు ఇస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చేనేత కార్మికులకు న్యాయం జరిపి చేనేత కార్మికుల కుటుంబాలను ఆర్థిక సంక్షోభం నుండి కాపాడాలని డిప్యూటీ తహసిల్దార్ కి చేనేత కార్మికుల వారి వివరాలను అందజేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ తహసిల్దార్ రెడ్డి శేఖర్ మాట్లాడుతూ కచ్చితంగా కార్మికుల వివరాలను సంబంధిత ఉన్నతాధి కారులకు నివేదించి చట్టబద్ధంగా అన్ని రకాల చర్యలు తీసుకొని న్యాయం చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘం మండల నాయకులు సుధాకర్ , షబ్బీర్, శ్రీనివాస్, బాబాజాన్, ఈడిగ నగేష్ , రియాజ్ , నరసింహులు, ఆంజనేయులు, రామాంజినప్ప, గౌరమ్మ, జయమ్మ , నాగభూషణం, ఆది నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు న్యాయం చేయాలి



**ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ :** మండలంలోని గ్రామాల రైతులకు గతంలో ఇచ్చిన భూములకు డి పట్టా అని కార్డులో ఉన్నందున, ప్రభుత్వ నుండి వచ్చే సీఎం కిసాన్ రైతు సుఖీభవ చాలా మంది రైతాంగానికి అందలేదు ప్రభుత్వం నుంచి అందాల్సిన సహాయాన్ని పెండింగులో ఉన్న రైతులందరికీ అందించి న్యాయం చేయాలని, మండలంలోని పొట్టివారిపల్లి నుండి ఓబులదేవరచెరువు వరకు ఉన్న రోడ్డు గుంతల గుంతల మయం అయిన వీటివల్ల వాహనాల్లో వెళుతున్న వారు యాక్సిడెంట్ అయ్యే ప్రమాదం ఉన్న ది వచ్చిన తచ్చెను ఈ రోడ్డు మరమ్మతులు చేపట్టి నివారణ చేపట్టాలని, మండలం లోని ప్రభుత్వపరంగా గ్రామ కంటాల నివాసం ఉన్నవారికి గ్రామ కంటాల్లో నివాసం ఉన్నవారికి రికార్డుల నుంచి వారికి భరోసా కల్పించాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఓడిసి మండల సమితి నాయకులు ప్రజా సమస్యల పరిష్కార వేదికలు రెవెన్యూ అధికారులకు వినతిపత్రం అందజేశారు. సిపిఐ మండల కార్యదర్శి చలపతి నాయుడు, మండల సాయి కార్యదర్శి రవికుమార్, రామచంద్ర, రత్నబాయి, దేవేంద్ర, వీరప్ప, వెంకట రమణ, తదితరులు పాల్గొన్నారు.



## మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైఎస్ఆర్సీపీ ఉద్యమం

**తనకల్లు, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా మండలంలో స్వీకరించిన కోటి సంతకాల వినతి పత్రాలను పుట్టపర్తి వైఎస్ఆర్సీపీ జిల్లా కేంద్ర పార్టీ కార్యాలయానికి తరలించే కార్యక్రమం మండల కన్వీనర్ మబ్బు అశోక్ వర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వైఎస్ఆర్సీపీ నాయకులు, ఎంపీటీసీలు, సర్పంచులు, వార్డు మెంబర్లు, మండల కమిటీ సభ్యులు, వైఎస్ఆర్సీపీ కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొని ఈ ఉద్యమానికి సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ అశోక్ వర్ధన్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ వల్ల పేద, మధ్యతరగతి విద్యార్థులు వైద్య విద్యకు దూరమయ్యే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజారోగ్యం, సామాజిక న్యాయం కోసం ఈ ఉద్యమం కొనసాగుతుందని స్పష్టం చేశారు.

## అమర జీవి పొట్టి శ్రీరాములుకు ఘనంగా నివాళులు



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో కమల బాయి అధ్యక్షతన పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా కార్యాలయం అయన చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఆమె మాట్లాడుతూ తెలుగు వారికి ప్రత్యేక రాష్ట్రం ఉండాలనే సంకల్పంతో దీక్ష చేపట్టి ఆత్మార్పణ చేసిన శ్రీ పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా అమరజీవికి పొట్టిశ్రీరాములు అని ఆ మహనీయుడు ప్రాణ త్యాగ ఫలమే – ఈ రోజు మనకు ఉన్న భాషాప్రయుక్త రాష్ట్రాలు కొనియాడారు. లక్ష్య సాధన కోసం అమరజీవి చేసిన దీక్షను భావి తరాలు తెలుసుకోవాలని తెలిపినారు. ఈ కార్యక్రమంలో సిబ్బందితో పాటు కార్యదర్శులు ఇతరులు పాల్గొన్నారు.

## అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి వేడుకలు



**చిలమత్తురు మేజర్ న్యూస్:-** చిలమత్తూరు శాఖా గ్రంథాలయం లో సోమవారం అమరజీ పొట్టి శ్రీరాములు వర్ధంతి, డాక్టర్ వాసిరెడ్డి సీతాదేవి జయంతి ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో భాగంగా అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్రప టానికి పూల మాల వేసి నివాళులు అర్పించడం జరిగినది. ఈకార్యక్రమంలో గ్రంథాల యాధికారి గ్రంథాలయ పాఠకులు ,విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.



## పూర్వపు విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**బొమ్మనహాల్, మేజర్ న్యూస్ :** బొమ్మనహాళ్ మండలం దర్గా హొన్నూర్ జిల్లా పరిషత్ హైస్కూల్లో 1999–2000 ఏడాది పదవ తరగతి బ్యాచ్ ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. పూర్వపు విద్యార్థులు, పూర్వపు ఉపాధ్యాయుల బృందం పాల్గొని ఒకరికొకరు కలుసుకున్నారు. ఈ కార్యక్రమానికి పూర్వ ఉపాధ్యాయులు, విద్యార్థులు హాజరయ్యారు.

## దూసుకెళ్తున్న కోడి గుడ్ల ధరలు

**బొమ్మనహాల్, మేజర్ న్యూస్ :** కోడిగుడ్ల ధరలు ఆకాశానికి దూసుకెళ్తున్నాయి. నేషనల్ ఎగ్ కోఆర్డినేషన్ కమిటీ నిర్ణయించిన రేట్ల ప్రకారం ఇవాళ 100గుడ్ల ధర అత్యధికంగా రూ.690లుగా ఉంది. రూ.660లు పలుకుతోంది. మండల వ్యాప్తంగా రిటైల్లో 8 నుంచి 10 రూపాయలకి అమ్ముతున్నారు. 4 నెలల కిందట ఈ రేటు రూ.5.50గా ఉండేది. గుడ్ల ఉత్పత్తి తగ్గడంతోనే రేట్లు అధికమయ్యాయని వ్యాపారులు చెబుతున్నారు. దీని ఆసరాగా తీసుకొని గ్రామీణ ప్రాంతాల్లో రూ.10ల నుంచి రూ.12లకు ఒక కోడిగుడ్డు అమ్మకాలు కొనసాగిస్తున్నారు.

## అమరజీవి పొట్టి శ్రీరాములు 73వ వర్ధంతి వేడుకలు



**బొమ్మనహాల్, మేజర్ న్యూస్ :** బొమ్మనహాల్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం అమరజీవి పొట్టి శ్రీరాములు 73వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బొమ్మనహాళ్ ఎంపీడీవో విజయభాస్కర్, ఉపాధిహామీ సిబ్బంది, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## పొట్టి శ్రీరాములనకు ఘన నివాళులు



**యాడికి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రం నందు యాడికి ఆర్యవైశ్య యువజన సంఘం సభ్యుల ఆధ్వర్యంలో సోమవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రము కొరకు తన ప్రాణాలు అర్పించిన పొట్టి శ్రీరాములు నివాళులర్పించారు. అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు సమర్పించి నివాళులర్పించారు. పొట్టి శ్రీరాములు అమర్ రహే అంటూ నినాదాలు చేస్తూ మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య యువజన సంఘం సభ్యులు జీఎస్టీ రవి, కేదార్, సాయి, పవన్ తదితరులు పాల్గొన్నారు.

## పొట్టి శ్రీరాములకు నివాళులర్పించిన తహసిల్దార్ బాలకిషన్



**కంబదూరు, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా తహసిల్దార్ బాలకిషన్ ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి, ఆయన చేసిన త్యాగాన్ని స్మరించుకున్నారు. ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం ఆయన చేసిన ఆమరణ నిరాహార దీక్ష, తెలుగు ప్రజల హక్కుల కోసం అర్పించిన ప్రాణత్యాగం చిరస్మరణీయమని పలువురు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొని, అమరజీవి పొట్టి శ్రీరాములుకి ఘన నివాళులు అర్పించారు. ఆయన ఆశయాలను అనుసరించి ప్రజాసేవకు అంకితభావంతో పని చేయాలని ఈ సందర్భంగా తహసిల్దార్ బాలకిషన్ సందేశం ఇచ్చారు.

## ఘనంగా అమరజీవి పొట్టి శ్రీరాములు ఆత్మార్పణ దినోత్సవం

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** తెలుగు మాట్లాడే వారందరికీ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు చేయాలని పొట్టి శ్రీరాములు తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా దాదాపు 56రోజులు ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణత్యాగం చేశాడని, మహనీయుని ప్రాణ త్యాగ ఫలితంగా అప్పటి మద్రాస్ పాలకులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ఏర్పాటు చేశారని ఎలక్ట్రిషన్ గోపాల్ తెలిపారు. సోమవారం అమరజీవి పొట్టి శ్రీరాములు ఆత్మార్పణ దినోత్సవాన్ని చర్చి కూడలి పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద ఎలక్ట్రిషన్ గోపాల్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డు సభ్యులు నిరంజన్ గౌడ్, వేల్పుల వాసుదేవుడు, సామాజిక కార్యకర్తలు ముందాస్ ఓబులేసు, లెనిన్ బాబు, వీర శైవ సంఘం నాయకులు మోపిడి చంద్ర, కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకుడు పోసా రాము, సాయి సుందర్, అంజి తదితరులతో కలిసి అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. ఈ



సందర్భంగా సామాజిక కార్యకర్తలు మాట్లాడుతూ అమరజీవి పొట్టి శ్రీరాములు ఆత్మ బలిదానంతోనే తెలుగు ప్రజలకు ప్రత్యేక రాష్ట్రం సిద్ధించిందని గుర్తు చేశారు. మహాత్మా గాంధీ పిలుపుతో పొట్టి శ్రీరాములు జాతీయ ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్నట్లు గుర్తు చేశారు. అస్పృశ్యత నివారణ, హరిజనోద్ధరణ, సమ సమాజ స్థాపన కోసం అమరజీవి పొట్టి శ్రీరాములు అనేక ఉద్యమాలు, పోరాటాలు చేసినట్లు కీర్తించారు. ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్తలు, పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు.

## విరుపాపల్లి గ్రామానికి ఉన్నత పాఠశాల మంజూరు చేయండి

### పాఠశాలకు ఉచితంగా ఎకరా స్థలం ఇవ్వడానికి ముందుకు వచ్చిన దాత



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని విరుపాపల్లి గ్రామంలో ఎంపీయుపి పాఠశాలను, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలగా ఉన్నతీ కరించుటకు గ్రామ ప్రజలు, విద్యా కమిటీ చైర్మన్, స్థలదాత రాజగోపాల్ చౌదరి అధికారులకు గ్రీవెన్స్ సెల్లో ఎంపీడీవో లక్ష్మీనారాయణ, డిప్యూటీ తహసిల్దార్ మధుసూదన్ రావుకు సోమవారం వినతి పత్రం అందించారు. స్థలదాత, గ్రామ ప్రజలు, కమిటీ చైర్మన్ మాట్లాడుతూ విరుపాపల్లి గ్రామంలో ప్రస్తుతం ఎంపీ యూపీ పాఠశాలలో 1వ తరగతి నుండి 8వ తరగతి వరకు తరగతులు నిర్వహిస్తున్నారని, ప్రస్తుతం ఈ పాఠశాలలో మొత్తం 127మంది విద్యార్థులు ఉండగా, 6 నుంచి 8వ తరగతి వరకు 47మంది విద్యార్థులు చదువుకుంటున్నారని, 8వ తరగతి తర్వాత పై చదువులకు గ్రామంలోని విద్యార్థులు 13 కిలోమీటర్లు దూరంలో ఉన్న కళ్యాణదుర్గానికి పోయి రావడం ఇబ్బంది అవుతున్నదని, చాలామంది



విద్యార్థులు పోలేక డ్రాప్ అవుట్ అవుతున్నారని, విద్యార్థి పరిస్థితులను గమనించిన గ్రామస్తుడు చల్ల రాజగోపాల్ చౌదరి పాఠశాల ఉన్నతీ కరణకు తనవంతుగా ఉచితంగా ఒక ఎకరా స్థలము ఇవ్వడానికి ముందుకు వచ్చారని, ఈ స్థలం ప్రస్తుతం పాఠశాల సమీపంలోని ఉందని, కావున మా గ్రామ విద్యార్థుల పై దయతో మా గ్రామంలో ఎంపీ యుపి పాఠశాలను జిల్లా పరిషత్ పాఠశాలగా ఉన్నతీ కరణకు అనుమతి ఇచ్చి 9, 10వ తరగతులు ప్రారంభము అయ్యేలాగా చేయాలని అధికారులకు వినతిపత్రం ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థలదాత టిసి రాజగోపాల్ చౌదరి, కమిటీ చైర్మన్ వి రాజ్ కుమార్, గ్రామ పెద్ద వి సంజీవరెడ్డి, ప్రధానోపాధ్యాయులు పి మహబూబ్ ఖాన్, ఉపాధ్యాయులు ఎస్ మహమ్మద్ అలీ, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన డివిజన్ క్రీడా పోటీలు

**- ఎంఈఓ గోపాల్ నాయక్**

**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వ ఉపాధ్యాయ క్రీడా పోటీలు డివిజనల్ స్థాయిలో ముగిసిందని ఎంఈఓ గోపాల్ నాయక్ తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ క్రీడా పోటీలలో ధర్మవరం డివిజన్ లోని ఏడు మండలాలు పాల్గొనడం జరిగినది అని, కనగానపల్లి, రామగిరి, సికేపల్లి, ముదిగుబ్బ, తాడిమర్రి, బత్తలపల్లి, ఉత్సాహపరితంగా పోటీలు జరిగాయన్నారు. ధర్మవరం ఉపాధ్యక్షుడు క్రీడాకారులు క్రికెట్ త్రో బాల్ రెండు ముఖ్యమైనటువంటి క్రీడలు క్రికెట్ పురుషులకు, త్రో బాల్ మహిళలు పాల్గొన్నారని తెలిపారు. క్రికెట్లో సెమీఫైనల్కు తాడిమర్రి, ముదిగుబ్బ, ధర్మవరం, రామగిరి టీంలు రావడం జరిగిందన్నారు. ఫైనల్ లో ధర్మవరం, తాడిమర్రి టీంలు పాల్గొనడం జరిగిందని తెలిపారు. ఫైనల్ లో ధర్మవరం టీము ఒక వికెట్ నష్టానికి నాలుగు ఓవర్లలో 60 పరుగులను, తాడిమర్రి టీం పైన చేదించి గెలిచిందన్నారు. అదేవిధంగా త్రోబాల్లో మహిళలు ధర్మవరం టీం గెలిచిందని, ధర్మవరం పురుషుల క్రికెట్ టీం, ధర్మవరం మహిళ త్రోబల్ టీం రెండిటిని జిల్లా స్థాయిలో జరుగు క్రీడా పోటీలకు పంపడం



జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయులకు మానసిక ఆనందం కోసం ఈ కార్యక్రమం చేపట్టిందని, వీటిని ఉపాధ్యాయులు అందరూ కూడా చక్కగా ఉపయోగించుకున్నారని తెలిపారు. అదేవిధంగా డివిజనల్ స్థాయిలోని పిడిలందరూ చక్కగా సమన్వయంతో పని చేశారని తెలిపారు. ఈ కార్యక్రమానికి ఇన్నర్ విల్ ఎన్జీవో సమస్త సహాయ సహకారాలు అందించారని, అదేవిధంగా భోజన ఏర్పాటును డోనర్స్ ప్రొవైడ్ చేయడం జరిగిందని వారందరికీ మండల విద్యాశాఖ తరపున ధన్యవాదాలు తెలియజేశారు.

# కూటమి ప్రభుత్వంలోనే అన్నదాత సంక్షేమం...

### రైతన్నలకు యూరియా పంపిణీ చేసిన సింగల్ విండో చైర్మన్ బాబయ్య, రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పత్తి చంద్రశేఖర్

**అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి :** అన్నదాతల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తుందని ఏపీ ఇరిగేషన్ డెవలప్మెంట్ డైరెక్టర్, జనసేన పుట్టపర్తి నియోజకవర్గం సమన్వయకర్త పత్తి చంద్రశేఖర్ అన్నారు. సోమవారం కొత్తచెరువు మండల పరిధిలోని కోడపగానిపల్లి కేసాపురం సింగిల్ విండో చైర్మన్ బాబయ్య ఆధ్వర్యంలో రైతులకు యూరియా పంపిణీ చేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పత్తి చంద్రశేఖర్ హాజరై మాట్లాడారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారులు పరిష్కరించాలన్నారు. రైతులతో కలిసి వ్యవసాయం మీద సేంద్రియ వ్యవసాయం మీద చర్చించి వారి సమస్యలు విని అధికారులతో కలిసి వాటి పరిష్కారం కోసం కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో స్థానిక మండల అధ్యక్షుడు ఏఎంసి చైర్మన్



శివప్రసాద్, జనార్ధన్ నాగేంద్ర సోమశేఖర్ గంగాద్రి మార్కెట్ యార్డ్ డైరెక్టర్ పూల గోవర్ధన్, రైస్ మిల్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



## పాకిస్తాన్ అనుకూల వ్యాఖ్యలపై

# పోలీసులకు ఫిర్యాదు

**తనకల్లు మేజర్ న్యూస్:** సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న పాకిస్తాన్ అనుకూల వ్యాఖ్యలపై వందే మాతరం టీం సభ్యులు, స్థానిక యువత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. నల్లచె రువు మండలం దేవరెడ్డిపల్లికి చెందిన ధనుంజయ అలియాస్ మహమ్మద్ షేక్ ఆసిఫ్ సోషల్ మీడియాలో పాకిస్తాన్ జిందాబాద్ అంటూ వ్యాఖ్యలు చేయడం ద్వారా దేశద్రోహ భావనను ప్రోత్సహిస్తున్నాడని ఆరోపించారు. ఈ నేపథ్యంలో సోమవారం వందే మాతరం టీం ప్రతి నిధులు, కొంతమంది యువత తనకల్లు పోలీస్ స్టేషన్‌ను చేరుకుని ఎస్సై గోపికి ఫిర్యాదుఅందజేశారు. ఇలాంటి వ్యాఖ్యలు సామాజిక శాంతిభద్రతలకు భంగం కలిగించే ప్రమాదం ఉందని, దేశ సమైక్యతకు విఘాతం కలిగిస్తాయని బాధ్యుడిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

## న్యాయమైన డిమాండ్ల కోసం

# సిఆర్ఎంటిల ఆత్మ గౌరవ దీక్ష.

**పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ :** సమగ్ర శిక్ష లో పనిచేస్తున్న సిరి సిఆర్ఎంటీ ల న్యాయమైన డిమాండ్ల కోసం శ్రీ సత్య సాయి జిల్లా కేంద్రంలో సోమవారం ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. తొలుత గణేష్ కూడా నుండి అర్ డి ఓ కార్యాలయ ప్రాంగణం వరకు రాలిగా వెళ్లి అక్కడ బయటాయించి ధర్నా కార్యక్రమం నిర్వహించారు. సమగ్ర శిక్ష ,విద్యా శాఖలో పని చేస్తున్న సీ అర్ఎం టిల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం ఆంధ్ర ప్రదేశ్ సిఆర్ఎం టీచర్స్ యునైటెడ్ ఫార్మ్ ఆధ్వర్యంలో రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టరేట్ కార్యాలయాల ముందు ఆత్మగౌరవ దీక్ష ను నిర్వహించారు. ఉపాధ్యాయులు ఎన్నో ఏళ్ళుగా ఎదురుచూస్తున్న న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం ఈ దీక్షను చేపడుతున్నామని ఉపాధ్యాయ సంఘాలు తెలిపారు.ఈ సందర్భంగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లవలసిన 12 ప్రధాన డిమాండ్లను వారు తెలిపారు. ఏబి క్లస్టర్ విధానాన్ని రద్దు చేయాలని సమగ్ర శిక్షలో (ప్రాజెక్టు అప్రూవల్ బోర్డ్)ఆమోదం G.O.Ms.No.65 ప్రకారం అమలు చేస్తున్న A మరియు B క్లస్టర్ విధానాన్ని రద్దు చేయాలని,అందరికీ ఒకే కేటగిరీని అమలు చేయాలి. కేటగిరీల పునర్విభజన విద్యార్థుల సంఖ్య ఆధారంగా చేయాలి.విద్యాశాఖలో విలీనం – రెగ్యులరైజేషన్ సిఆర్ఎంటి లను విద్యాశాఖలో విలీనం చేసి, రెగ్యులర్ ఉద్యోగులుగా గుర్తించాలని జీవో నెంబర్ .65 ప్రకారం సిఆర్ఎంటి స్థాయిలో వేతనం అమలు రాష్ట్రంలో 4034 మంది సి ఆర్ ఎం టి లు.లకు ఆమోదించిన ?44,570/- వేతనం (పిఆర్సి తో సహా) వెంటనే అమలు చేయాలని. ఒకే రోజు ముగ్గురు అధికారులకు జవాబుదారీతనంను తొలగించాలని ప్రస్తుతం ముగ్గురికి జవాబుదారులు కావలసి రావడం వల్ల అనేక సమస్యలు ఎదురవుతున్నాయని అందువల్ల ఒక్క అధికారికే జవాబుదారిగా నియమిస్తూ స్పష్టమైన జాబ్ చార్ట్ ఇవ్వాలని ,ట్రావెలింగ్




అలవెన్సులు విద్యా శాఖ అమలు చేస్తున్న అనేక కార్యక్రమాలు అమలు, సమాచార సేకరణ,సర్వే లు తదితర వాటి కోసం ఫీల్డ్ లెవెల్‌లో ప్రతి రోజూ అనేక కార్యక్రమాల నిమిత్తం పనిచేస్తున్నందున టీఏడీలు ,ప్రయాణ ఖర్చులు, మంజూరు చేయాలి. డీఎస్సీలో లో వెయిటేజ్ ఉపాధ్యాయ అర్హతలు మరియు ఇప్పటికే ఏకోపాధ్యాయ పాఠశాలల్లో పని చేస్తున్న అనుభవాన్ని దృష్టిలో ఉంచుకుని విద్యా సమాఖ్యలో పని సిఆర్ఎంటి లకు డీఎస్సీ మరియు ఇతర ఉద్యోగాల భర్తీలో వెయిటేజ్ ఇవ్వాలి. ఉద్యోగ భద్రత , పూర్తి స్థాయిలో ఉద్యోగ భద్రత కల్పించాలి. సిఆర్ఎంటి ల ఉద్యోగ సర్వీస్ ను 62 సంవత్సరాలకు వరకు పెంచి, సంబంధిత పదవీ విరమణ సమయంలో అంతే ప్రోత్సాహకాలు అందించాలని ఇతర ఉద్యోగుల మాదిరిగా పిఎఫ్ ఈఎస్ఐ సదుపాయాలు కల్పించాలి. ఎక్స్‌గ్రేషియా (10 లక్షలు) మరియు కారుణ్య నియామకం విధులు నిర్వర్తిస్తూ మరణించిన సిఆర్ఎంటి లకు ప్రభుత్వం ప్రకటించిన 10 లక్షల ఎక్స్‌గ్రేషియా లతోపాటు కారుణ్య నియామక ప్రయోజనం ద్వారా బాధిత కుటుంబాలకు ప్రయోజనం కల్పించాలి. మా హక్కుల కోసం, మా గౌరవం కోసం, మా ఉద్యోగ భద్రత కోసం – నిర్వహిస్తున్న ఈ “ఆత్మగౌరవ దీక్ష” లో జిల్లా నలుమూల నుండి వచ్చిన సిఆర్పి లు పాల్గొన్నారు.

## భాషా ప్రయుక్త రాష్ట్రాలకు

# ఆద్యులు మన అమరజీవి పొట్టి శ్రీరాములు

## తాహసిల్దార్ లక్ష్మీనరసింహం



**అమరాపురం మేజర్ న్యూస్ :**

అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా వారిని స్మరించుకుంటూ, నేటి రోజును ఆత్మార్పణ దినంగా మన రాష్ట్ర ప్రభుత్వం అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో నిర్వహించాలని ఆదేశించిన నేపథ్యంలో సోమవారం స్థానిక మండల కేంద్రము నందు తహసిల్దార్ కార్యాలయం నందు తహసిల్దార్ లక్ష్మీనరసింహం మరియు వారి సిబ్బందితో కలిసి అమర జీవి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్రులకు భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు కారణభూతుడైన వారు పొట్టి శ్రీరాములు అని అన్నారు. అమరజీవి పొట్టి శ్రీరాములు తమిళనాడు రాష్ట్రం మద్రాసులో జన్మించారని, స్వాతంత్ర ఉద్యమాలలో చురుగ్గా పాల్గొన్నారని, 1952 సం.లో ఆయన సుమారు 58 రోజులు అకుంఠిత దీక్షతో ఆమరణ నిరాహార దీక్ష చేసి అమరులైన తర్వాత అప్పటి ప్రధానమంత్రి జవహర్ లాల్ నెహ్రూ ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రాన్ని ప్రకటించారని తెలిపారు. 1953 అక్టోబర్ 1 న తెలుగు మాట్లాడే ప్రజల కోసం కర్నూలు రాజధానితో ఆంధ్ర రాష్ట్రం ఏర్పడిందన్నారు. వారి సేవలు ఆదర్శనీయం చిరస్మరణీయం అని, అంతటి గొప్ప వ్యక్తి గురించి తెలుసుకోవడం భావితరాలకు కూడా తెలియజేయడం ఎంతో అవసరమన్నారు. ఆయన మహాత్మా గాంధీ బోధించిన సత్యము, అహింస, హరిజనాధ్ధారణ అనే ఆశయాలు కొరకు జీవితాంతం కృషిచేసిన మహానీయుడని పేర్కొన్నారు. పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై ఇషాక్ బాషా, ఆర్ఐ విన్సెంట్ పాల్, ఏపిఎం ముత్యాలప్ప, టిఎన్టియుసి ఉపాధ్యక్షుడు మహాలింగప్ప, డీలర్ల సంఘం అధ్యక్షుడు తిప్పేస్వామి మరియు మండల కేంద్రంలోని ఇతర వ్యాపార మరియు సేవా కార్యకర్తలు ఆర్యవైశ్య సంఘు సభ్యులు వాదిరాజు, వేణు, రాము, శ్రీధర్, ఫణి రాజు, వినీత్ తదితరులు పాల్గొన్నారు.

# కొంకల్లు పంచాయతీ విభజన కోసం పారదర్శకాలు

**గుడిబండ మేజర్ న్యూస్:** మండలంలోని కొంకల్లు గ్రామపంచాయతీ కార్యాలయంలో సోమవారం గ్రామపంచాయతీ విభజనపై సర్పంచ్ కవిత ఓబన్న పంచాయతీ కార్యదర్శి హరీష్ ల ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి మాట్లాడుతూ గ్రామపంచాయతీ లో మార్పులు చేర్పులు ప్రభుత్వ తాజాగా జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం ఒక పంచాయతీని రెండుగా విభజించడం ఒక పంచాయతీలో ఉన్న గ్రామాలను మరో పంచాయతీలో కలపడం లేదా రెండు పంచాయతీలు విలీనం చేయడం వంటివి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం అవకాశం కల్పించడంతో గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులతో సమావేశం నిర్వహించి గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులతో ఆమోదం తెలిపేందుకు సంతకాలు సేకరించినట్లు ఆయన పేర్కొన్నారు. గ్రామపంచాయతీ ఆమోదించిన తీర్మానాలను జిల్లా కలెక్టర్ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ కమిషనర్ కార్యాలయం చేస్తున్నట్లు అనంతరం



గ్రామపంచాయతీ శాఖ ముఖ్య కార్యదర్శి అక్కడి నుండి ప్రభుత్వ ఆమోదానికి ఈ తీర్మానాలు వెళతాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సోమశేఖర్, వార్డ్ మెంబర్లు, సుశీలమ్మ,తిమ్మక్క, ఇస్మాయిల్ సబ్,ఈరన్న, శాంతిరమ్మ, పుట్ట రంగమ్మ, సావిత్రమ్మ, కుమార్, వైసిపి టిడిపి కాంగ్రెస్ సీనియర్ నాయకులు రామాంజనేయులు, శివకుమార్, హనుమంతరాయప్ప,శివన్న గ్రామపంచాయతీ ప్రజలు పాల్గొన్నారు.



# రబి విత్తన వేరుశనగ పంపిణీ

**కుందుర్పి (మేజర్ న్యూస్)** మండలకేంద్రమైన కుందుర్పిలో విత్తనవేరుశనగ పంపిణీ చేస్తున్నట్లు వ్యవసాయ అధికారి విజయకుమార్ తెలిపారు. మండల కేంద్రంలోని వ్యవసాయ శాఖ గోదాం వద్ద సోమవారం విత్తన పంపిణీ కార్యక్రమాన్ని వ్యవసాయ శాఖ సిబ్బంది, తెలుగుదేశం పార్టీ నాయకులు ప్రారంభించారు. వ్యవసాయ శాఖ అధికారి విజయ్ కుమార్ మాట్లాడుతూ ఇప్పటికే మండలకేంద్రానికి 400 క్వింటాళ్ల వేరుశనగ చేరిందని,మరో 500 క్వింటాళ్ల రాబోతుందన్నారు.అవసరమైన రైతులు రబి సబ్సిడీ విత్తన వేరుశెనగను సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈకార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు సజ్జలమల్లికార్జున, చెరువుకట్టు కమిటీ చైర్మన్ రామ్మూర్తినాయుడు, టిడిపి టౌన్ కన్వీనర్ రంగనాథ్ విత్తన వేరుశెనగ కాయను పంపిణీ ప్రారంభించారు.

# ఓటర్ల జాబితాలో మార్పులు చేర్పులు చేపట్టండి -టీడీపి బృందం

**బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్ :** మండలంలోని కొన్ని గ్రామాలలో ఎక్కడో నివాసం ఉంటున్న కొందరు ఓటర్ల ను తొలగించాలని తహసిల్దార్ శ్రీధర్ మూర్తికి టిడిపి నాయకుల బృందం వినతి పత్రాన్ని అందజేశారు. అదేవిధంగా జగనన్న కాలనీలో ఉన్నటువంటి ఓటర్లు ఏ వార్డుకు సంబంధించి వస్తారు వాటిని సరి చేయాల్సి ఉందని తహసీల్దార్ ని కోరారు. వార్డుల వారీగా ఓటర్ల జాబితా త్వరలో జరగబోయే పంచాయతీ ఎన్నికల దృష్టిలో ఉంచుకొని, మార్పులు చేర్పులు చేపట్టాలని విన్నవించారు. దీనిపైన స్పందించిన తహసిల్దార్ సంబంధిత వార్డులకు సంబంధించిన జాబితా ఏదైనా ఉంటే బి ఎల్ ఓ లకు అందజేయాలని, అదేవిధంగా ఓటర్ జాబితాలో డబుల్ ఎంట్రీ ఉన్న ఓటర్లను గుర్తించి రెవెన్యూ సిబ్బంది దృష్టికి తెస్తే, పరిశీలించి వాటిని తొలగిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చెరువు సంఘం ప్రెసిడెంట్ రాచమల్లు సోము, టిడిపి అధికార ప్రతినిధి ఓబుల్ పతి, మాజీ కన్వీనర్ ఆదినారాయణ,పొడరాళ్ల రవీంద్ర, సర్పంచులు జొన్నరామయ్య, నాగార్జున,బుల్లె నారాయణ స్వామి మాజీ సర్పంచులు గోవింద్ రెడ్డి, పెద్దప్ప నారాయణస్వామి,గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.



## విద్యుత్ సమస్యలపై ట్రాన్స్ కో ఎస్ ఇ ని కలిసిన మలుగూరు సర్పంచ్



హిందూపురం మేజర్ న్యూస్:- రూరల్ మండలం మలుగూరు గ్రామ పంచాయతీ లో నెలకొన్న విద్యుత్ సమస్యల పై ఆ శాఖ ఎస్ ఇ సంపత్ కుమార్ ను పుట్టపర్తిలో కలిసి వివరించారు. సర్పంచ్ రమేష్ పంచాయతీ పరిధిలోని మలుగూరు, నందమూరి నగర్, రంగపురం గ్రామాల్లో విద్యుత్ సౌకర్యం సరిగా లేక స్థానిక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని విన్నమించారు. నందమూరి నగర్ లో విద్యుత్ పోల్ లు పాతవి కావడంతో గాలి వానలకు వైర్లు తెగిపడి విద్యుత్ సరఫరా కు తీవ్రంగా అంతరాయం ఏర్పడుతుందన్నారు. రంగపురంలో గత రెండేళ్లుగా విరిగిపోయిన స్తంభాలను పునరుద్ధరించకపోవడంతో స్థానిక ప్రజలు కట్టెల సహాయంతో వైర్లను ఏర్పాటు చేసుకున్నారన్నారు. ఈ గ్రామాల్లో గాలి వానలకు విద్యుత్ అంతరాయం ఏర్పడి ఇబ్బందులు పడుతున్నారని ఎస్ ఇ సంపత్ కుమార్ కు సర్పంచ్ విన్నవించారు. మలుగూరు గ్రామపంచాయతీ కేంద్రంలోని బీసీ కాలనీలో చాలామందికి విద్యుత్ కనెక్షన్లు ఇవ్వడం లేదని సంబంధిత అధికారులపై ఫిర్యాదు చేశారు. ఒక విద్యుత్ కనెక్షన్ కావాలంటే నెలల తరబడి కార్యాలయం చుట్టూ తిప్పుకుంటున్నరంటూ ఫిర్యాదు చేశారు. తాను ఒక సర్పంచ్ గా పంచాయతీలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం కారణంగా గ్రామాల్లో విద్యుత్ సరఫరా ఎక్కడ కక్కడ నిలిచిపోయి ప్రజలు చిమ్మ చీకటిలో తమ బతుకులు వెళ్ళదీస్తున్నారంటూ ఎస్ ఈ సంపత్ కుమార్ కు విన్నవించారు.




## డప్పు కళాకారుల పెన్షన్లు మంజూరు కోసం ఆందోళన: కెవిపిఎస్

**పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్:** డబ్బు కళాకారులకు పెన్షన్లు మంజూరు చేసి ఆదుకోవాలని కెవిపిఎస్ రెండవ మహాసభలో తీర్మానించినట్లు కెవి పిఎస్ నాయకులు తెలిపారు. పుట్టపర్తి గణేష్ కూడలి నుండి తాసిల్దార్ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి అక్కడ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా డప్పు కళాకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఆనంద్ బాబు, కెవిపిఎస్ రాష్ట్ర అధ్యక్షులు నల్లప్ప, శ్రీ సత్య జిల్లా కేవీపీఎస్ గౌరవ అధ్యక్షులు రామకృష్ణ, జిల్లా అధ్యక్షులు అన్నమయ్య జిల్లా కార్యదర్శి ఎన్వి రమణ ఉపాధ్యక్షులు రామాంజనేయులు కాటికాపర్ల సంఘం జిల్లా నాయకులు యోగానంద ,రవి, కెవిపిఎస్ అనుబంధ మహిళా సంఘం అధ్యక్షురాలు సరస్వతి, ప్రధాన కార్యదర్శి జ్యోతి, పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా శ్రీ సత్యసాయి జిల్లా కెవిపిఎస్ గౌరవ అధ్యక్షులు కామ్రేడ్ రామకృష్ణ మాట్లాడుతూ ప్రతి డప్పు కళాకారునికి జిల్లాలో దాదాపు 2000 మందికి పెన్షన్లు అవసరమని ఈ పెన్షన్ల కోసం భవిష్యత్ కార్యాచరణ రూపొందించుకొని ఉద్యమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. 2012 సంవత్సరంలో కెవిపిఎస్ ఆధ్వర్యంలో ఉద్యమాలు నిర్వహించి, డప్పు కళాకారులను గుర్తించాలని ప్రభుత్వాన్ని డిమాండ్, అసెంబ్లీ ముట్టడి కార్యక్రమం నిర్వహించి 2013లో ప్రభుత్వం గుర్తించి మూడు వేల రూపాయలు పెన్షన్ మంజూరు చేసిందని,ప్రస్తుతం డప్పు కళాకారులకు వృద్ధాప్య వితంతు పెన్షన్లతోపాటు, సమానంగా ఇస్తున్నారని డప్పు కళాకారులకు 7000 రూపాయలు పెన్షన్ పెంచాలని లేనిపక్షంలో దశల వారిగా ఉద్యమాలకు పూనుకొని డప్పు కళాకారుల సమస్యల పరిష్కారం అయ్యేంతవరకు పోరాడాలని తీర్మానించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు అన్నమయ్య జిల్లా కార్యదర్శి ఎన్వి రమణ ఉపాధ్యక్షులు రామాంజనేయులు ,కాటికాపర్ల సంఘం జిల్లా నాయకులు యోగానంద ,రవి కెవిపిఎస్ అనుబంధం మహిళా సంఘం అధ్యక్షురాలు సరస్వతి ప్రధాన కార్యదర్శి జ్యోతమ్మ, జిల్లా కమిటీ సభ్యులు చంద్రమ్మ, జిల్లా కమిటీ సభ్యులు కదిరి నారాయణ రొద్దం మండలం బాలు ,లేపాక్షి మంజు గోవిందప్ప తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డప్పు కళాకారుల సంఘం నూతన కార్యవర్గన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా ఆంజనేయులు ,ప్రధాన కార్యదర్శిగా హనుమయ్య, వారితోపాటు 25 మందితో కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు.

## అనంతలో కదం తొక్కిన వైసీపీ శ్రేణులు

**మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా భారీ బైక్ ర్యాలీ**

**వైసీపీ జిల్లా కార్యాలయం నుంచి బుక్కరాయసముద్రం వరకు ర్యాలీ**

**కేంద్ర కార్యాలయానికి 4,55,840 సంతకాల ప్రతుల ప్రత్యేక వాహనం తరలింపు**





**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ప్రైవేటుకు ధారాదత్తం చేస్తున్న చంద్రబాబు సర్కారుకు వ్యతిరేకంగా అనంతలో వైసీపీ శ్రేణులు సోమవారం కదం తొక్కారు. వేలాది బైక్‌లతో నగరంలో ర్యాలీ నిర్వహించి కూటమి ప్రభుత్వానికి హెచ్చరిక జారీ చేసింది. వైఎస్ఆర్‌సీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో నగరంలోని వైసీపీ జిల్లా కార్యాలయం వద్ద నుంచి ప్రారంభమైన బైక్ ర్యాలీ.. ఫ్లై ఓవర్, టవర్‌క్లాక్, సప్తగిరి సర్కిల్, పాతూరు మీదుగా బుక్కరాయసముద్రం వరకు కొనసాగింది. వైఎస్ఆర్‌సీపీ అనంతపురం పార్లమెంట్ పరిశీలకులు నరేష్‌రెడ్డి, ఎమ్మెల్సీలు వై.శివరామిరెడ్డి, మంగమ్మ, జెడ్పీ చైర్‌పర్సన్ గిరిజమ్మ, నియోజకవర్గాల సమన్వయకర్తలు సాకే శైలజనాథ్, తలారి రంగయ్య, విశ్వేశ్వరరెడ్డి, కేతిరెడ్డి పెద్దారెడ్డి, మెట్టు గోవిందరెడ్డి, గుంతకల్లు సమన్వయకర్త వై.వెంకట్రామిరెడ్డి తనయ నైరుతిరెడ్డి, ప్రజాప్రతినిధులు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. రహదారి పొడవునా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్లకార్డులు ప్రదర్శిస్తూ హోరెత్తించారు. నగరమంతా వైసీపీ జెండాలు రెపరెపలాడాయి. పాతూరులో మహాత్మాగాంధీ విగ్రహం వద్ద నివాళి అర్పించారు. ఆ తర్వాత బుక్కరాయసముద్రం చేరుకున్నాక డాక్టర్ బీఆర్ అంబేద్కర్, డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహాలకు నాయకులు పూలమాల వేసి నివాళి అర్పించారు. ఆ తర్వాత అనంతపురం జిల్లాలోని ఏడు నియోజకవర్గాల్లో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా సేకరించిన 4,55,840 సంతకాల ప్రతులు ఉంచిన ప్రత్యేక వాహనాన్ని జెండా ఊపి తాడేపల్లిలోకి పార్టీ కేంద్ర కార్యాలయానికి తరలించారు. ఈ సందర్భంగా వైసీపీ నాయకులు కూటమి ప్రభుత్వం తీరుపై మండిపడ్డారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పిలుపు మేరకు ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా చేపట్టిన కోటి సంతకాల ప్రజా ఉద్యమానికి విశేష స్పందన వచ్చిందన్నారు. ప్రజల నుంచి వచ్చిన వ్యతిరేకతను చూసైనా చంద్రబాబు తన నిర్ణయాన్ని విరమించుకోవాలన్నారు. పేదలకు నాణ్యమైన వైద్య విద్య అందించాలన్న లక్ష్యంతో జిల్లాకో ప్రభుత్వ మెడికల్ కాలేజీని వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఏర్పాటు చేస్తే చంద్రబాబు వాటిని ప్రైవేట్‌పరం చేస్తూ తన బినామీలకు కట్టబెడుతున్నాడని మండిపడ్డారు. 2019 నాటికి రాష్ట్రంలో 11 మెడికల్ కాలేజీలు మాత్రమే ఉండేవని గుర్తు చేశారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సీఎం అయ్యాక 26 జిల్లాలను ఏర్పాటు చేసి ప్రతి జిల్లాలో ఒక ప్రభుత్వ మెడికల్ కాలేజీ ఉండాలన్న లక్ష్యంతో 17 మెడికల్ కళాశాలల నిర్మాణాలకు శ్రీకారం చుట్టారని తెలిపారు. వైసీపీ హయాంలోనే 7 కాలేజీలు పూర్తి చేశామని, మిగిలిన కళాశాలల నిర్మాణాలు సైతం 30 శాతం నుంచి 70 శాతం వరకు పూర్తయ్యాయని తెలిపారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయ్యాక ప్రభుత్వ మెడికల్ కాలేజీలను పీపీపీ పేరుతో ప్రైవేటీకరణ చేస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో కోట్ల విలువైన ప్రభుత్వ ఆస్తులను తన బినామీలకు కట్టబెడుతున్నాడని అన్నారు. కూటమి ప్రభుత్వం తన నిర్ణయాన్ని మార్చుకునే వరకు పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ , మేయర్ వసీం, డిప్యూటీ మేయర్లు వాసంతి సాహిత్య, కోగటం విజయభాస్కర్ రెడ్డి, వైసిపి రాష్ట్ర కార్యదర్శి బీసీ రమేష్ గౌడ్, పెద్ద ఎత్తున వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గిట్టుబాటు ధర లేక.. పండించిన పంటలను రోడ్లపైకి పారబోస్తున్నా కనిపించడం లేదా ?

**- రైతుల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించిన కూటమి ప్రభుత్వం**

**- అనంత కలెక్టరేట్ ఎదుట ధర్నాలో సిపిఐ, రైతు సంఘం నాయకుల ధ్వజం**




**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** జిల్లాలో రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర దక్కక.. రోడ్లపై వృధాగా పారబోస్తున్నా కూటమి ప్రభుత్వం పట్టించుకున్న పాపాన పోలేదని సీపీఐ జిల్లా కార్యదర్శి పి. నారాయణస్వామి, ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సి. మల్లికార్జున తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులు పండించిన అన్ని పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలని డిమాండు చేస్తూ సీపీఐ, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో బుధవారం అనంతపురం జిల్లా కలెక్టరేట్ ముందు భారీ నిరసన కార్యక్రమం సీపీఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పి. రామకృష్ణ అధ్యక్షత వహించారు.

ఈ సందర్భంగా నారాయణస్వామి, మల్లికార్జున మాట్లాడుతూ రాష్ట్రంలో రైతులు పండిస్తున్న పత్తి, అరటి, మొక్కజొన్న, దానిమ్మ, మామిడి తదితర ఏ పంటకూ గిట్టుబాటు ధరలు లేవని విమర్శించారు. పంటను కొనుగోలు చేస్తామని ప్రభుత్వం ప్రకటిస్తున్నప్పటికీ ఆచరణలో ఎక్కడా కనిపించడం లేదని ఆరోపించారు. దీని ఫలితంగా జిల్లాలో రైతులు వరుసగా ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. రాయలసీమలోని అనంతపురం జిల్లాను హార్టికల్చర్ హబ్‌గా మారుస్తామని చెప్పిన ప్రభుత్వం మాటలకే పరిమితమైందని, రైతులు పండించిన పంటలకు మార్కెట్ సౌకర్యాలు, మద్దతు ధరలు కల్పించడంలో పూర్తిగా విఫలమైందని తెలిపారు. ప్రభుత్వ వైఫల్యంతో వ్యాపారస్తులు సిండికేట్లుగా మారి ధరలను తీవ్రంగా తగ్గిస్తూ రైతులను దోచుకుంటున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా ప్రభుత్వం జోక్యం చేసుకుని ప్రతి పంటకు గిట్టుబాటు ధరలు ప్రకటించి నేరుగా కొనుగోలు చేయాలని, ఆత్మహత్యలకు పాల్పడిన రైతు కుటుంబాలను పరామర్శించి ఒక్కొక్క కుటుంబానికి రూ.25 లక్షల పరిహారం చెల్లించి అప్పులు మాఫీ చేయాలని డిమాండు చేశారు. అనంతరం కలెక్టరేట్లో వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ నిరసనలో సీపీఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు తలారి నారాయణస్వామి, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బండి రామకృష్ణ, దుర్గ ప్రసాద్, రైతు సంఘం నాయకులు రాము, ఆనందు, రాజు, రెడ్డప్ప, సూర్యనారాయణ, అక్కులప్ప, కుల్లాయప్ప, వెంకట్రాముడు, నరసింహారెడ్డి, సుంకన్న తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావేదికలో పొట్టిశ్రీరాములు 73 వర్ధంతి

**-ఘనంగా నివాళులు అర్పించిన తెలుగు దేశం పార్టీ నాయకులు**



**కళ్యాణదుర్గం టౌన్ మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని బాషా ప్రయుక్త రాష్ట్రం గా ఏర్పడాలని, తెలుగు వారికి ప్రత్యేక రాష్ట్రం ఉండాలని 56 రోజుల పాటు నిరాహార దీక్ష చేపట్టి అసువులు బాసిన అమరజీవి పొట్టి శ్రీరాములు 73వ వర్ధంతి సందర్భంగా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు సూచనల మేరకు ప్రజావేదిక లో పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించిన మున్సిపల్ చైర్మన్ తలారి గౌతమి సోమశేఖర్, మార్కెట్ యార్డు చైర్మన్ గోళ్ళ లక్ష్మీదేవి రమేష్, మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ పాపంపల్లి రామాంజనేయులు, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు గోళ్ళ వెంకటేషులు, సింగిల్ విండో అధ్యక్షులు మల్లిపల్లి నారాయణ, మాజీ జడ్పీటీసీ కొల్లాపురప్ప, మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ కోనంకి రాజశేఖర్, షామీర్, డిష్ మురళి, వాటర్ షెడ్ చైర్మన్ గోళ్ళ బొజ్జన్న, సర్పంచ్ లాల్ కృష్ణ, కొత్తపల్లి గోవిందరెడ్డి, చిన్నమల్ల చౌదరి, సునీల్, ఇటుకల రామాంజనేయులు, తలారి సత్తి, వడ్డే నాగరాజు, డీలర్ శీన, రాజు, మారుతి కుమార్, బంట్రోతు మంజునాథ్, తిమ్మరాజు, పసుపుసైన్యం మంజు, రామన్న, రామాంజనేయులు, నవీన్, రమణ, శ్రీరామ్, పెద్దన్న తదితరులు పాల్గొన్నారు.



## సీఐటీయూ కార్యాలయం ముందు జెండా ఆవిష్కరించిన ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం కృష్ణమూర్తి

**కూడేరు మేజర్ న్యూస్:-** కూడేరు మండల కేంద్రంలోని సీఐటీయూ కార్యాలయం ముందు సిఐటియు జెండా ను ఆవిష్కరించిన ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం కృష్ణమూర్తి. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులపై దాడి చేసే విధంగా వ్యవహరిస్తున్నాయని లేబర్ కోర్స్ వెంటనే రద్దు చేయాలని సమాన పనికి సమానవేతను ఇవ్వాలని కనీస వేతనం నెలకు 26 వేల రూపాయలకు నిర్ణయించాల్సిన అవసరం ఉందని అన్నారు పంచాయతీ కార్మికులు పారిశుధ్య పనుల్లో నిమగ్నమై ఉన్నప్పటికీ పీఎఫ్ ఈఎస్ఐ అమలుకు అధికారులు పాలకులు ముందుకు రావడంలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు కార్మికులకు అందరికీ పిఎఫ్ ఈఎస్ఐ అమలయ్యే వరకు పోరాటాలను నిరంతరం కొనసాగిస్తామని పేర్కొన్నారు రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని రైతు నల్ల చట్టాలను రద్దు చేయాలని స్మార్ట్ మీటర్లను ఉపసంహరించాలని వ్యవసాయ కార్మికులకు ఉపాధి హామీ చట్టం ద్వారా 200 రోజులు పనులు రోజు వేతనం 600 రూపాయలు ఇవ్వాలని ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసే కుట్ర పునుకున్నదని అందులో భాగంగానే చట్టాన్ని మార్పుకు ప్రయత్నిస్తుందన్నారు రానున్న కాలంలో రైతులు కార్మికులు వ్యవసాయ కార్మికులు కౌలు రైతులు ఐక్య ఉద్యమాలు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదని ఐక్య పోరాటాల ద్వారానే సాధించుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్ష కార్యదర్శులు మల్లికార్జున కరీం సబ్ రైతు సంఘం మండల కార్యదర్శి వీరప్ప సిఐటియు మండల నాయకులు చిన్న శివ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా అన్నదాన కార్యక్రమం



**కళ్యాణదుర్గం రూరల్ మేజర్ న్యూస్:-** ఆర్యవైశ్య ముద్దుబిడ్డ, అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా పట్టణం లోని స్థానిక గాంధీ సర్కిల్ లో పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం లో ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ ఈ సి సభ్యులు, అనంతపురం వైశ్య హాస్టల్ ట్రస్ట్ ఈ సి సభ్యులు వై కా పా రాష్ట్ర కార్యదర్శి ఎన్ పి ఆర్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

## కోటి సంతకాల పుస్తకాలు అందజేత లో పాల్గొన్న వైసిపి నాయకులు ...

**లేపాక్షి మేజర్ న్యూస్ :-** మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు లేపాక్షి మండల నాయకులు నియోజకవర్గ ఇన్చార్జ్ దీపిక వేణు ఆధ్వర్యంలో మెడికల్ కళాశాలలు ప్రైవేటీకరణ చేయరాదంటూ సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టిన విషయం విధేయతమే ఈ పుస్తకాలను సోమవారం నాడు పుట్టపర్తి లోని జిల్లా కార్యాలయానికి లేపాక్షి నాయకులు అందించారు ఈ కార్యక్రమంలో కన్వీనర్ నిసార్, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, వైస్ ఎంపీపీ అంజినరెడ్డి, సీనియర్ నాయకులు మల్లన్న, మాధవరెడ్డి, ప్రభాకర్ గౌడ్, మైదుగోళం రామంజి తదితరులు పాల్గొన్నారు.



## ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను ఆర్టీసీ కార్పొరేషన్ సంస్థలో కలపాలి

### - ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి జే. రాజారెడ్డి




**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** ఆర్టీసీ సంస్థలో పని చేస్తున్న ఔట్సోర్సింగ్ ఉద్యోగులను కార్పొరేషన్ సంస్థలో కలపాలని ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి జె రాజారెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం నగరంలోని స్థానిక నీలం రాజశేఖర్ రెడ్డి భవన్ లో ఆర్టీసి ఔట్ సోర్సింగ్ యూనియన్ జిల్లా సమావేశాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి రాజారెడ్డి , అవుట్సోర్సింగ్ యూనియన్ రాష్ట్ర సలహాదారుడు గజపతి , రాష్ట్ర సెక్రెటరీ శేఖర్ హాజరయ్యారు. రాజారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఆర్టీసి లో వివిధ విభాగాల్లో పనిచేస్తున్న అవుట్ సోర్సింగ్ సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రధానంగా ఆర్టీసిలో కాంట్రాక్టు వ్యవస్థ వలన రోజు రోజుకు కార్మికులు చాలా ఇబ్బందులకు గురి అవుతున్నారని, యాజమాన్యం , లేబర్ డిపార్టుమెంటు నిర్ణయించిన జీతాలు రాష్ట్రమొత్తం పై జిల్లాలో ఏ కార్మికుడికు అందుకొని పరిస్థితులపై అధ్యయనం చేస్తూ, కాంట్రాక్ట్ వ్యవస్థను సమూలంగా రద్దు చేసి ప్రతి కార్మికుడికి యాజమాన్యం ద్వారా జీతాలు అందే విధంగా చేయాలని డిమాండ్ చేశారు.

ప్రధానంగా ఆర్టీసి లో పనిచేస్తున్న సుమారు 8000 వేల మంది ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు కాంట్రాక్ట్ పద్ధతిలో పనిచేస్తున్నారని, కాంట్రాక్ట్ వ్యవస్థను రద్దుచేసి ఆర్టీసి మేనేజ్మెంటు ద్వారా డైరెక్టుగా బ్యాంకు అకౌంటు ద్వారా జీతాలు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ శాఖలో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ కార్మికులకు ఏ విధంగా జీతభత్యాలు చెల్లిస్తున్నారో అదేవిధంగా ఆర్టీసీలో పనిచేస్తున్న కార్మికుల కూడా ఆదే విధంగా జీతభత్యాలు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు . కార్పొరేషన్ ఎంప్లాయిస్ గా పరిగణించాలని, విధుల్లో వుండే కార్మికుడికి ప్రమాదవశాత్తు ఏమైనా ఇంజూరి అయితే స్థానిక ఆర్టీసీ డిస్పెన్సరి హాస్పటల్ లో వైద్యం అందేవిధంగా యాజమాన్యం బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. హైర్ బస్సు డ్రైవర్లు, ఆన్ కాల్ డ్రైవర్ కార్మికులందరికీ కూడా ఉద్యోగ భద్ర కల్పించాలి డిమాండ్ చేశారు. రానున్న రోజుల్లో లేబర్ చట్టాల ప్రకారం ఆర్టీసీ ఔట్ సోర్సింగ్ వారికి రావల్సిన హక్కులపై రాష్ట్ర వ్యాప్త ఆర్టీసీ ఔట్ సోర్సింగ్ ధర్నాలకు సిద్ధంగా వుండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ ఔట్సోర్సింగ్ యూనియన్ అనంతపురం జిల్లా గౌరవ అధ్యక్షులు రాజేష్ గౌడ్ ,జిల్లా నాయకులు కృష్ణ, నగర అధ్యక్షులు చిరంజీవి, ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు ఓబుల్ రత్నం, కొండయ్య , అనంతపురం జిల్లా అధ్యక్షుడు ఈరన్న, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్, దర్గానాయక్, జిల్లా సెక్రెటరీ పవన్ కుమార్, జిల్లా నాయకులు రసూల్ , ప్రసాద్, శివ, ప్రకాష్, రాజశేఖర్, రామాంజనేయులు పలు డిపో ల కార్మికులతో పాటు నాయకులు పాల్గొన్నారు.

## గుమ్మగట్ట మండల తహసిల్దార్‌కు వినతి పత్రం అందజేస్తున్న సిపిఐ నాయకులు ఏ పి రైతు సంఘం



**గుమ్మగట్ట, మేజర్ న్యూస్:** ధాన్యం పత్తి మొక్కజొన్న అరటి తదితర పంటలకు కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరతోపాటు రాష్ట్ర ప్రభుత్వం బోనస్ ప్రకటించి కొనుగోలు చేయాలి భూమిలేని కౌలు రైతులకు అన్నదాత సుఖీభవ పథకాన్ని వెంటనే అమలు చేయాలి . ఖరీఫ్ సీజన్లో 50 లక్షల మెట్రిక్ టన్నులు ధాన్యం కొనుగోలు చేస్తామని అందుకుగాను ఆరు కోట్ల పైచిలుకు గోనే సంచులు అందుబాటులో ఉంచుతామని చెప్పి ఆచరణలో రాష్ట్ర ప్రభుత్వం తీవ్రమైన నిర్లక్ష్యం చేస్తున్నది కనీసం గోనె సంచులు రైతాంగానికి అందించడంలో విఫలమవుతున్నది తేమశాతం పేరుతోనూ ధాన్యం రంగు మారిందని తాలు తప్పులు ఉన్నాయని ధాన్యం కొనుగోలు చేయకుండా అనేక కొర్రీలు పెడుతున్నారు కనీసం పంటను ఆరబెట్టుకోవడానికి తడవకుండా కాపాడుకోవడానికి పట్టాలు కూడా ఇవ్వడం లేదు కొనుగోలు కేంద్రం రైతు సేవ కేంద్రం రవాణా ఇన్చార్జిలు కస్టోడియన్ ఆఫీసర్లు రైస్ మిల్లర్స్ కుమ్మక్కై ధాన్యం దళారులకు అమ్ముకునే విధంగా వ్యవహరిస్తున్నారు దీంతో 75 కేజీల బస్తాలు 1200 రూపాయలకు అమ్ముకొని బస్తాకు 400 నుంచి 500 వరకు నష్టపోతున్నారు దాన్యంతో పాటు పత్తి కొనుగోలు విషయంలో పీఎం సీఎం యాప్ల పేరుతో అనేక ఇబ్బందులు పెడుతున్నారు రాష్ట్రంలో 2.50 లక్షల హెక్టార్లు మొక్కజొన్న సాగయింది సుమారు 13 లక్షలు దిగుబడి వస్తుందని అధికారులు అంచనా మద్దతు ధర క్వింటాలుకు 2,400 ఉన్నప్పటికీ వ్యాపారులు మార్కెట్లో 1600 నుంచి 1700 మధ్యలో కొనుగోలు చేస్తున్నారు మొక్కజొన్న కొనుగోలు చేయడానికి ఇంతవరకు కేంద్రాలు ఏర్పాటు చేయలేదు ఈ సంవత్సరం 11.20 లక్షలు ఎకరాల్లో పత్తి పండించారు ఖరీఫ్ ప్రారంభం నుండి పత్తి రైతులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారు ప్రకృతి వైపరీత్యాలు చెవులు వల్ల మూడు లేక నాలుగు క్వింటాళ్లకు మించి దిగబడి రావడం లేదు వచ్చిన దిగుబడి కూడా రంగు మారడంతో నాణ్యత లేదని సీసీఐ కొనుగోలు కేంద్రాలు అనేక కొర్రీలు పెట్టి ప్రైవేట్ వ్యాపారస్తులకు అమ్ముకునే విధంగా వ్యవహరించడం బాధాకరం కావున వీటిని పూర్తిగా వ్యతిరేకిస్తున్నాం మా **డిమాండ్స్:**

1 నిబంధనలు సడలించి ధాన్యం మొక్కజొన్న ప్రతి పంటలను మద్దతు ధరలకు అదనంగా రాష్ట్ర ప్రభుత్వం బోనస్ కలిపి కొనుగోలు చేయాలి .

2. భూమిలేని కవులు రైతులందరికీ అన్నదాత సుఖీభవ పథకంబు వార్డు బ్యాంకు రుణాలు వ్యవసాయ ఉద్యాన తదితర అన్ని రకాల పథకాలు అమలు చేయాలి

3. మార్కెట్లో ధరలు పడిపోయి నష్టపోతున్న అరటి నిమ్మ బత్తాయి రైతులను ఆదుకోవాలి అదేవిధంగా మంతా తుఫాను అధిక వర్షాలు వరదలు మరియు కరువు వలన పంటలు దెబ్బతిని నష్టపోయిన రైతులకు కౌలు రైతులకు వెంటనే ఇన్పుట్ సబ్సిడీ ఇవ్వాలి. రవి పంట కాలంలో సాగు చేసిన పంటలన్నిటికీ ఉచిత పంటల బీమా పథకం అమలు చేయాలి

5 కేంద్ర ప్రభుత్వం ఒక పర్యాయము వ్యవసాయ రుణాలన్నిటిని మార్పు చేసి రైతులను కౌలు రైతులను ఆదుకోవాలి అదేవిధంగా వ్యవసాయ అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకున్న ప్రతి రైతు కవులు రైతు కుటుంబాలకు 10 లక్షలు ఎక్స్గ్రేషియా చెల్లించాలి ఇవ్వాలి.

ఈ కార్యక్రమంలో సిపిఐ తాలూకా కార్యదర్శి ఎం నాగార్జున ఏపీ రైతు సంఘం తాలూకా కార్యదర్శి తిప్పేస్వామి గుమ్మగట్ట మండల ఇన్చార్జి రామాంజనేయులు వెంకటేశులు. తిప్పేస్వామి రామాంజిని .రామ్ దాస్ నాగరత్నమ్మ తిమ్మక్క గంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

## అమరజీవి త్యాగాన్ని తెలుగుజాతి ఎప్పటికీ మరువదు

### పొట్టిశ్రీరాములు వర్ధంతి సందర్భంగా అర్బన్ టీడీపీ నాయకులు



**అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి:** అమరజీవి పొట్టిశ్రీరాములు త్యాగాన్ని తెలుగుజాతి ఎప్పటికీ మరువదని అనంతపురం అర్బన్ టీడీపీ నాయకులన్నారు. ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సూచనల మేరకు అర్బన్ టీడీపీ కార్యాలయంలో పొట్టిశ్రీరాములు వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ముందుగా అమరజీవి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళర్పించారు. అమరావతిలో పొట్టి శ్రీరాములు స్మృతి వనం నిర్మాణానికి కూటమి ప్రభుత్వం 6.8 ఎకరాలు కేటాయించడం ఎంతో గొప్ప విషయమన్నారు. ఆయనకు కూటమి ప్రభుత్వం నిజమైన నివాళి అర్పిస్తోందన్నారు. కార్యక్రమంలో అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు కోనంకి గంగారామ్, టిడిపి జిల్లా ఉపాధ్యక్షుడు సరిపూటి రమణ, తెలుగుయువత రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే లక్ష్మీనరసింహ, పలు కార్పొరేషన్ డైరెక్టర్లు పి ఎల్ ఎన్ మూర్తి, పరమేశ్వర్, కడియాల కొండన్న, టిఎన్టియుసి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ మోహన్ కుమార్, టిడిపి నాయకులు చేపలహరి, వడ్డే భవాని, కృష్ణంరఘు, తాటి మధు, నారాయణస్వామి యాదవ్, అరవేటి శ్రీధర్, కాయగూరల శ్రీధర్, వన్నూరప్ప, కేశవ నాయుడు, నాగార్జున, శివ, నూర్ భాష, హరి తదితరులు పాల్గొన్నారు.



## ఎంపీపీ ఆధ్వర్యంలో ఘనంగా శ్రీ అమరజీ పొట్టి శ్రీరాములు 73 వర్ధంతి

**కళ్యాణదుర్గం టౌన్ మేజర్ న్యూస్:-** పట్టణంలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం శ్రీ అమరజీ పొట్టి శ్రీరాములు వర్ధంతి కార్యక్రమాన్ని ఎంపీపీ మారుతమ్మ ఆంజనేయులు, ఎంపీడీవో ధనుంజయ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మొదటగా శ్రీ పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కార్యక్రమంలో ఎంపీడీవో ధనంజయ, ఎంపీపీ మారుతమ్మ ఆంజనేయులు మాట్లాడుతూ అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు ఉమ్మడి మద్రాస్ రాష్ట్రం నుండి తెలుగు భాష మాట్లాడేవారికి ప్రత్యేక రాష్ట్రం ఆంధ్ర ఏర్పాటు చేయాలని నిరాహార దీక్ష చేసి చివరకు తన ప్రాణాలను అర్పించిన తర్వాత ఆనాటి మద్రాస్ ప్రభుత్వం తెలుగు మాట్లాడే వారికి ప్రత్యేకంగా ఆంధ్ర రాష్ట్రాన్ని ఏర్పాటు చేసింది. తెలుగువారి కోసం తన ప్రాణాలను అర్పించి అమరజీవులయ్యారు. ఆనాటి ఆయన కృషి ఫలితమే ఈరోజు మనం తెలుగు భాష మాట్లాడే ప్రజలందరూ అమరజీవి పొట్టి శ్రీరాములు ఎప్పటికీ రుణపడి ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించాలి

**గుంతకల్ అర్బన్, మేజర్ న్యూస్ :** రైతుల పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని సిపిఐ నాయకులు కోరారు. గుంతకల్ పట్టణం లో కసాపురం రోడ్డు నంద తహసిల్దారు కార్యాలయం దగ్గర సీపీఐ పట్టణ కార్యదర్శి ఎస్.గోపీనాథ్ అధ్యక్షన జరిగిన ధర్నా కు ముఖ్య అతిథులుగా విచ్చేసి న సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు బి.గోవిందు గారు మాట్లాడుతూ.. ధాన్యం, పత్తి మొక్కజొన్న, అరటి, తదితర పంటలకు కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరలతో పాటు రాష్ట్ర ప్రభుత్వం బోనస్ ప్రకటించి కొనుగోలు చేయాలని, భూమిలేని కౌలు రైతులకు అన్నదాత సుఖీభవ పథకాన్ని వెంటనే అమలు చేయుట గురించి ఖరీఫ్ సీజన్లో 50 లక్షల మెట్రిక్ టన్నులు ధాన్యం కొనుగోలు చేస్తామని, అందుకుగాను 6 కోట్ల 70లక్షల గోనె సంచులు అందుబాటులో ఉంచుతామని చెప్పి ఆచరణలో రాష్ట్రప్రభుత్వం తీవ్రమైన నిర్లక్ష్యం చేస్తున్నదని అన్నారు. ఈ కార్యక్రమం లో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం.వీరభద్ర



స్వామి సీపీఐ పట్టణ ప్రధాన కార్యదర్శి ఎస్.గోపీనాథ్, %ఎం%.గౌస్ రైతు సంఘం నియోజికవర్గ కార్యదర్శి .రామాంజినేయులు ప్రజానాట్య మండలి జిల్లా కార్యదర్శి పీసీ.కుళ్లాయప ఏఐటీయూసీ మండల కార్యదర్శి ఈశ్వరయ్య వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కే.దేవేంద్ర జనసేవ దళ్ రాష్ట్ర ఇన్స్పెక్టర్ కె.మురళి సిపిఐ పట్టణ కార్యవర్గ సభ్యుడు దాసరి శీన ఐఎస్ఎఫ్ నియోజకవర్గ అధ్యక్షుడు వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నవయుగ కాలనీలో మౌలిక సదుపాయాలు కల్పించాలి -సిపిఐ

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** అనంతపురం రూరల్ మండల సోముల దొడ్డి పంచాయతీలోని నవయుగ కాలనీ ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించాలని సిపిఐ నగర కార్యదర్శి ఎన్.శ్రీరాములు సహాయ సహాయ కార్యదర్శులు బి.రమణ, వి.కృష్ణుడు కోరారు.సోమవారం సోములదొడ్డి సచివాలయం ముందు సిపిఐ ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించారు. ఇళ్లకు డోర్ నెంబర్లు, రేషన్ కార్డులు, ఆధార్ కార్డులు, రోడ్ల నిర్మాణం, రేషన్ స్టోర్, మంచి నీటి సౌకర్యాలు వంటి వాటిని తక్షణమే ఏర్పాటు చేయాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ ఆందోళన కార్యక్రమానికి నగర సహాయ కార్యదర్శి బి.రమణ అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా సిపిఐ నగర కార్యదర్శి ఎన్.శ్రీరాములు మాట్లాడుతూ..నవయుగ కాలనీ ప్రజలు గత పది మాసాలుగా అనేక ప్రభుత్వనకు సంబంధించిన పన్నులను చెలిస్తున్న వారికి మౌనిక సదుపాయాలు అయ్యిన ఆధార్, రేషన్, ఓటర్కార్డులు రోడ్లు, ఇంటి పట్టాలు, మంచి నీటి సౌకర్యం డోర్ నెంబర్లు వంటి కనీస సౌకర్యాలు కల్పించాలని కోరుతూ. అనేక మార్లు స్థానిక ఎమ్మెల్యే గారికి వినతి పత్రాలు



ఇచ్చిన స్పందన లేదనారు సచివాలయాలు టీడీపీ నాయకుల కార్యాలయాలుగా మార్చారని సచివాలయం సిబ్బంది వారి కనుసన్నల్లో పని చేస్తునారాని సామాన్య ప్రజలు సమస్య లను నిర్లక్ష్యం చేస్తున్నారని మండిపడ్డారు.నవయు కాలనీ ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించాలని లేని పక్షం ప్రజా ప్రతినిధులను అడ్డు కుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి జి. సంతోష్ , సభ్యులు అలిపీరా,ఎలుట్ల నారాయణ స్వామి,జయలక్ష్మి,ప్రసాద్,రాజు చందబాషు, ఖాజా, జానకి, యశోదమ్మ, సుందరాజ్, మున్నా,లక్షినారాయణ తదితరులు పాల్గొన్నారు..



## టీడీపీకి ప్రజాగ్రహం తప్పదు..

### మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ నిర్ణయాన్ని ఆపాలి..
### రూపాయి డాక్టర్, వైసీపీ రాష్ట్ర కార్యదర్శి అనిల్ రెడ్డి

**అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి:** ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తున్న తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం.. మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ నిర్ణయం తీసుకోవడం పట్ల ప్రజల ఆగ్రహానికి గురికాక తప్పదని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి, తాడిపత్రికి చెందిన రూపాయి డాక్టర్ అనిల్ రెడ్డి అన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం నగరంలో నిర్వహించిన భారీ బైకు ర్యాలీకి మద్దతుగా 200 బైకులతో వైసిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రూపాయి డాక్టర్ అనిల్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అనిల్ రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలో టీడీపీ ప్రభుత్వం తప్పుడు నిర్ణయాలు, ప్రజా వ్యతిరేక పాలన సాగిస్తోందని మండిపడ్డారు. మెడికల్ కళాశాలలు ప్రైవేటీకరణకు అప్పగించడం అన్యాయమని మండిపడ్డారు. ప్రజా ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని, ఆనాడు దివంగత నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆరోగ్యశ్రీ తీసుకువస్తే.. దానిని అమలు చేయడంతో పాటు పేదలకు వైద్య, విద్య అందాలనే మంచి సంకల్పంతో వైయస్ జగన్మోహన్ రెడ్డి మెడికల్ కళాశాలలను ఏర్పాటు చేశారన్నారు. ఈ కళాశాలలో నిర్వహణ చేతగాక ఈ టిడిపి ప్రభుత్వ నాయకులు ప్రైవేటీకరణ చేస్తున్నారని మండిపడ్డారు. ఇది సరైన పద్ధతి కాదని, మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ ఆపాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పాఠశాలలో ఘనంగా అమరజీవి పొట్టి శ్రీరాములుకి నివాళులు

**చిలమత్తూరు మేజర్ న్యూస్ :-** చిలమత్తూరు లోని పొట్టి శ్రీరాములు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతిని పురస్కరించుకుని సోమవారం ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన అమరజీవి విగ్రహానికి ఉపాధ్యాయులు పూలమాలలు వేసి గౌరవ వందనం చేశారు.ఈ కార్యక్రమంలో తెలుగు ఉపాధ్యాయుడు శేషాద్రి శేఖర్ అమరజీవి పొట్టి శ్రీరాములు జీవన విశేషాలను విద్యార్థులకు వివరించారు. తెలుగు ప్రజలకు ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం ఆయన మద్రాసులో 58 రోజుల పాటు నిరాహార దీక్ష చేపట్టి, చివరకు తన ప్రాణాలను అర్పించిన మహనీయుడని తెలిపారు. భాషా, సాంస్కృతిక పరిరక్షణ కోసం ఆయన చేసిన త్యాగం చిరస్మరణీయమని పేర్కొన్నారు.అమరజీవి జీవితం నేటి విద్యార్థులకు స్ఫూర్తిదాయకమని, త్యాగం, సేవ, పట్టుదల వంటి విలువలను అలవర్చుకోవాలని ఆయన సూచించారు. ఇటువంటి మహనీయుల జయంతులు, వర్ధంతులు నిర్వహించడం ద్వారా విద్యార్థుల్లో దేశభక్తి,



బాధ్యతాభావం పెరుగుతుందని ఉపాధ్యాయులు అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శశికళ మాట్లాడుతూ, అమరజీవి త్యాగం వల్లే ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం సాధ్యమైందని గుర్తు చేశారు. ఆయన ఆశయాలను నేటి తరం కొనసాగించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమరజీవి త్యాగానికి నివాళులు అర్పించారు.

## పండించినపంటలకు గిట్టుబాటుధర కల్పించాలి

### సిపిఐ రైతు సంఘము ఆధ్వర్యంలో నిరసన

**పెద్దవడుగూరు మేజర్ న్యూస్:** పెద్దవడుగూరు సిపిఐ రైతు సంఘము అధ్వర్యములో తహశీల్దార్ కార్యాలయము దగ్గర నిరసన కార్యక్రమం చేపట్టారు.ఈ సంధర్భంగా సిపిఐ మండల కార్యదర్శి వి.వెంకట రాముడు యాదవ్ మాట్లాడుతూ పెద్దవడుగూరు మండల వ్యాప్తంగా వేరుశనగ, మొక్కజొన్న, పత్తి అనేక రకమైన పంటలు సాగుచేయడము జరుగుతున్నాయి పంట కాలము పూర్తీ అయి కోతలు జరుగు తున్నాయి కాని గిట్టుబాటు ధర అయితే రైతులకు అందించడము లేదు. వేరు శనగ 35వేలు నుండి 40వేలు వరకు పెట్టుబడి పెడితే కేవలము ఎకరాకు రెండు,మూడు బస్తాలు దిగుబడి వస్తే అదికూడ క్వింటా వేరుశనగ ధర 5వేలు నుండి 6వేలు అడుగు తున్నారు.మొక్క జొన్న పంట ఎకరాకి పెట్టుబడి 35వేల రూపాయలు సాగు ఖర్చులు అవుతున్నాయి నెల కిందట 2300రూపాయలు ఉన్న మొక్కజొన్న క్వింటా ధర ఈరోజు 1700లకు రావడం వలన రైతులు నష్ట పోతున్నారు. ఆ ధర కూడ రెండు నెలలు అప్పుగా రైతుల నుండి ప్రయివేటు వ్యాపారస్తులు కొనుగోలు చేస్తున్నారు. మరోసమస్య అమాంతంగా రేట్లు తగ్గిస్తున్నారు. అందుకోసం క్వింటా మొక్కజొన్నలను 2,500 రూపాయల తో ప్రభుత్వమే కొనుగోలు చేయాలి మరియు వేరుశనగ రైతుల పరిస్థితి కూడా చాలా దుర్భరంగా ఉంది వేరుశనగ క్వింటా బస్తా 10,000రూ"తో కొనుగోలు



చేయాలి అప్పుడే రైతులకు గిట్టుబాటు ధర దక్కుతుంది సాగు ఖర్చులు అధిక దిక్కుతోచక రైతులు అప్పుల పాలై ఆత్మహత్యలు చేసుకుంటున్నారు అని ఇప్పటి కైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే స్పందించి పత్తి క్వింటా ధరను 12వేల రూపాయలతో కొనుగోలు చేయాలి రైతులు ఖరీఫ్ లో పండించిన పంటలకు ప్రభుత్వము ప్రకటించిన మద్దతు ధరలకు కనీసము 30శాతము బోనస్ తో ప్రభుత్వమే రైతు సేవా కేంద్రముల ద్వారా గిట్టుబాటు ధర అందించి కొనుగోలు చేయాలని, ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతులు అన్ని విధాలుగా రైతులను ఆదుకోవాలని సీపీఐ ఆంధ్రప్రదేశ్ రైతు సంఘము ద్వారా డిమాండ్ చేస్తున్నాము అని తెలియజేశారు. ఈ కార్యక్రమములో సిపిఐ సీనియర్ నాయకులు వై. సూర్య నారాయణరెడ్డి, నారాయణ, హుస్సేన్ పీరా, రంగస్వామి,రవిప్రసాద్, సుధాకర్ గౌడ్,నారాయణ స్వామి, రామాంజి నేయులు, వేణు గోపాల్, వీరంజి, శ్రీనివాసులరెడ్డి,కిరణ్ కుమార్,పెద్ద నాగేంద్ర, రఘు రామయ్య తధితరులు పాల్గొన్నారు.

## కేశ ఖండన కార్యక్రమానికి హాజరైన పరిటాల శ్రీరామ్



ధర్మవరం రూరల్ డిసెంబర్ 15 మేజర్ న్యూస్: ధర్మవరం రూరల్ మండల పరిధిలోని బిల్వంపల్లి గ్రామానికి చెందిన బాల ఓబులేసు, బాల నరసింహులు పిలుపు మేరకు వారింట జరిగిన కేశఖండన కార్యక్రమానికి ధర్మవరం టిడిపి ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ హాజరయ్యారు. బాలా ఓబులేసు కుటుంబ సభ్యులు పరిటాల శ్రీరామ్ కి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా బిల్వంపల్లి గ్రామ ప్రజలు గ్రామంలోని పలు సమస్యలను పరిటాల శ్రీరామ్ దృష్టికి తీసుకువచ్చారు. పెన్షన్లు తొలగించారని కొత్త పింఛన్లు ఇవ్వాలని వారు పరిటాల శ్రీరామ్ ను కోరారు. త్వరలోనే కొత్త పింఛన్లు అందించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని అన్నారు. గ్రామంలో కడుతున్న రచ్చ కట్ట పనులకు అడ్డంకులు సృష్టిస్తున్నారని, వెంటనే పనులు జరిగేలా అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని పరిటాల శ్రీరామ్ ను గ్రామ ప్రజలు కోరారు.. రోడ్లు బురద మయంగా ఉండడంతో అక్కడున్న ప్రజలను ఆరా తీయగా నీరు వెళ్లడానికి దారి లేదని అన్నారు. వెంటనే వారితో చర్చిస్తూ ఈ నీటిని పక్కనే ఉన్న బావిలోకి వెళ్లేలా చూడాలని అధికారులను ఆదేశించారు.. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు మహేష్ చౌదరి, గొట్లూరు శ్రీనివాసులు, మేకల రామాంజనేయులు, విజయ సారధి, ఏలుకుంట్ల రమణ, బిల్వంపల్లి బాబు, రవి, ముచ్చురామి కిష్ట, బాలా ధనుష్ , నేలకోట రామ్మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## ధర్మవరం పట్టు వస్త్రాలను తిరుమల తిరుపతి దేవస్థానం వారు కొనుగోలు చేసే విధంగా చర్యలు చేపట్టండి..

### ధర్మవరం టిడిపి.నాయకులు



ధర్మవరం రూరల్ డిసెంబర్ 15 మేజర్ న్యూస్: తిరుమల తిరుపతి దేవస్థానం వారు ధర్మవరం పట్టు వస్త్రాలను కొనుగోలు చేసే విధంగా చర్యలు చేపట్టాలని కోరుతూ టిడిపి నాయకులు పరిసే సుధాకర్, రాళ్లపల్లి షరీఫ్, భీమినేని ప్రసాద్ నాయుడు టీటీడీ బోర్డు నెంబర్, మడకశిర ఎమ్మెల్యే నియోజకవర్గ శాసనసభ్యులు ఎమ్మెస్ రాజుకు వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ చేనేత రంగంలో ఐదువేల రూపాయలు మొదలుకొని ఐదు లక్షల వరకు విలువైన చీరలను ధర్మవరం చేనేత కార్మికులు తయారు చేయడం జరుగుతుందని తెలిపారు. ఇప్పటికే ప్రపంచంలోనే ప్రఖ్యాతిగాంచిన ధర్మవరం పట్టుచీరలను తిరుమల తిరుపతి దేవస్థానం వారు కొనుగోలు చేసేలా తమ ద్వారా న్యాయం జరగాలని వారు తెలిపారు. అత్యాధునిక డిజైన్లలో నాణ్యతలో ధర్మవరం చేనేత పరిశ్రమ ప్రపంచ ఖ్యాతి పొందింది అని తెలిపారు. ఆంధ్రప్రదేశ్లో ఉన్న అతిపెద్ద హిందూ ధార్మిక సంస్థ తిరుమల తిరుపతి దేవస్థానం వారు టీటీడీకి సంబంధించిన పట్టు వస్త్రాలను ఇంతటి కళాత్మకమైన ధర్మవరం చేనేత నుండి కాకుండా ఇతర రాష్ట్రాల నుండి పట్టు వస్త్రాలను కొనుగోలు చేయడం బాధాకరమని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ధర్మవరం పట్టు వస్త్రాలను కొనుగోలు చేసి ఇక్కడి చేనేత కార్మికులను ఆదుకోవాలని వారు దృష్టికి తెచ్చారు. అనంతరం ఎమ్మెల్యే రాజు మాట్లాడుతూ తమ సమస్యను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్తానని తదుపరి న్యాయం చేసే విధంగా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు సీ బీ ఎన్ రామకృష్ణ, చెలిమి శివరాం, లోకేష్, నరేష్, మణికుమార్, చట్టా గంగాధర్, హేమ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## డి ఎం అండ్ హెచ్ ఓ కార్యాలయంలో ఘనంగా పొట్టి శ్రీరాములు వర్ధంతి



అనంతపురం, మేజర్ న్యూస్, డిసెంబర్ 15: భాషా సంయుక్త రాష్ట్రాల ఏర్పాటు కోసం ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణ త్యాగం చేసినటువంటి అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి నాగ శేషు భూషణ్ రెడ్డి, కార్యాలయ పరిపాలన అధికారి గిరిజ మనోహర్ రావు హెచ్ఈఈ వో త్యాగరాజు పీఎంఓ నాగన్న ఇతర కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆశ వర్కర్ల సమస్యలకు అధికారుల కారకులు




**పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్:** సత్యసాయి జిల్లా వ్యాప్తంగా ఆశ వర్కర్ల సమస్యలు నెలకొనడానికి కారణం ఆ శాఖలో పనిచేస్తున్న వైద్య సిబ్బందే నని సిఐటియు రాష్ట్ర కార్యదర్శి ధనలక్ష్మి పేర్కొన్నారు. సోమవారం ఆశ వర్కర్ల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లడానికి చేపట్టిన ధర్నా కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి జివెల్ నరసింహులు, కోశాధికారి లక్ష్మీనారాయణ ,ఆశ వర్కర్ల సంఘం గౌరవ అధ్యక్షులు సాంబశివ ,సీఐటీయూ నాయకులు పైపల్లి గంగాధర్, ఆటో బాబా ,నాగరాజు, ముత్యాలు, ఆశ వర్కర్ల సంఘం నాయకులు సౌభాగ్య, రమాదేవి ,పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా డిఎం అండ్ హెచ్ ఓ త్వరలో ఏర్పాటు చేసిన ధర్నా కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి మాట్లాడుతూ ఆశ వర్కర్లకు వైద్య సిబ్బంది తమకు ఇష్టం వచ్చిన పనులన్నీ చేపిస్తున్నారని వాటిని చేయరాదని బానిసలు ,కాదని ఎంహెచ్పీలు, స్టాఫ్ నర్సులు, ఏది చెబితే అది చేయడానికి వారి లాగా మీకు జీతాలు ఇవ్వలేదని ఒకేసారి నాలుగు సర్వేలు చేయమంటే ,ఏ విధంగా చేస్తారని ఆమె ప్రశ్నించారు. చాలామందికి గర్భకోశ వ్యాధులతో ప్రజలుంటే నెలకు రెండు తీసుకురమ్మంటే ఎలా తీసుకువచ్చేదని ప్రశ్నించారు. పనులు విషయంలో అధికారులు ఆశా వర్కర్లు బెదిరిస్తే సిఐటియు యూనియన్ ఊరికే ఉండదని హెచ్చరించారు. గ్రామీణ ప్రాంతాల్లో వెయ్యికి ఒక్కరిని పట్టణ ప్రాంతాలు ,2500 ఒక్కరిని ఆశ వర్కర్లు నియమించాలని వేతనాలు, మంజూరు విషయంలో ఇబ్బంది పడుతున్న ఆశ వర్కర్లకు వెంటనే న్యాయం చేయాలని, జిల్లా వ్యాప్తంగా 1700 మంది ఆశా వర్కర్లు ఉన్నారని, వారందరికీ పెంచిన ధరల ప్రకారం జీతాలను పెంచాలని ఆమె కోరారు. కనీస వేతనం 26 వేల రూపాయలు పెంచి వారి సమస్యలను తీర్చాలని కోరారు. అన్ని రకాలైన సెలవులు మంజూరు చేయాలని, గత ప్రభుత్వంలో కొన్ని డిమాండ్లను సాధించుకున్నామని, జిల్లాలో ఆశ వర్కర్ల కష్టాలకు అధికారుల కారణమవుతున్నారని తెలిపారు, ఉదయం నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు డి ఎం అండ్ హెచ్ ఓ కార్యాలయం ముందు టెంటు వేసుకుని ధర్నా కార్యక్రమం నిర్వహించిన అధికారులు రాకపోవడంతో కార్యాలయం ఆవరణములోకి వెళ్లి డిఎంహెచ్వో ఆఫీస్ ముందు బైఠాయించారు. గంటపాటు నినాదాలు చేసినా అనంతరం కలెక్టర్ కార్యాలయం నుండి వచ్చారు. సిఐటియు రాష్ట్ర కార్యదర్శి ఆశా వర్కర్ల డిమాండ్లను ఆమె దృష్టికి తీసుకువెళ్లారు. వాటికి సమాధానం ఇస్తూ డిఎంహెచ్వో పై రోజా బేగం మాట్లాడుతూ ధర్నా అనే విషయం తనకు తెలియదని వారి సమస్యల పైన వినతిపత్రం అందించడానికి వస్తున్నారని తెలిపారని, గంటల తరబడి ధర్నా చేసే విషయం నాకు తెలియదని తెలిపారు. నేను ఆశ వర్కర్లను ఎప్పుడు ఇబ్బంది పెట్టలేదని,ఎవరిని వ్యాక్సిన్ వేసేటప్పుడు వాటి సామాగ్రిని మోయమని తెలపలేదని, వారితో లగేజ్ మోయమని తెలపలేదని,డీసీఎం ఎస్ త్రే లోక్ నాథ్ ఉమ్మడి జిల్లాకు ఒక్కరే ఉన్నందున సమస్యలు తీర్చలేక పోతున్నామని గ్రామీణ ప్రాంతాల్లో 40 , అర్బన్ ఏరియాలో ఆరు, ఉన్నాయని వాటికి ఎలాంటి రాజకీయ ఒత్తిడి లేకుండా నియామకలు చేపడతామని, తెలిపారు. గల్ల పరీక్షలకు ఆశలకు సంబంధం లేదని సర్వేలకు వెళితే వారి వెంట వెళ్లాల్సి ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ సత్యసాయి జిల్లా నలుమూలల నుండి వచ్చిన ఆశా కార్యకర్తలు సిఐటియు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మ జ్యోతిబా పూలే బాలికల పాఠశాలలో 2026 స్టడీ మోడల్, ప్రశ్నాపత్రాల విడుదల



**గుడిబండ మేజర్ న్యూస్ :** గుడిబండ మండలంలో ఉన్న మహాత్మ జ్యోతిబా పూలే గుడిబండ బాలికల కళాశాలలో ప్రిన్సిపాల్ రొద్దం వరలక్ష్మి ఆధ్వర్యంలో ఎస్ఎస్సి -2026 మోడల్ ప్రశ్నాపత్రాలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ గౌరవ అధ్యక్షులు కె. భూతన్న, జిల్లా కార్యదర్శి డి. నరసింహప్ప మాట్లాడుతూ, గత రెండు దశాబ్దాలుగా యుటిఎఫ్ సంఘం సి, డి గ్రేడ్ విద్యార్థుల సామర్థ్యాన్ని దృష్టిలో ఉంచుకొని, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో మోడల్ పేపర్లను రూపొందిస్తోందని తెలిపారు. ఈ ప్రశ్నాపత్రాలు విద్యార్థులు శాతం ఉత్తీర్ణత సాధించేందుకు ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు. పేద, బడుగు, బలహీన వర్గాల బాలికలు కష్టపడి చదివి, జ్యోతిబా పూలే, సావిత్రిబాయి పూలే ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో యుటిఎఫ్ మడకశిర మండల అధ్యక్షులు వి.యన్. మాలింగప్ప, ప్రధాన కార్యదర్శి వై. జోగప్ప, మండల గౌరవ అధ్యక్షులు ఈ. నరసింహమూర్తి, మహాత్మ జ్యోతిబా పూలే ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం

### హీరేహాళ్ వైద్యాధికారి డాక్టర్ శ్రావణ్ కుమార్



డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : డిసెంబర్ 21 నుంచి 23వ తేదీ వరకు పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని హీరేహాళ్ పిహెచ్సి వైద్యాధికారి డాక్టర్ శ్రావణ్ కుమార్ పిలుపునిచ్చారు.. ఈ సందర్భంగా ఆయన మేజర్ న్యూస్ తో మాట్లాడుతూ మండల కేంద్రంలోని సోమవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతం పై వైద్య సిబ్బంది, అంగన్వాడి సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు.. అనంతరం శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ హీరేహాళ్ పి హెచ్ సి పరిధిలో 2991 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేయించాలన్నారు.. ఈనెల 21 నుంచి 23 వరకు మూడు రోజుల్లో నిర్దేశించి లక్ష్యాన్ని పూర్తి చేయాలని దృఢ సంకల్పంతో పనిచేయలని సిబ్బందిని ఆదేశించారు.. అనంతరం సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు కు ఆయన పలు సూచనలు చేశారు.. అసలే దట్టమైన పొగ మంచు చలికాలంతో చిన్నారులు, వృద్ధులు, అనారోగ్య రీత్యా ఉన్న రోగులు పలు జాగ్రత్తలు వహించాలని సూచించారు.. సీజనల్ వ్యాధుల్లో చిన్నారులు తగిన జాగ్రత్తలు తీసుకుని ఆరోగ్యంగా ఉండాలని డాక్టర్ శ్రావణ్ కుమార్ ఆకాంక్షించారు.. ఈ కార్యక్రమంలో వైద్య అధికారిని నజ్ ని నాగలాపురం డాక్టర్ జస్వంత్, వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## కాలికి గజ్జ కట్టి నెమలిలా నాట్యం చేసి

### ఘనంగా శ్రీ లలితా నాట్యాలయ మూడవ వార్షికోత్సవం



**గుంతకల్ అర్బన్, మేజర్ న్యూస్ :** శ్రీ లలితా నాట్యాలయం 3వ వార్షికోత్సవాన్ని భక్తి, కళా స్ఫూర్తులతో సోమవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా 18 మంది విద్యార్థినులు గజ్జ పూజ ఆచరించి అమ్మవారి సన్నిధిలో తమ నృత్యాన్ని అర్పించారు. ఈ ప్రత్యేక సందర్భంలో, డా,, గంగుబాయి హంగళ్ మ్యూజిక్ అండ్ పెర్ఫార్మింగ్ ఆర్ట్స్ యూనివర్శిటీ నిర్వహించిన పరీక్షల్లో ఉత్తీర్ణులైన 10 మంది విద్యార్థులు భారతనాట్యం జూనియర్ పరీక్ష సర్టిఫికేట్లు స్వీకరించారు. ఇది వారి నృత్య యాత్రలో ఒక ముఖ్యమైన మైలురాయి అని వారు తెలిపారు. డిసెంబర్ 13న, డా. సుజాతా మోహన్ సీనియర్ విద్యార్థులకు మండి బజార్లోని సంస్థ వద్ద నాట్యశాస్త్ర చారి వర్క్షాప్ నిర్వహించారు, ఇది విద్యార్థులకు ఎంతో విలువైన అనుభవంగా నిలిచిందని అన్నారు. శ్రీ లలితా నాట్యాలయం భారతనాట్యం మరియు కర్ణాటక సంగీతంలో 100 మందికి పైగా విద్యార్థులను శిక్షణ ఇస్తూ ప్రతిభను పెంపొందిస్తున్నదని, నేటి వార్షికోత్సవ కార్యక్రమంలో దాదాపు 96 మంది విద్యార్థులు పాల్గొని తమ నైపుణ్యం, కళాప్రతిభను ప్రదర్శించినట్లు పేర్కొన్నారు. కార్యక్రమాన్ని గౌరవప్రదంగా అలంకరించిన డా. సుజాతా మోహన్ ముఖ్య అతిథి డా. పి. అలేఖ్య రెడ్డి, డా.కుముదా, నృత్య రంగంలో చేసిన విశిష్ట సేవలకు గుర్తింపుగా, ది కాస్మిక్ ఫౌండేషన్ మరియు ఇన్నర్ వీల్ క్లబ్ ఆఫ్ గుంతకల్ లో కలిసి డా. సుజాతా మోహన్ గారికి ప్రతిష్ఠాత్మకమైన "నృత్య రత్న" బిరుదును ప్రదానం చేశాయి. ఈ నాట్యాలయాన్ని ప్రేమతో నడిపిస్తున్న వారు స్థాపకురాలు శ్రీమతి లక్ష్మి దుర్గా గారు, అభ్యాస బోధనలో అంకితభావంతో ఉన్న శిక్షకురాలు శ్రీమతి వైషాలీ అని తెలిపారు.



## వృద్ధులకు దుస్తుల పంపిణీ

**మడకశిర, రూరల్ న్యూస్:** మండల పరిధిలోని ఆమిదాలగొంది గ్రామం లో ఉన్న శ్రీ వెంకటేశ్వర వృద్ధాశ్రమం లోఉన్న వృద్ధులకు సోమవారం మడకశిర పట్టణానికి చెందిన అమ్మ హైపర్ మార్ట్ యజమానులు శ్రీ కీర్తి కృష్ణ మరియు కళ్యాణకృష్ణ కుటుంబ సభ్యులు తమ తల్లి శ్రీ కళావతమ్మ పుట్టిన రోజు సందర్భంగా ఆశ్రమం లోని వృద్ధులకు దుస్తులను పంపిణీ చేశారు. అనంతరం వారు వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించి, పండ్లు స్వీట్లను పంచి పెట్టారు.ఈ సందర్భంగా దాతలకు ఆశ్రమ అధ్యక్షుడు తిమ్మారెడ్డి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ వ్యవస్థాపక అధ్యక్షుడు తిమ్మారెడ్డి, దాతలు కీర్తి కృష్ణ, కుటుంబ సభ్యులు వృద్ధులు తదితరులు పాల్గొన్నారు.

## సర్వే నెంబర్ 650-2 లో అక్రమంగా నిర్మించిన షాపులను వెంటనే ఖాళీ చేయించాలి

### - సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ముసుగు మధు

**శ్రీసత్యసాయిజిల్లాప్రతినిధి మేజర్ న్యూస్:** ధర్మవరం పట్టణం లో 650-2 సర్వే నెంబర్ లో 60 కోట్ల విలువైన ప్రభుత్వ భూమిని పేదల పేర్లు చెప్పుకొని ప్లంబర్స్ యూనియన్, వివిధ రాజకీయ పార్టీల నాయకులు కలిసి ఆ ప్రభుత్వ భూమిని అర్హులైన ప్లంబర్స్ కు అందకుండా చేసి తమ బినామీ పేర్లతో ఆ భూమిని నొక్కేశారు. ప్లంబర్స్ కి చెందాల్సిన 2,ఎకరాల భూమిలో ఇప్పుడు అక్రమంగా షాపులు నిర్మించారు. వాటిని వెంటనే కాళీ చేయించి అర్హులైన కార్మికుల కు న్యాయం చెయ్యాలి అని సోమవారం ఆర్డిఓ మహేష్ కు వినతి పత్రం అందజేశారు.రెవిన్యూ అధికారులు వెంటనే విచారణ జరిపించి కార్మికుల కు న్యాయం చెయ్యక పోతే భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో ఈ ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని రెవిన్యూ కార్యాలయం



ముట్టడి చేస్తామని ఈ సందర్భంగా సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి మధు తెలిపారు.ఈ కార్యక్రమం లో సిపిఐ పట్టణ కార్యదర్శి పూలశెట్టి రవికుమార్, సహాయ కార్యదర్శి ఎర్రంశెట్టి రమణ, సహాయ కార్యదర్శి శ్రీనివాసులు,చేనేత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి, వెంకటనారాయణ, గౌరవ అధ్యక్షులు గుర్రం వెంకటస్వామి, ప్లంబర్స్ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు,గోవిందరాజు, లక్ష్మనారాయణ, తాజుద్దీన్, ఆంజనేయులు, మసూద్,చిన్న, జనార్దన్, పీరా, మహిళా సమాఖ్య లీడర్స్ లలితమ్మ, లింగమ్మ తదితరులు పాల్గొన్నారు.